# శ్రీవేంకటేశ్వరస్తోత్రవనమాల

**(శ్రీవేంకటాచలమాహాత్మ్యగ్రంథము - 1885 నుండి సంకలితము**

**తెలుగు తాత్పర్యసహితము)**

శ్రీస్తనాంచితకస్తూరీపంకసంకలితోరసే
పంకజాక్షాయ నాథాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥
- చిన్నయసూరి


**శ్లోక సంకలనము, పరిష్కరణ, తెలుగు తాత్పర్యము**

**డా॥ కె.వి. రాఘవాచార్య**

శ్రీ వేంకటేశ్వర సాహిత్య పరిశోధకుడు



*ప్రచురణ*

**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి**

**2018**

**SRI VENKATESWARA SOTHRA VANAMALA**

*By*

**Dr. k.v. Raghavacharya**

T.T.D. Religious Publications Series No.1300
© All Rights Reserved
*First Print : 2018*

*Copies :* 1000

*Published by*

**Sri ANIL KUMAR SINGHAL,** I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati - 517 507

***D.T.P:***
Publications Division,
T.T.D, Tirupati.

*Printed at :*
**Tirumala Tirupati Devasthanams Press,**
Tirupati - 517 507

# ముందుమాట

**కృతే తు నారసింహో౽భూత్ త్రేతాయాం రఘునందన:**
**ద్వాపరే వాసుదేవశ్చ కలౌ వేంకటనాయక:**

అన్నది చతుర్యుగ బంధం, కలియుగానికి అధినాయకుడు అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీవేంకటేశ్వరస్వామివారు. సప్తగిరీశుడైన శ్రీనివాసుడు ఎంతటి భక్తవత్సలుడో అంతటి స్తోత్ర ప్రియుడు కూడా. అందుకే అన్నమాచార్య పురందర దాసాది ఎందరెందరో భక్తశిఖామణులు స్వామి వారిని స్తుతిస్తూ అనేక కీర్తనలు వ్రాశారు.

సప్తగిరి సార్వభౌముని కేవలం మానవమాత్రులే కాక దేవతలు, మునులు, చక్రవర్తులు, సైతం స్తుతిస్తూ అనేక స్తోత్రాలను చేశారు. కాగా ఈ స్తోత్రాలన్నీ అష్టాదశ పురాణాలలోని పన్నెండు పురాణాలలో ఉండే వేంకటాచల మాహాత్మ్యంలో ఉన్నాయి. వేంకటాచల మాహాత్మ్యం లో క్షేత్ర మాహాత్మ్యంతోపాటు క్షేత్రంలోని తీర్థ మాహాత్మ్యాలు, దర్శన విధానం, ఉత్సవాలు మొదలైన అనేక విశేషాలున్నాయి. వేంకటాచల మాహాత్మ్యం పారాయణం సకల శుభప్రదం.

వేంకటాచల మాహాత్మ్యంలో వివిధ స్తోత్రాలను వెతుక్కొనే అవసరం లేకుండా అన్నిటిని ఒకచోట చేర్చి వేంకటేశ్వర స్తోత్ర వనమాల పేరుతో అందిస్తున్నారు డా॥ కె.వి.రాఘవాచార్యులు. వీరు శ్రీనివాస సాహిత్యంపై విశేష పరిశోధన చేసి "శ్రీవేంకటేశ్వ ఆంధ్ర సాహిత్య సర్వస్వం" అనే పేరున ఐదు సంపుటాలను వ్రాశారు. తిరుమల శ్రీనివాస ప్రభువుల సమగ్ర సాహిత్య సమాచారం ఈ సంపుటాలలో లభిస్తున్నాయి.

వేంకటాచలమాహాత్మ్యము నుండి భక్తుల ఉపయోగార్థం నలభై స్తోత్రాలు (381 శ్లోకములు) ఏర్చి కూర్చి, తెలుగు వివరణతో స్తోత్ర గ్రంథముగా

తయారు చేయబడినది ఈ గ్రంథం. ఈ స్తోత్రాల పారాయణం శుభకరం, సకల పాప హరం, పుణ్యవర్ధనం, ఐశ్వర్య ప్రదం, జ్ఞాన దాయకం, మోక్ష ప్రదం కూడా.

ఈ స్తోత్రాలలో శ్రీహరి దశావతార మహిమలు, కలియుగంలో శ్రీమన్నారాయణుని అర్చావతారమైన శ్రీనివాసుని దివ్య లీలలా వైభవం మొ॥ ఉన్నాయి. ఈ స్తోత్ర కర్తలలో బ్రహ్మ, రుద్ర, ఇంద్రాది దేవతలు, శుక, అగస్త్య, మార్కండేయాది మహర్షులు, తొండమానుడు, దేవశర్మ, కుమ్మరి భీముడుమొ॥ ఎందరో భక్తులు ఉన్నారు.

సర్వశక్తిసమన్వితుడైన శ్రీనివాస ప్రభువును ప్రసన్నం చేసుకోవడంలో ఈ సోత్రాలన్ని మనకు ఎంతగానో ఉపకరిస్తాయి. శ్రీవేంకటేశ్వర స్తోత్ర వనమాల అనే ఈ గ్రంథం భక్తులకు నిత్యపారాయణ గ్రంథంగా ఉపకరిస్తుంది. ఈ గ్రంథాన్ని భక్తమహాశయులు విస్తృతంగా ఆదరిస్తారని అకాంక్షిస్తున్నాను.

సదా శ్రీవారి సేవలో...



**కార్యనిర్వహణాధికారి**
తి.తి.దేవస్థానములు
తిరుపతి.

# ప్రరోచన

అమ్మయినా అడక్కపోతే అన్నం పెట్టదు. అలాగే దయానిధియైన భగవంతుడు కూడ లోకన్యాయము ననుసరించి, భక్తుడు తనను ప్రార్థించాలని, స్తుతించాలని కోరుకొంటాడు. శరణీయుడైన భక్తుడు తన బాధ్యతను గుర్తించాలని భగవంతుని భావన. దేవతలు స్తోత్రప్రియులు దేవాదిదేవుడైన శ్రీమన్నారాయణుడు 'స్తవనాత్ ఇష్ట వర్షిణం' – స్తోత్రము చేయుటచే భక్తులకు అభీష్టములను గుప్పించు వాడని ప్రసిద్ధి. భక్తుని స్తోత్రము వలన తన కల్యాణ గుణాధిక్యము, అద్భుత కార్య కర్తృత్వము తెలియుట వలన భగవంతుడు సంతసించి, భక్తుని కోర్కెలను దీర్చును.

ఈ కలియుగంలో భగవన్నామ సంకీర్తనతో భక్తుడు అభీష్ట సిద్ధిని సులభముగా పొందగలడు. నామ సంకీర్తనం చేయాలంటే భగవంతుని కల్యాణ గుణములను అద్భుత చర్యలను, దివ్య లీలలను వర్ణించే స్తోత్రములు ఆవశ్యక మవుతాయి. కలియుగ దైవమైన వేంకటేశ్వరుని కల్యాణ గుణములను, మహిమలను, దివ్యలీలలను వర్ణించే వేంకటాచల మాహాత్మ్య గ్రంథములోని స్తోత్రాలు భక్తుల అవసరాలను సమగ్రంగా, సంపూర్ణంగా తీర్చగల్గి ఉన్నవి.

శ్రీవేంకటాచలమాహాత్మ్యము, వేంకటాద్రి క్షేత్ర దైవత, తీర్థముల మహిమలను వర్ణించే పంద్రెండు పురాణములలోని 157 అధ్యాయములతో, 10,771 శ్లోకములతో సంకలనం చేయబడిన గ్రంథము. సంకలన కర్త పసిండి వేంకటత్తురైవర్ అను అర్చకస్వామి. ఇతడు తాళ్ళపాక అన్నమాచార్యులకు సమకాలికుడు. వేంకటత్తురైవర్ స్వయం వ్యక్త అర్చావతారమైన తిరువేంగళ నాథునకు పౌరాణిక మూలమును గల్పించి, చారిత్రక ప్రసిద్ధిని గల్గించినాడు. వేంకటాచలమాహాత్మ్యములోని పురాణ

భాగములు వేంకటాద్రి క్షేత్ర మహిమను, క్షేత్రాధిపతి యగు శ్రీనివాసుని ఇతిహాసమును, గుణ, రూప, క్రియా, అనుగ్రహ విశేషములను, వేంకటాద్రి యందలి తీర్థముల ప్రభావమును వర్ణించినవి. ఈ గ్రంథమందలి వివిధ సందర్భములలో వివిధ భక్తులు శ్రీమన్నారాయణుని నోరార కీర్తించిన స్తోత్రములు, పరబ్రహ్మ యగు శ్రీనివాసుని దివ్యవైభవమును, అనంత కల్యాణ గుణములను ప్రశంసించి యుండుటచే భక్తులకు అవశ్య పఠనీయములు, పారాయణ యోగ్యములుగా ఉన్నవి.

అందువల్లనే వేంకటాచలమాహాత్మ్య సంకలన గ్రంథ కర్త యగు పసిండి వేంకటత్తురైవర్ తిరుమల శ్రీవారి సన్నిధిలో స్వామి కొలువు సందర్భంలో వేంకటాచలమాహాత్మ్య గ్రంథమును పారాయణ సేవగా చేయుటకు ఏర్పాటుచేసి తేదీ 27-6-1491 న శాసనం వేయించినాడు. (సంఖ్య: 95, సంపుటం: 2, తి.తి.దే. శాసనములు, 1998) ఈతని తర్వాతనే అనేక మంది భక్తులు వేంకటాచల మాహాత్మ్య గ్రంథ పారాయణ సేవకు ఏర్పాట్లు చేసి, కృతార్థులైనారు.

అట్టి పవిత్ర గ్రంథమైన వేంకటాచలమాహాత్మ్యము నుండి భక్తుల ఉపయోగార్థము నలభై స్తోత్రములు (381 శ్లోకములు) సంగ్రహించబడి, ఆంధ్రవివరణతో స్తోత్ర గ్రంథముగా రూపొందించబడి, సమర్పింప బడుచున్నది. ఈ స్తోత్రముల పారాయణము శుభకరము. సకల పాప హరము, పుణ్యవర్ధనము, ఐశ్వర్య ప్రదము, జ్ఞాన దాయకము, మోక్ష ప్రదము. ఈ స్తోత్రములందు విష్ణు దేవుని దశావతార మహిమలు, కలియుగమున శ్రీమన్నారాయణుని యొక్క అర్చావతారమైన శ్రీనివాసుని దివ్య లీలలు, వైభవము స్తుతింపబడినవి. ఈ స్తోత్ర కర్తలలో బ్రహ్మ, రుద్ర, ఇంద్రాది దేవతలు, శుక, అగస్త్య, మార్కండేయాది మహర్షులు, తొండమానుడు, పద్మనాభుడు, దేవశర్మ, కుమ్మరి భీముడు మున్నగు శ్రీమన్నారాయణుని భక్తులు ఉన్నారు. అల్పజ్ఞుడగుభక్తుడు- సర్వజ్ఞుడు, సర్వశక్తి సమన్వితుడగు శ్రీమన్నారాయణుని వేంకటేశ పరబ్రహ్మమును ప్రసన్నుని చేసి కొనుటకు ఈ స్తోత్రములు తోడ్పడగలవు.

ఈ స్తోత్రములను పఠించిన, పారాయణము చేసిన భక్తులకు భగవద్భక్తి పెంపొంది, పరాకాష్ఠ నొంది, భగవదనుగ్రహమునకు పాత్రు లగుదురు. భగవంతుని దివ్య వైభవమును, మహిమలను, భక్తుల అనుభవములను తెలియజేసే ఈ స్తోత్రముల పఠనము వలన భక్తులు భగవంతునికి శరణాగతులై యనన్య చింతనచే భగవత్పరాయణులై తరించ గలరు.

ఈ స్తోత్రములు పవిత్ర మంత్రాక్షరములతో కూడిన భగవన్నామ ములతో కూర్చబడినవగుటచే అప్రతిమ ప్రభావము గలిగి, పారాయణము చేసిన వారికి అభీష్ట ఫలప్రదములుగా ఉన్నవి. వేద, వేదాంతములందు నిరూపితమైన భగవత్ తత్త్వమును, భగవంతుని స్వరూప స్వభావములను, అనంత కల్యాణ గుణములను, ఆయా అవతారములందు ఆవిష్కరించబడిన దివ్యవైభవమును ప్రతిపాదించుటచే ఈ స్తోత్రములు ప్రామాణికములై, శాస్త్రార్థ గర్భితములై యున్నవి.

కనుక భక్తులందరు ఈ స్తోత్రములను పఠించి, పారాయణము చేసి శ్రీనివాసుని అపార కరుణా ప్రభావముతో తమ అభీష్టములు సిద్ధిని పొంది, ఇహ పరములందు సుఖించాలని ఆశంస!

**- డా॥ కె.వి. రాఘవాచార్య**


శ్రీవేంకటేశ్వర సాహిత్య పరిశోధకుడు


# విషయ సూచిక

| ప్రరోచన | పుట |
|---|---|
| 1. శ్రీవరాహ స్తుతిః | 1 |
| 2. బ్రహ్మాది కృత వరాహ స్తుతిః | 2 |
| 3. బ్రహ్మాది కృత విష్ణు స్తుతిః | 4 |
| 4. ధరణీ కృత వరాహ స్తుతిః | 6 |
| 5. దేవాది కృత లక్ష్మీ స్తుతిః | 8 |
| 6. శుక మహర్షి కృత శ్రీనివాస స్తుతిః | 10 |
| 7. శుక మహర్షి దశావతార స్తోత్రమ్ ॥ | 12 |
| 8. శుకమహర్షి కృత శ్రీనివాస స్తుతిః | 16 |
| 9. శుకమహర్షి కృత శ్రీనివాస స్తుతిః | 19 |
| 10. బ్రహ్మాది కృత క్షీరాబ్ధిశాయి స్తుతిః | 21 |
| 11. బ్రహ్మాది కృత శ్రీనివాస స్తుతిః | 25 |
| 12. బ్రహ్మాది కృత శ్రీనివాస స్తుతిః | 27 |
| 13. అరుంధతీ కృత నారాయణ స్తుతిః | 28 |
| 14. నారాయణాఖ్య విప్రకృత భగవత్ స్తుతిః | 29 |
| 15. వృషభాసుర ప్రార్థనా | 32 |
| 16. తొండమాన్ కృత శ్రీనివాస స్తుతిః | 34 |
| 17. మార్కండేయ కృత వరాహ స్తుతిః | 37 |
| 18. మార్కండేయ కృత శ్రీనివాస స్తుతిః | 38 |
| 19. బ్రహ్మాది కృత శ్రీనివాస స్తుతిః | 40 |
| 20. స్కంద కృత శ్రీనివాస స్తుతిః | 42 |
| 21. వాయు కృత విష్ణు స్తుతిః (వాయుగీత) | 44 |

22. బ్రహ్మ కృత శ్రీమన్నారాయణ స్తుతిః 60
23. శివ కృత శ్రీమన్నారాయణ స్తుతిః 63
24. మహర్షి కృత శ్రీమన్నారాయణ స్తుతిః 66
25. సప్తర్ష్యాది కృత శ్రీమన్నారాయణ స్తుతిః 69
26. సనకాది యోగి కృత శ్రీమన్నారాయణ స్తుతిః 72
27. ఇంద్రాది దిక్పాల కృత శ్రీమన్నారాయణ స్తుతిః 75
28. శ్వేత ద్వీప వాసి సిద్ధ కృత శ్రీమన్నారాయణ స్తుతిః 78
29. వేంకటాద్రి స్తుతిః 81
30. భద్రమతి కృత శ్రీనివాస స్తుతిః 83
31. రామానుజ కృత శ్రీనివాస స్తుతిః 87
32. పద్మనాభ కృత శ్రీనివాస స్తుతిః 89
33. పద్మనాభ కృత విష్ణుచక్ర స్తుతిః 91
34. దేవశర్మ కృత శ్రీనివాస స్తుతిః 93
35. దేవశర్మ కృత శ్రీనివాస స్తుతిః – శ్రీనివాస తారావళిః 99
36. తొండమాన్ కృత శ్రీనివాస స్తుతిః 108
37. భీమాఖ్య కులాల కృత శ్రీనివాస స్తుతిః 111
38. దేవశర్మ కృత వేంకటేశ స్తుతిః 113
39. దేవశర్మ కృత వేంకటేశ స్తుతిః 116
40. దేవశర్మ కృత వేంకటేశ స్తుతిః 118







Mahā-Varāha Image, Udaigiri Cave : C 400A.D.,
Chandragupta Vikramaditya period - 380-412A.D.,

# 1. శ్రీవరాహ స్తుతిః

శ్లో॥శ్రీమతే భూవరాహాయ నమః కృత్స్నా వసుంధరా
ఉద్ధృతా యేన పాతాళాత్ వాసార్థం సర్వదేహినామ్ ॥

– వరాహ. 33-1

–వరాహ రూపమును ధరించి, సర్వ ప్రాణులు నివసించుటకై పాతాళలోకము నుండి భూమిని ఉద్ధరించిన శ్రీమన్నారాయణునకు నమస్కారము.

* తిరుమలలో స్వామిపుష్కరిణీ తీరమున నున్న శ్రీవరాహ విష్ణు దేవుని దర్శించినపుడు పై శ్లోకముతో ప్రార్థించిన, జ్ఞానమును కల్గించును. అభీష్ట సిద్ధిని, శ్రీనివాసుని అనుగ్రహమును గల్గించును. చతుర్విధ పురుషార్థములను ప్రసాదించును. నేటికీ తిరుమలలో ఈ వరాహ స్వామికే ప్రథమ దర్శనం, ప్రథమ పూజ, ప్రథమ నైవేద్యం సంప్రదాయంగా, సక్రమంగా జరుగుచున్నవి. ఈ వరాహ విష్ణు దేవుడు 'వరాహనాయనారు'గా, 'జ్ఞాన ప్పిరాన్'గా శాసనాలలో పేర్కొన బడినాడు. జ్ఞానప్పిరాన్ అంటే జ్ఞాన ప్రదాత అని అర్థం. తొలిగా ఈ వరాహ స్వామిని దర్శిస్తే, భక్తుడు జ్ఞానమయ కోశంలో ప్రవేశిస్తాడు. తర్వాత భక్తుడు ఆనంద నిలయంలో నున్న శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించి, ఆనందమయ కోశంలో ప్రవేశిస్తే, శ్రీవారు అనుగ్రహించే శాశ్వత ఆనందం, ముక్తి లభిస్తుంది.

(భగవంతుని షడ్గుణములు:– జ్ఞానము, శక్తి, బలము, ఐశ్వర్యం, వీర్యము, తేజస్సు. (6)

* * *

## ౨. బ్రహ్మాదికృతవరాహ స్తుతిః

శ్లో॥ జయ దేవ మహాపోత్రిన్! జయ భూమి ధరాచ్యుత
హిరణ్యాక్ష మహారక్షో విదారణ విచక్షణ ॥ 1

త్వమనాది రనంతశ్చ త్వత్తః పరతరో న హి
త్వమేవ సృష్టి కాలేఽపి విధి ర్భూత్వా చతుర్ముఖః ॥ 2

సృజస్యేతత్ జగత్సర్వం పాసి విష్ణు సమంతతః
కాలాగ్ని రుద్రరూపీ చ కల్పాన్తే సర్వ జంతుషు ॥ 3

అంతర్యామీ భవాన్ దేవ సర్వకర్తా త్వ మేవ హి
నిష్కృష్టం బ్రహ్మణో రూపం న జానంతి సురాస్తవ ॥ 4

నమో యజ్ఞ వరాహాయ కృష్ణాయ శతబాహవే
నమస్తే వేద వేదాంత వపుషే విశ్వరూపిణే ॥ 5

– వరాహ, 33-42-45,2.

**సందర్భము :–** హిరణ్యాక్షుని సంహరించి, భూమిని పాతాళము నుండి ఉద్ధరించిన వరాహ రూపియగు విష్ణు దేవుని బ్రహ్మాది దేవతలు, మహర్షులు ఇట్లు స్తుతించిరి:–

మహావరాహా! జయం! భూమిని ఉద్ధరించినవాడా! జయం! ఆశ్రిత రక్షణ వ్రతము నుండి భ్రంశము లేని వాడా! జయం! హిరణ్యాక్షుడను రాక్షసుని సంహరించుటలో సమర్థుడా! జయం!

దేవా! ఆది మధ్యాంత రహితా! నీకంటె పరాత్పరు లెవ్వరును లేరు. నీవే సృష్టి కాలమున నాలుగు ముఖములు గల బ్రహ్మవై ఈ జగత్తును సృష్టించుచున్నావు. విష్ణు రూపధారివై ఈ జగత్తును పరిపాలించు చున్నావు.



ప్రళయకాలమున అగ్నిస్వరూపుడగు రుద్రరూపధారివై జగత్తును నశింపజేయు చున్నావు.

సర్వప్రాణులయందు అంతర్యామివై ప్రకాశించు దేవుడవు నీవే కదా! సమస్త విశ్వకర్తవు నీవే! దేవతలైనను నీ సర్వోత్కృష్ట నిజరూపమును తెలియ జాలరు.

యజ్ఞ వరాహ మూర్తీ! నమస్కారము. నూరు భుజములు గల్గిన వానికి శ్రీకృష్ణునకు నమస్కారము. వేదములు, వేదాంతములే శరీరముగా గల్గిన విశ్వరూపీ నమస్కారము.

* * *

## 3. బ్రహ్మాది కృత విష్ణు స్తుతిః

శ్లో॥ క్షీరోదశాయిన్! భగవన్ సర్వకారణ కారణ!
సూక్ష్మ ప్రకృతి సంలీన జీవతత్త్వైర్యుత! ప్రభో ॥ 1

సృష్టికాలే భవానేవ త్వత్తోన్యన్న హి విద్యతే
స్రష్టా త్వ మేవ సర్వస్య జంగమ స్థావరాత్మనః ॥ 2

త్వమేవ దృశ్యసే విష్ణో జగద్రూప నమోస్తుతే
అంగీకృత్య భవానేవ జగత్పాలన కర్మ చ ॥ 3

శేషే శేత్ శ్రియా సార్థం నిశ్చితం మధుసూదన
జాగరూకః సదా త్వంతు జగత్పాలన కర్మణి ॥ 4

విచారయసి నాస్మాం స్త్వం కిమర్థం మధుసూదన
ప్రసీద భగవన్ విష్ణో ప్రసీద త్వం సురేశ్వర ॥ 5

ప్రసీద కరుణా సింధో ప్రసీద వరదామల!

-వరాహ, 43-10-15 శ్లో॥

* * *

శ్లో॥ ఓం నమో వేంకటేశాయ శేషాద్రి నిలయాయ చ
సింహాచల నివాసాయ శ్రీమన్నారాయణాయ చ ॥
కేశవాయ నమో నిత్యం వాసుదేవాయ తేనమః
హృషీకేశాయ మహతే వామనాయ నమోనమః

- వరాహ, 48-12-13 శ్లో॥

* * *



**సందర్భము :-** రావణాది రాక్షసులచే బాధింపబడిన మహర్షులు క్షీరసాగర శయనుడైన విష్ణుదేవునికి తమ బాధలను విన్నవించుకొను సందర్భమున భగవంతుడగు నారాయణుని ఇట్లు స్తుతించిరి-

క్షీరసాగరశయనా! అన్ని కారణములకు కారణమైనవాడా! సూక్ష్మ ప్రకృతిలో నంతర్భూతములగు జీవతత్త్వములతో కూడిన వాడా! ప్రభో! సృష్టి కాలమున నీవు తప్ప యితరు లెవ్వరును లేకుందురు. నీవే ఈ చరాచరాత్మక జగత్తునకు సృష్టికర్తవు. జగత్పరిపాలనా విధానము నంగీకరించి జగద్రూపుడవై ప్రకాశించు విష్ణు భగవానుడా! నీకు నమస్కారము. మధువను రాక్షసుని సంహరించిన వాడా! నీవు నిశ్చింతగా చల్లని ఆది శేషునిపై లక్ష్మీదేవితో పవళించి యుండియు సృష్టి పరిపాలనా విషయమున బహు జాగరూకుడవై యుందువు. అట్టి నీవు మమ్ముల నెందుకు ఉపేక్షించు చున్నావు? మధుసూదనా! మమ్ము అనుగ్రహింపుము. విష్ణు భగవానుడా! మమ్మనుగ్రహింపుము. దయా సముద్రుడా! అనుగ్రహించుము. కామిత దాయకా! నిర్మల స్వభావా! మమ్ము దయ చూడుము.

* * *

ఓ వేంకట పర్వతమునకు అధిపతీ! నమస్కారము. శేషాద్రి నివాసముగా గలవాడా! సింహాచలముపై నివసించువాడా! శ్రీమన్నారాయణా! నీకు నమస్కారము. కేశి యను రాక్షసుని సంహరించిన వాడా! బ్రహ్మరుద్రులకు ఆధారభూతుడా! నమస్కారము. సర్వత్ర వసించుట వలన సర్వులు నివసించుటకు ఆశ్రయుడగుట వలన వాసుదేవుడనబడు చున్నవాడా! ఇంద్రియములను నియమించువాడా! నమస్కారము. గొప్పవాడా! చూచువారికి సంతోషమును గల్గించువాడా! నీకు నమస్కారము.

* * *

## 4. ధరణీ కృత వరాహ స్తుతిః

నమస్తే దేవదేవేశ! వరాహ వదనాచ్యుత!
క్షీరసాగర సంకాశ! వజ్ర శృంగ! మహాభుజ ॥ 1

ఉద్ధృతాస్మి త్వయా దేవ కల్పాదౌ సాగరాంభసః
సహస్రబాహునా విష్ణో ధారయామి జగంత్యహమ్॥ 2

అనేక దివ్యాభరణ! యజ్ఞసూత్ర విరాజిత
అరుణారుణాంబర ధర దివ్యరత్న విభూషిత ॥ 3

ఉద్యద్భాను ప్రతీకాశ పాదపద్మ! నమోనమః
బాలచంద్రాభ దంష్ట్రాగ్ర! మహాబల పరాక్రమ ॥ 4

దివ్యచందన లిప్తాంగ తపకాంచన కుండల
ఇంద్ర నీలమణి ద్యోతి హేమాంగద విభూషిత ॥ 5

వజ్ర దంష్ట్రాగ్ర నిర్భిన్న హిరణ్యాక్ష మహాబల
పుండరీకాభితామ్రాక్ష సామస్వన మనోహర ॥ 6

శ్రుతి సీమంత భూషాత్మన్ సర్వాత్మన్ చారువిక్రమ
చతురానన శంభుభ్యాం వందితాయత లోచన ॥ 7

సర్వవిద్యామయాకార శబ్దాతీత నమో నమః
ఆనంద విగ్రహానంత! కాలకాల! నమో నమః ॥ 8

-స్కాంద పురాణం(2) వైష్ణవ ఖండం -
(1) వేంకటాచలమాహాత్మ్యం, 1-85-92శ్లో॥
* వరాహ పురాణం 1-79-86. శ్లో॥

**సందర్భము :-** తనను పాతాళము నుండి ఉద్ధరించి, యథాస్థితిలో నిల్పిన వరాహరూప విష్ణు దేవుని భూదేవి ఇట్లు స్తుతించు చున్నది :-

దేవాదిదేవా! వరాహ వదనా! అచ్యుతా! పాలసముద్రము వలె తెల్లగా నున్నవాడా! వజ్రము వంటి కొమ్ము (కోర) గలవాడా! మహాభుజా! నమస్కారము. దేవా! కల్పాది యందు సముద్రజలము నుండి వేయి చేతులతో నన్ను ఉద్ధరించితివి. అప్పటి నుండి నేను ఈ జగత్తును భరించు చున్నాను. దివ్య రత్నములను ధరించిన, ఉదయించుచున్న సూర్యునితో సమానముగా ప్రకాశించుచున్న పాదపద్మములు గల స్వామీ! నమస్కారము. బాల చంద్రుని వంటి కొమ్ముకొన (దంష్ట్రాగ్రము) గలవాడా! మహాబలపరాక్రమములు గలవాడా! దివ్యచందనము అలదుకొన్న బంగారు కుండలములు గలవాడా! ఇంద్రనీలములతో ప్రకాశించు చున్న భుజకీర్తులను అలంకరించుకున్న వాడా! వజ్రము వంటి కొమ్ము చేత హిరణ్యాక్షుని సంహరించిన మహాబలా! పద్మములవంటి ఎర్రని కన్నులు గలవాడా! మనోహరమైన సామగానముచే సంతోషించువాడా! వేదమును శిరోభూషణముగా గలవాడా! అన్ని ప్రాణులయందు ఆత్మగా నుండువాడా! సుందరమైన పరాక్రమము గలవాడా! బ్రహ్మ రుద్రులచే నమస్కరింపబడు వాడా! విశాలమైన కన్నులు కలవాడా! సకల విద్యాస్వరూపా! లౌకిక శబ్దములకు అందనివాడా! నమస్కారము. ఆనందమును కలిగించు రూపము గలవాడా! అనంతుడా! కాలమునకు కాలమైన స్వామీ! నమస్కారము.

* * *

## 5. దేవాది కృత లక్ష్మీ స్తుతిః

శ్లో॥ నమః శ్రియై లోక ధాత్ర్యై బ్రహ్మమాత్రే నమోనమః
నమస్తే పద్మ నేత్రాయై పద్మముఖ్యై నమో నమః ॥ 1

ప్రసన్న ముఖ పద్మాయై పద్మ కాంత్యై నమో నమః
నమో బిల్వవనస్థాయై విష్ణుపత్న్యై నమో నమః ॥ 2

విచిత్ర క్షౌమ ధారిణ్యై పృథుశ్రోణ్యై నమోనమః
పక్వ బిల్వ ఫలాపీన తుంగ స్తన్యై నమోనమః ॥3

సురక్తపద్మపత్రాభకరపాదతలే శుభే
సురత్నాంగద కేయూర కాంచీ నూపుర శోభితే ॥ 4

యక్ష కర్దమ సంలిప్త సర్వాంగే కటకోజ్జ్వలే ॥
మాంగల్యాభరణై శ్చిత్రైః ముక్తాహారైః విభూషితే
తాటం కైరవతంసై శ్చ శోభమానముఖాంబుజే ॥ 5

పద్మహస్తే నమస్తుభ్యం ప్రసీద హరివల్లభే
రుగ్యజుఃసామరూపాయై విద్యాయై తే నమో నమః ॥ 6

ప్రసీదాస్మాన్ కృపాదృష్టిపాతైః ఆలోకయాబ్ధిజే
యేదృష్టాః తే త్వయా బ్రహ్మరుద్రేంద్రత్వం సమాప్నుయుః 7

-స్కంద - 2-1-9-89-95 శ్లో॥
* వరాహ పురాణం II -9-89-95 శ్లో॥

**సందర్భము :-** రాక్షసుల దౌష్ట్యముచే ఐశ్వర్యమును కోల్పోయిన ఇంద్రాది దేవతలు భూలోకమున పద్మసరోవరమున నున్న లక్ష్మీదేవిని దర్శించి, పూర్వ ఐశ్వర్యమును ప్రసాదించమని ఇట్లు స్తుతించిరి :-



శ్రీదేవీ! లోకమాతా! బ్రహ్మమాతా! నమస్కారము. పద్మనేత్రా! పద్మముఖీ నీకు నమస్కారము. ప్రసన్నమైన ముఖపద్మము గలదానా! పద్మకాంతి గలదానా! బిల్వవనములో నివసించు దానా! ఓ విష్ణుపత్నీ! నీకు నమస్కారము. విచిత్రమైన పట్టు వస్త్రములను ధరించుదానా! విశాలమైన పిరుదులు గల దానా! పండిన మారేడు పండు వంటి దృఢమైన, ఉన్నతమైన స్తనములు గలదానా! నీకు నమస్కారము. ఎర్రతామరలవంటి పాదములు కలదానా! పద్మ పత్రముల వంటి చేతులు గలదానా! ఓ శుభాంగీ! చక్కని అంగదములు, కేయూరములు, మొలనూలు, నూపురములచే ప్రకాశించు దానా! కర్పూరము, అగరు, కస్తూరి, కుంకుమ పువ్వు మున్నగు పరిమళ ద్రవ్యములతో కలిపిన చందనమును శరీరమంతటా అలదుకొన్నదానా! ఉజ్జ్వలమైన కటకములు (కడియములు) గలదానా! చిత్రమైన, మంగళ కరమైన ఆభరణములచే, ముత్యాల హారములచే అలంకరింపబడిన దానా! చెవి కమ్మలచే, శిరోభూషణములచే ప్రకాశించుచున్న ముఖపద్మము గలదానా! పద్మమును చేతి యందు ధరించిన దానా! నీకు నమస్కారము. విష్ణుప్రియా! అనుగ్రహింపుము. ఋగ్వేద, యజుర్వేద, సామవేద రూప ధారిణీ! విద్యా స్వరూపిణీ! నీకు నమస్కారము. సముద్ర రాజ తనయా! మమ్ము నీ కృపా కటాక్షములతో చూడుము అనుగ్రహింపుము. నీ కృపా కటాక్షములను పొందిన వారు బ్రహ్మత్వమును, రుద్రత్వమును, ఇంద్రత్వమును పొంది సుఖించు చున్నారు.

* * *

# 6. శుక మహర్షి కృత శ్రీనివాస స్తుతిః

శ్లో॥ శ్రియః శ్రియం షడ్గుణపూరపూర్ణం
శ్రీవత్సచిహ్నం పురుషం పురాణం ।
శ్రీకంఠ పూర్వామర బృంద వంద్యం
శ్రియః పతిం తం శరణం ప్రపద్యే ॥ 1

విభుం హృదిస్థం భువనేశ మీడ్యం
నిరాశ్రయం నిర్మల చిత్త చింత్యం ।
పరాత్పరం పారమపార మేనం
ఉపేంద్ర మూర్తిం శరణం ప్రపద్యే ॥ 2

స్మేరాతసీ సూన సమాన కాంతిం
సురక్త పద్మ ప్రభ పాద హస్తం ।
ఉన్నిద్ర పంకేరుహ చారు నేత్రం
పవిత్ర పాణిం శరణం ప్రపద్యే ॥ 3

సహస్ర భాను ప్రతిమోప తాఘు
స్ఫురత్ కరీట ప్రవరోత్తమాంగం ।
ప్రవాళ ముక్తానవరత్న తార
హారం హరిం తం శరణం ప్రపద్యే ॥ 4

– పద్మ పురాణం, 26-4-7 శ్లో॥

* * *

**సందర్భము :-** పద్మ సరోవరతీరమున శుక మహర్షి తపస్సు చేయు చుండెను. అతని తపస్సును భంగము చేయుటకు ఇంద్రుడు రంభ మొదలగు అప్సరసలను పంపెను. వారు పద్మసరోవర తీరమున తపస్సు చేసికొనుచున్న



మహర్షిని చుట్టుముట్టి తమ నృత్యగాన విలాసములతో, శృంగార చేష్టలతో తపో భంగము చేయుటకు ప్రయత్నించు చుండిరి. శుకమహర్షి వారిని శపింపక, వారి బారినుండి రక్షింపమని శ్రీమన్నారాయణుని ఇట్లు ప్రార్థించినాడు.

లక్ష్మీదేవికి అలంకారము, జ్ఞాన, శక్త్యాది ఆరు గుణములు గలవాడు, శ్రీవత్సమను గుర్తు వక్షః స్థలమున గలవాడు, పురాణపురుషుడు, శంకరుడు మొదలగు దేవతల సమూహముచే నమస్కరింపబడువాడు అయిన శ్రీపతిని శరణు వేడుచున్నాను.

ప్రకృతి అంతటా వ్యాపించి యున్నవాడు, సర్వ ప్రాణుల హృదయము లందు అంతర్యామిగా ఉన్నవాడు, పదునాలుగు లోకములకు ప్రభువు, తనకు ఇతరాశ్రయములు లేనివాడు, శాంతమగు మనస్సుతో ధ్యానింప దగినవాడు, పరాత్పరుడు, సంసారమునకు ఆవలిగట్టు అయిన వాడు, అంతులేనివాడు అగు వామన మూర్తిని (ఉపేంద్రుని) శరణు వేడుచున్నాను.

వికసించిన అగిసెపూవుతో సమానమైన కాంతి గల్గినవాడు, ఎర్రని తామర పూలను పోలిన పాదములు హస్తములు గలవాడు చక్కగా వికసించిన పద్మమును పోలిన నేత్రములు గలవాడు, పవిత్రపాణి యగు శ్రీనివాసుని శరణు వేడుచున్నాను.

వేయి సూర్యుల సమానకాంతిగల మణులచే ప్రకాశించుచున్న కిరీటమును శిరస్సున ధరించినవాడు, పగడములు, ముత్యములు, నవరత్నములు గూర్చిన నక్షత్ర హారములు ధరించినవాడు అయిన శ్రీహరిని శరణు వేడుచున్నాను.

* * *

## ౭. శుకమహర్షి కృత దశావతార స్తోత్రమ్॥

శ్లో॥ పురా రజో దుష్టధియో విధాతుః
అపాకృతాన్ యో మధుకైటభాభ్యాం ।
వేదాను పాదాయ దదౌ చ తస్మై
తం మత్స్య రూపం శరణం ప్రపద్యే ॥ 1

పయోధిమధ్యే పృథుమందరాద్రిం
ధర్తుం చ యః కర్మ వపు ర్బభూవ ।
సుధాం సురాణా మవనార్థ మిచ్ఛన్
తమాదిదేవం శరణం ప్రపద్యే ॥ 2

వసుంధరాం దుర్భర దైత్య పీడితాం
రసాతలాంతః వివరాభి విష్టాం ।
ఉద్ధారణార్థం చ వరాహ ఆసీత్
చతుర్భుజం తం శరణం ప్రపద్యే ॥ 3

నఖై రురస్తీక్ష్ణ ముఖైః హిరణ్యం
అరాతి మామర్దిత సర్వ సత్వం ।
విదారయామాస హి యో నృసింహో
హిరణ్య గర్భం శరణం ప్రపద్యే ॥ 4

యో యజ్ఞవాట మభిగమ్య పూర్వం
బలేః యయాచే త్రిపదీం భువశ్చ ।
పశ్చాత్ దదౌ తత్పద మేవ తస్మై
శ్రీ వామనం తం శరణం ప్రదద్యే ॥ 5

త్రిస్సప్త కృత్వః క్షితిపాల లోకం
పరశ్వథేనాపి నిహత్య పిత్రే ।
దదౌ నివాపం తదసృగ్ జతాఘైః
తం భార్గవం రామ మహం ప్రపద్యే ॥ 6

శ్లో॥ దశాననం దాశరథి స్వభూయః
ఛిత్వా శిరాంసి ఏక శరేణ వీరః ।
లంకాం దదౌ యశ్చ విభీషణాయ
తం రామభద్రం శరణం ప్రపద్యే ॥ 7

హలాయుధో యో యదువంశ దీపః
ప్రలంబ పూర్వామర వైరి హంతా ।
అభూత్ వదాన్యో బలభద్ర రామో
విరాట్వరం తం శరణం ప్రపద్యే ॥ 8

వృష్ణ్య న్వవాయ ప్రభవం ధరిత్రీ
భారాపహార ప్రథిత ప్రభావం ।
కృష్ణం పరం పాండవ భాగ ధేయం
యోగీంద్ర వంద్యం శరణం ప్రపద్యే ॥ 9

కలిం స్వతః కల్మషదుష్ప్రధర్షం
కలానువిద్ధం వికరాల వేషం ।
సంహర్తు కామో భవితా చ కల్కీ
యస్తం ముకుందం శరణం ప్రపద్యే ॥ 10

– పద్మపురాణం, 26–8–17 శ్లో॥

* * *

శ్లో॥ నమః సకల కల్యాణ కారిణే కరుణాత్మనే
శ్రీవత్స వక్షసే తస్మై లక్ష్మీ నారాయణాత్మనే ॥ 1

– పద్మ, 26–35 శ్లో॥

* * *

ఇంద్రునిచే ప్రేరేపించబడిన రంభాదులు పద్మసరోవరతీరంలో తపస్సు చేసుకుంటున్న శుకమహర్షికి తపోభంగం కలిగింప ప్రయత్నించగా శుకమహర్షి వారి బారినుండి రక్షింపమని శ్రీమన్నారాయణుని ప్రార్థిస్తూ చేసిన **దశావతార స్తోత్రము ఇది.**

పూర్వము రజోగుణం ఫలితమగు అహంకారముచే మందబుద్ధియైన బ్రహ్మ నుండి మధుకైటభులను రాక్షసులు వేదములను అపహరించిరి. వారిని సంహరించి వారి నుండి వేదములను తీసికొని వచ్చి బ్రహ్మకు ఇచ్చుటకై మత్స్య రూపమును ధరించిన శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.

పాలసముద్రమును అమృతము కొరకు మథించునపుడు కవ్వముగా ఏర్పడిన మందర పర్వతము సముద్రములో మునగకుండ వీపుపై మోసి, దేవతలకు అమృతము నొసగి కాపాడుటకు కూర్మరూపమును ధరించిన పురాణ పురుషుడగు శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.

రాక్షసుల అరాచకాలను సహింప జాలక పాతాళ లోకమున మునిగిపోయిన భూదేవిని ఉద్ధరించుటకై శ్వేత వరాహ రూపమును ధరించిన చతుర్భుజుడగు శ్రీమహా విష్ణువును శరణు వేడుచున్నాను.

సకల ప్రాణులను హింసించుచున్న, శత్రువగు హిరణ్య కశిపుని తన వాడిగోళ్ళచే చీల్చివేసినట్టి నృసింహ రూపమును ధరించిన శ్రీ మహావిష్ణువును శరణు వేడుచున్నాను.

పూర్వము బలిచక్రవర్తి యొక్క యాగశాలలో ప్రవేశించి, మూడడుగుల భూమిని యాచించి, దాన ఫలముగ బలిచక్రవర్తి తలపై తన పాదమును మోపిన వామన రూపియగు శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.



ఇరువది యొక్క సారులు భూప్రదక్షిణము చేసి, గండ్రగొడ్డలిచే రాజులను వధించి, తన తండ్రికి వారి రక్తముచే తర్పణము చేసిన పరశురామ రూపి యగు శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.

దశరథునికి పుత్రునిగా అవతరించి ఒకే బాణముచే దశాననుడగు రావణుని పది తలలను త్రుంచి, అతని సోదరుడగు విభీషణునకు లంకా రాజ్యము నొసంగిన శ్రీరామ రూపియగు శ్రీమహా విష్ణువును శరణు వేడుచున్నాను.

నాగలినే ఆయుధముగా ధరించి, యాదవ వంశమున అవతరించి, ప్రలంబుడు మొదలగు రాక్షసులను సంహరించిన, దాతయైన, విరాట్ రూపుడైన బలరామరూపియగు శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.

వృష్ణి కులమున (యదువంశమున) అవతరించినవాడు, భూభారమును తీర్చుటలో ప్రఖ్యాతి గాంచిన ప్రభావము గలవాడు, భారతయుద్ధమున పాండవులకు మేలు చేసిన వాడు, యోగులచే నమస్కరింపబడిన వాడు అగు శ్రీకృష్ణ రూపి యగు శ్రీమహా విష్ణువును శరణు వేడుచున్నాను. (శ్రీవైష్ణవుల దశావతారములలో బుద్ధుడు లేడు. ముగ్గురు రాములు వున్నారు.)

స్వభావము చేతనే పాపములను నాశము చేయువాడు, కళా పరిపూర్ణుడు, భయంకర రూపుడు, దుష్ట జనులను సంహరించుటకై అవతరించబోయెడి (భవిష్యదవతారము) కల్కిరూపియగు శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.

* * *

సమస్త శుభముల నొసంగువాడు, దయా స్వభావుడు, శ్రీవత్సమను మచ్చ వక్షః స్థలమున గలవాడు, అగు లక్ష్మీ నారాయణునకు నమస్కారము.

* * *

# 8. శుక మహర్షి కృత శ్రీనివాస స్తుతిః

శ్లో॥ అహం మహత్వేంద్రియ పంచ భూత
తన్మాత్ర మాత్రా ప్రకృతేః పురాణీ
యతః ప్రసూతా పురుషః తదాత్మా
తమాత్మనాథం శరణం ప్రపద్యే ॥ 1

పురా య ఏతత్సకలం బభూవ
యేనాపి తద్యత్ర చ లీన మేతత్
ఆస్తాం యతోఽనుగ్రహ నిగ్రహౌ చ
తం శ్రీనివాసం శరణం ప్రపద్యే ॥ 2

నిరామయం నిశ్చల నీర రాశి
నికాశ సద్రూపమయం మహస్తత్
నియంతృ నిర్మాతృ నిహంతృ నిత్యం
నిద్రాణ మేకం శరణం ప్రపద్యే ॥ 3

జగంతి యః స్థావర జంగమాని
సంహృత్య సర్వాణ్యుదరే శయాని
ఏకార్ణవాంత ర్వటపత్రతల్పే
స్వపిత్య నంతం శరణం ప్రపద్యే ॥ 4

నిరస్త దుఃఖౌఘ మతీంద్రియం తం
నిష్కారణం నిష్కల మప్రమేయం
అణోరణీయాం సమనంత మంతః
ఆత్మానుభావం శరణం ప్రపద్యే ॥ 5

సప్తాంబుధీరంజక రాజహంసం
సప్తార్ణవీ సంసృతి కర్ణధారం



సప్తాశ్వ బింబస్థ హిరణ్మయం తం
సప్తార్చిరంగం శరణం ప్రపద్యే ॥ 6

నిరాగసం నిర్మల పూర్ణబింబం
నిశీథినీనాథ విభాననాభం
నిర్ణీత నీతిం నిగమాంత నిత్య
నిశ్శ్రేయసం తం శరణం ప్రపద్యే ॥ 7

ద్వితీయ హీనం రచితా జడాత్మ
నిజాంతరారోపిత విశ్వవిశ్వం
నిస్సీమకల్యాణగుణాత్మభూతం
నిధిం నిధీనాం శరణం ప్రపద్యే ॥ 8

**– పద్మ పురాణం, 26–18–25 శ్లో॥**

* * *

**సందర్భము :–** తన తపస్సును భంగము చేయుటకు ప్రయత్నించుచున్న రంభాద్యప్సరసల బారి నుండి రక్షింపమని శుక మహర్షి శ్రీమన్నారాయణుని ఇట్లు ప్రార్థించుచున్నాడు.

ప్రకృతి దాని యొక్క వికారములగు మహత్తత్వము, అహంకారము, ఇంద్రియములు, పంచతన్మాత్రలు, పంచభూతములు – ఇవి అన్నియు ఎవ్వని నుండి జనించి, ప్రవర్తించుచున్నవో, పురుషుడు ఎవనికి పరతంత్రుడై ప్రవర్తించుచున్నాడో అట్టి సకలాత్మస్వరూపుడు, అనన్యాధిపతియగు శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.

పూర్వము సృష్టి అంతయు ఎవనిచే సృజింపబడెనో, ఎవని యందు సృష్టి అంతయు లీనమయ్యెనో, నిగ్రహానుగ్రహములు ఎవని అధీనమున నున్నవో అట్టి శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.

వ్యాధి రహితుడు, నిశ్చలమైన సముద్రమును పోలిన శరీర వర్ణము గలవాడు, తేజో విరాజితుడు, సర్వమును నియమించువాడు, సృష్టించువాడు, సంహరించువాడు, ఎల్లప్పుడు యోగనిద్రలో నుండువాడు అగు శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.

చరాచరాత్మకమగు ప్రాణి సమూహమును సంహరించి, దాని నంతను తన కడుపులో నింపుకొని, ఒకే సముద్రమున మర్రియాకుపై నిద్రించుచుండు, పురాణ పురుషుడగు శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.

దుఃఖములను పోగొట్టువాడు, ఇంద్రియములకు కనిపించనివాడు, తనకు కారణము లేనివాడు, ఇంద్రియముల అవసరము లేకయే వాని కార్యములను చేయువాడు మితి లేనివాడు, అణువు కంటె అణువు, ఆది మధ్యాంతరహితుడు, స్వాధీనమైన ప్రభావము గలవాడగు శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.

సప్తద్వీపాత్మకమైన భూమండలమును రంజింప జేయు రాజహంస, సప్త సముద్రముల వంటి సంసార సముద్రమును దాటించు నావికుడు, సూర్యమండల మధ్య నున్న హిరణ్మయ స్వరూపుడు, అగ్నికి అంతర్యామిగా నున్న శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.

దోష రహితుడు, నిర్మలమగు పూర్ణ చంద్రుని వంటి ముఖకాంతి గలవాడు, నీతిని నిర్ణయించువాడు వేదాంత బోధితమైన నిత్యమైన మోక్షమును ప్రసాదించువాడు అగు శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.

సాటి లేనివాడు, విశ్వమంతయు తనలో నిముడ్చుకొని, ప్రపంచమును సృష్టించు వాడు, పరిమితి లేని కల్యాణ గుణములే స్వరూపముగా గలవాడు, నిధులకు నిధియగు శ్రీమన్నారాయణుని శరణు వేడుచున్నాను.

* * *

## ౮. శుక మహర్షి కృత శ్రీనివాస స్తుతిః

**శ్లో॥ జితంతే పుండరీకాక్ష! నమస్తే విశ్వ భావన !**
**నమస్తేస్తు హృషీకేశ! మహాపురుషపూర్వజ ॥ 1**

**శ్లో॥ జితంతే పుండరీకాక్ష! వాసుదేవా మిత ద్యుతే**
**రాగాది దోష నిర్ముక్త సమగ్ర గుణ మూర్తయే ॥ 2**

**నాథ జ్ఞాన బలోత్కృష్ట నమస్తే విశ్వభావన**
**సంకర్షణ విశాలాక్ష సర్వజ్ఞ పరమేశ్వర ॥ 3**

**నమస్తే స్తు హృషీకేశ సర్వేశ్వర జగన్మయ**
**దేవ ఐశ్వర్య వీర్యాత్మన్ ప్రద్యుమ్న జగతాం పతే ॥ 4**

**స్థిత్యుత్పత్తి లయత్రాణ హేతవే శక్తి తేజసే**
**జయానిరుద్ధ భగవన్ మహా పురుష పూర్వజ ॥ 5**

**శ్రీనివాస! జగన్నాథ! నారాయణ! దయానిధే!**
**కృతార్థోహం కృతార్థోహం కృతార్థాః సర్వజంతవః ॥ 6**

**ప్రసీద భగవన్ విష్ణో! ప్రసీద పురుషోత్తమ!**
**ప్రసీద పుండరీకాక్ష! ప్రసాదా దాత్మ సాత్కురు ॥ 7**

**– పద్మపురాణం 27-63-69 శ్లో॥**

* * *

**సందర్భము :–** వేంకటాద్రిపై స్వామి పుష్కరిణీ తీరమున ఆవిర్భవించిన శ్రీనివాసుని శుకమహర్షి ఇట్లు స్తుతించినాడు.

పద్మనేత్రా! జయము. సర్వ ప్రాణులను పోషించి, వృద్ధి చేయువాడా! నమస్కారము. సర్వ ప్రాణుల ఇంద్రియములను నియమించు వాడా! నమస్కారము. పురుషోత్తమా! ఆదిపురుషా! నీకు నమస్కారము.

పద్మముల వంటి నేత్రములు గలవాడా! సర్వప్రాణులకు నివాస స్థానమైన వాడా! కొలది లేని తేజస్సుగల వాడా! విషయములందు అభిమానము మొదలగు దోషములు లేని సమస్త శుభగుణ స్వరూపుడా! నీకు జయము.

ప్రభో! జ్ఞానము, బలములచే సర్వాధికుడా! ప్రళయ కాలమున చరాచర జగత్తును తనలో ఇముడ్చుకొనువాడా ! విశాలమైన నేత్రములు గలవాడా! సకలము తెలిసినవాడా! ప్రధాన దైవమా! నీకు నమస్కారము.

హృషీకేశా! సకల ప్రాణులకు నియామకుడా! విశ్వమే స్వరూపముగా గల వాడా! దేవా! ఐశ్వర్యము, పరాక్రమము స్వభావముగా గలవాడా! స్వయముగా ప్రకాశించు స్వభావము గల వాడా! జగత్తునకు ప్రభువా! నీకు నమస్కారము.

సర్వప్రాణుల పుట్టుక, స్థితి, రక్షణ, వినాశములకు కారణమైనవాడా! శక్తివంతుడా! తేజస్వంతుడా! ఎవరి చేతను నిరోధించుటకు సాధ్యము కాని స్వరూపము గలవాడా! భగవానుడా! నీకు జయము.

శ్రీనివాసా! జగన్నాథా! నారాయణా! దయాసముద్రుడా! నేను కృతార్థుడను. నేను తరించాను. సకల ప్రాణులు తరించినవి.

కల్యాణ గుణపరిపూర్ణుడా! విశ్వవ్యాపీ! పురుషోత్తమా! అనుగ్రహింపుము. పద్మనేత్రా! అనుగ్రహించి నన్ను నీవానిగా చేసికొనుము.

* * *

## 10. బ్రహ్మాది కృత క్షీరాబ్ధిశాయి స్తుతిః

శ్లో॥ ఓం నమో దేవ దేవాయ పూర్వదేవాయ ఖడ్గినే
శ్రీవత్సాంకాయ చ నమః పరస్మై పరమాత్మనే ॥ 1

నమః పరస్మై వ్యూహోపవ్యూహాంతర విభూతయే
విభవాయ నమస్తస్మై విశ్వాంతర్యామిణేఽణవే ॥ 2

అర్చావతారాయ నమః అజన్మనే జన్మభాజినే
మాయావినే జగత్స్రష్టే లక్ష్మీనారాయణాత్మనే ॥ 3

జగత్ప్రత్యవరోహాయ జగదానందినే నమః
జగన్మంగళ భూతాయ జాహ్నవీ జనకాంఘ్రయే ॥ 4

జంగమా జంగమ జగద్ధాతుః జననకారిణే
జనార్దనాయ జంభారేః అనుజాయ నమోనమః ॥ 5

శ్రియఃపతే నమస్తుభ్యం సభ్య సందోహ సంగినే
సదా విష్ణో మహావిష్ణో విష్ణోఽపారాది రూపిణే ॥ 6

నమో నళిన నేత్రాయ నేత్రభూతాయ నాకినాం
నారాయణాయ నాథాయ నాగభోగశయాయ తే ॥ 7

విశ్వేశ్వరాయ విశ్వాయ విశ్వాతీతాయ తే నమః
విశ్వాధ్యక్షాయ వీశాన వాహనాయాది వేధసే ॥ 8

నిత్యాయ నిరవద్యాయ నిరాకారాయ నీతయే
నిస్సీమకల్యాణ గుణగణాతీతాయ తే నమః ॥ 9

సచ్చిదానంద సందోహ దేహవృద్ధి క్షయా క్షమ
అచ్యుతానంత గోవింద నమస్తుభ్యం మహాత్మనే ॥ 10

అపార కరుణాంభోధే నిస్తరంగాత్మనిశ్చల
లక్ష్మీ విలక్షణ విభో విచక్షణ నమోఽస్తుతే ॥ 11

ఋత సత్య పరబ్రహ్మ కృష్ణ పింగళ పూరుష
ఊర్ధ్వరేతాః విరూపాక్ష విశ్వరూప నమోస్తు తే ॥ 12

నమోనమః కారణకారణాయ నమోనమోఽనంత మహా విభూతయే।
నమోనమః శంకరచాపహారిణే నమో నమః శాశ్వత శార్ఙ్గ ధన్వనే ॥ 13

నమోఽంతరాదిత్య హిరణ్య రూప నీరూప తుభ్యం పురుషోత్తమాయ।
నమో నమోభిః నిగమాంత భూతైః కృతస్తుత ప్రస్తుత భావనాయ ॥ 14

ప్రసీద పుండరీకాక్ష ప్రసీద పురుషోత్తమ
ప్రసీద పరమానంద ప్రసీద పరమేశ్వర ॥ 15

ప్రసీద కమలాకాంత ప్రసీద కరుణాకర
ప్రసీద భక్తార్తి హర ప్రసీద విబుధర్షభ ॥ 16

**– పద్మపురాణం, 33-7-22 శ్లో॥**

* * *

**సందర్భము :–** శివభక్తుడగు దుర్మేధ సుతుడగు రాక్షసుడు తమను హింసించగా బ్రహ్మాది దేవతలు దుఃఖితులై రాక్షస సంహారి యగు శ్రీమన్నారాయణుని శరణము వేడుటకై పాల సముద్రమునకు వచ్చి విష్ణుదేవుని ఇట్లు స్తుతించిరి.

దేవతలందరకు దేవుడైనట్టి, వారందరి కంటె ముందుగ నున్నట్టి, ఖడ్గమును ధరించినట్టి, శ్రీవత్సమును మచ్చగలిగియున్నట్టి, పరమాత్మకే యీ ఆత్మలన్నియు శేషభూతములుగా ఉన్నట్టి విష్ణుదేవునకు నమస్కారము.



పరవాసుదేవ స్వరూపుడు, వ్యూహ వాసుదేవ స్వరూపుడు, వ్యూహాంతరములను ఐశ్వర్యము గలవాడు, విభవావతార స్వరూపుడు, సర్వాంతర్యామిత్వమునకు తగిన సూక్ష్మ స్వరూపము గలవాడగు విష్ణుదేవునకు నమస్కారము.

అర్చామూర్తి యగు నారాయణునకు నమస్కారము. జన్మలేకున్నను సంకల్పముచే అవతరించు విష్ణు దేవునకు వందనము. మాయావి, జగత్తునకు సృష్టి కర్త యగు విష్ణుదేవునకు వందనము.

దుష్టశిక్షణ, ధర్మరక్షణకై అవతరించువాడు, భక్తులకు ఆనందం ప్రసాదించువాడు, జగత్తునకు శుభముల నొసంగువాడు, గంగానదికి పుట్టినిల్లగు పాదములు గలవాడు అగు విష్ణుదేవునకు వందనము.

చరాచర రూపమైన ప్రపంచమునకు ఆధారమైనవాడు, బ్రహ్మకు తండ్రియైనవాడు, లోక రక్షణకు అడ్డుపడు జనులను అసహాయ శూరుడై సంహరించువాడు, ఇంద్రునికి తమ్ముడు అగు విష్ణుదేవునకు నమస్కారము.

లక్ష్మీనాథా! నీకు నమస్కారము. సజ్జన సమూహమునకు స్నేహితుడు చేతనాచేతనాత్మకమైన సర్వప్రపంచమున వ్యాపించియున్నవాడు, తన వివిధ శక్తులతో విశ్వమంతటా వ్యాపించి యున్నవడగు విష్ణుదేవునకు నమస్కారము. పద్మనేత్రా! నమస్కారము. దేవతలకు నాయకుడా! నమస్కారము. సృష్టిలోని సర్వ పదార్థములలోపల, వాటి బయట వ్యాపించి యున్నవాడు. శేష శయనుడు అగు నారాయణునకు నమస్కారము.

విశ్వమంతటకి నియంతయగు వాడా! ప్రపంచమును శరీరముగా గలవాడా! ఈ జగత్తునకు అతీతుడా! విశ్వాధికారీ! గరుడ వాహనుడా! బ్రహ్మ స్వరూపుడా! నమస్కారము.

నిత్యుడా! దోషరహితుడా! ప్రాకృతాకార రహితుడా! ధర్మ సంస్థాపకుడా! మితిలేని కల్యాణగుణ సంపన్నుడా! విష్ణుదేవా! నీకు నమస్కారము.

సచ్చిదానందస్వరూపుడా! వృద్ధిక్షయములు లేని దేహము గలవాడా! స్థిరమైన ప్రభావము గలవాడా! దేశ,కాల, వస్తువులను బట్టి పరిమితులు లేనివాడా! గోవిందా! మహాత్మా! నీకు నమస్కారము.

దయాసముద్రుడా! నిర్వికారమగు మనస్సు గలవాడా! విలక్షణమైన లక్ష్మికి వల్లభుడా! విచక్షణుడా! నీకు నమస్కారము.

సత్యగుణమునకు ఆధారమైన వాడా! పరమాత్మా! పరబ్రహ్మా! మేఘము వలె నీలమైన దేహము గలవాడా! స్వర్ణమయ స్వరూపుడా! నిత్యబ్రహ్మచారీ! సూర్య చంద్రులు నేత్రములుగా గలవాడా! విశ్వమే స్వరూపముగా గలవాడా! నీకు నమస్కారము.

కారణ పదార్థములన్నిటికి కారణమైన వాడా! అనంతమైన ఐశ్వర్యము గలవాడా! నమస్కారము. శివధనుస్సును విరిచినవాడా! ఎల్లప్పుడు శార్ఙ్గమను ధనుస్సును ధరించినవాడా నమస్కారము.

సూర్యమండలమున నివసించువాడా! పురుషోత్తముడా! నమస్కారము. ఉపనిషత్తులందు చెప్పబడిన స్తుతి వాక్యములచే స్తోత్రము చేయబడు వాడా! నీకు నమస్కారము.

పుండరీకాక్షా! పురుషోత్తమా! అనుగ్రహింపుము. ఆనందస్వరూపా! సర్వనియంతా! అనుగ్రహింపుము.

లక్ష్మీనాథా! దయానిధీ! అనుగ్రహింపుము. భక్తుల బాధలను తొలగించు వాడా! దేవతలకు దేవుడా! అనుగ్రహింపుము.

* * *

## 11. బ్రహ్మాది కృత శ్రీనివాస స్తుతిః

**శ్లో॥ జితంతే పుండరీకాక్ష! నమస్తే విశ్వభావన !**
**నమస్తే హృషీకేశ! మహాపురుష! పూర్వజ! ॥ 1**

**నమః శ్రీధామ నిలయ నమః శ్రీవత్స లక్షణ !**
**నమః త్రిధాత్మనే తుభ్యం నమః శ్రీఘన మోహన ॥ 2**

**నాకౌకః ప్రత్యనీకారే నారాయణ నమోస్తుతే**
**నాగ పర్యంక శయన అనాథనాథ నమో నమః ॥ 3**

**విశ్వస్రష్టే విశ్వభర్త్రే విశ్వత్రాత్రే విచక్షణ!**
**విశ్వాంతర్యామిణే తుభ్యం విశ్వోత్తీర్ణ విభో నమః ॥ 4**

**- పద్మపురాణం 33-67-70 శ్లో॥**

* * *

**సందర్భము :-** శేషాద్రిపై శ్రీనివాసుడు సాక్షాత్కరించినపుడు బ్రహ్మాది దేవతలు ఇట్లు శ్రీనివాసుని స్తుతించిరి :-

పద్మనేత్రా! నీకు జయమగుగాక! సంకల్ప మాత్రముచే జగత్తును సృష్టించు నారాయణా! నమస్కారము. ఇంద్రియములకు అధిపతియైన పరమాత్మా! నమస్కారము. మహాపురుషా! ఆదిపురుషా! నీకు నమస్కారము.

పరమపద నిలయా! నమస్కారము. శ్రీవత్సమను గుర్తు వక్షఃస్థలమున గలవాడా నమస్కారము. బ్రహ్మ, విష్ణు, మహేశ్వర రూపములతో విరాజిల్లు శ్రీమన్నారాయణా నమస్కారము. మేఘము వంటి శరీరవర్ణముచే లోకమును మోహింపజేయువాడా! నీకు నమస్కారము.

దేవతల శత్రువులను సంహరించు వాడా! నారాయణా! నమో వాకములు. శేష శయనుడా!అనాథులను రక్షించు వాడా! నీకు నమస్కారము.

జగత్తును సృష్టించువాడా! జగత్తును భరించువాడా! జగత్తును రక్షించు వాడా! సమర్థుడా! విశ్వమునకు అంతర్యామియై యుండి శాసించువాడా! విశ్వం వెలుపలకూడా ఉండేవాడా! (విశ్వపు హద్దులను దాటినవాడా!) నీకు నమస్కారము.

* * *

## 12. బ్రహ్మాది కృత శ్రీనివాస స్తుతిః

**శ్లో॥ జయ శ్రియః పతే! విష్ణో! జయ సత్యాచ్యుతానిశం**
**జయానిరుద్ధ! భగవన్ జయ పూరుష పూర్వజ! ॥ 1**

**జయేశ సర్వజగతాం జయ శ్రీకంఠ పూజిత!**
**జయాఽఽత్మేశ్వర! జీవాతో జయత్వ మపరాజిత ॥ 2**

**– పద్మ పురాణం, 33–75,76 శ్లో॥**

* * *

**శ్లో॥ శ్రీనివాసాయ మహతే నిష్కలా నిష్కలాత్మనే!**
**నమోస్తు పద్మ నేత్రాయ పవిత్రాయాది వేధసే ॥ 3**

**– పద్మ. 33–127 శ్లో॥**

* * *

**సందర్భము :–** స్వామి పుష్కరిణీ తీరమున సాక్షాత్కరించిన విమానము యొక్క మధ్యలో నున్న శ్రీనివాసుని బ్రహ్మాది దేవతలు ఇట్లు స్తుతించిరి:–

లక్ష్మీకాంతా! సర్వవ్యాపీ! జయము. సత్య స్వరూపా! అచ్యుతా! జయము. అనిరుద్ధుడా! భగవంతుడా! నీకు జయము. సనాతన పురుషా! నీకు జయము.

సర్వలోక పాలకా! జయము. శివునిచే పూజింపబడిన వాడా! నీకు జయము. ఆత్మలకు అధిపతియైనవాడా! జీవనౌషధమా! నీకు జయము. పరాజయము నెరుంగని వాడా! పరమాత్మా! నీకు జయము.

* * *

శ్రీనివాసుడా! మహనీయుడా! సకల, నిష్కల స్వరూపా! పద్మనయనుడా! పవిత్రుడా! ఆద్య బ్రహ్మ స్వరూపుడా! నీకు నమస్కారము.

* * *

## 13. అరుంధతి కృత నారాయణ స్తుతిః

శ్లో॥ నమస్తుభ్యం మహాదేవ! నారాయణ కృపానిధే
పాహిమాం ఫణిశైలేశ! భక్తబంధో! దయానిధే ॥ 1

నజానే వేంకటాధీశ లక్ష్మీనాయక! కేశవ!
త్వాం వినా సర్వ లోకానాం దృష్టాదృష్ట ఫలప్రదమ్ ॥ 2

యస్యోరస్యనిశం విభాతి జగతీ సౌభాగ్య ధాత్రీ రమా
ధత్తే యస్య పదావనే జన జలం మూర్ధ్నా పురారి స్సదా ।
శ్రీమద్వేంకట శైల నిత్య నిలయం దేవోత్తమం త్వాం వినా
దృష్టాదృష్ట ఫలప్రదం కిమపరం దృష్టం క్షితౌ దైవతమ్ ॥ 3

– గరుడపురాణం, 63-44-46 శ్లో॥

* * *

**సందర్భము :–** వసిష్ఠుని ధర్మపత్ని అరుంధతి విశ్వశ్రేయస్సు కోరి తుంబురు తీర్థ తీరమున శ్రీమన్నారాయణుని గూర్చి తపస్సు చేయగా, భగవంతుడు ప్రత్యక్షమైనప్పుడు అరుంధతి శ్రీనివాసుని ఇట్లు స్తుతించినది:–

మహాప్రభో! నారాయణా! దయాసముద్రుడా! శేషాద్రివాసా! భక్తులకు బంధువా! దయానిధే నన్ను రక్షింపుము.

వేంకటాచలపతే! లక్ష్మీ నాథా! కేశి అను రాక్షసుని సంహరించినవాడా! భక్తులందరికి ఇహ పర భోగముల అనుగ్రహించు సమర్థుడవు నీవే. నిన్ను గాక మరొకరిని నేనెరుగను.

జగత్తునకు సంపదల నొసంగు లక్ష్మీదేవి నీ వక్షఃస్థలమున ఎల్లప్పుడు అనపాయినిగా ఉంటున్నది. నీపాద పద్మములందు ఉద్భవించిన గంగను శివుడు ఎల్లప్పుడు తలపై ధరించుచున్నాడు. వేంకటాచలమున నివసించుచు ఇహపరలోక ఫలముల నొసగు దైవము నీవు గాక మరొకరు ఈ భూమిపై కనిపించరు.

* * *

## 14. నారాయణాఖ్య విప్రకృత భగవత్ స్తుతిః

శ్లో॥ దేవ దేవ! జగన్నాథ! ప్రసీద పురుషోత్తమ!
పరిపాలయ మాం భక్తం శరణాగత వత్సల ॥ 1

కాలాభ! కరుణాసార! కరీంద్రవరద! ప్రభో !
అవలోకయ మాం నాథ శీతలైః నయనాంచలైః ॥ 2

త్వమేవ ధాతా సర్వస్య జగతోఽస్య జగన్మయ
రక్షితా చ త్వమేవాస్య సంహర్తా చ సురేశ్వర ॥ 3

ప్రకృతిః పురుషశ్చైవ సర్గకాలే సుసంగతౌ
తవేక్షణ వశేనైవ సృజతో జగదవ్యయమ్ ॥ 4

నత్వత్యమోఽస్తి లోకేస్మిన్ నాథ లోకత్రయేఽపి వా
కుతస్త్వదధికః తస్మాత్ నిస్సమాభ్యధికో భవాన్ ॥ 5

వేత్తా త్వమసి వేద్యం చ వేదనోపాయ ఏవ చ
వేదనం చ ఫలం తస్య త్వదృతే నాస్తి కించన ॥ 6

* * *

శ్లో॥ పితా త్వ మసి లోకస్య సర్వస్య జగతః పతే
మాతా స్వయం విశాలాక్షీ లక్ష్మీ రేవానపాయినీ ॥ 7

విధాతృ ప్రముఖా దేవాః సనకాద్యాశ్చ యోగినః
మహతా తపసా వాపి నత్వాం జానంతి తత్త్వతః ॥ 8

నవేదాధ్యయనేన త్వాం నయజ్ఞైః నియమై రపి
నదానైశ్చ తపో యోగైః వినా భక్త్యా నదృశ్యసే ॥ 9

మద్భాగ్యోపచయేన త్వం దృగ్గోచర ముపాగతః
నిజరూపంచ దేవేశ! ప్రదర్శయ దయానిధే ॥ 10

**ధన్యోస్మి అనుగ్రహీతోఽస్మి దర్శనేన తవ ప్రభో**
**చక్షుషోః సఫలం జన్మ జాతమద్య సురేశ్వర ॥ 11**

**నత్వాం పశ్యతి యో మర్త్యో వ్యర్థజన్మాసమే మతః**
**దర్శనేనైవ మచ్చిత్తం ఆప్నోత్యున్మత్త తుల్యతామ్ ॥ 12**

**– బ్రహ్మాండ పురాణం, 3-29-40 శ్లో॥**

* * *

**సందర్భము :–** తన తపస్సుకు మెచ్చి ప్రత్యక్షమైన శ్రీమన్నారాయణుని నారాయణుడను బ్రాహ్మణుడు ఇట్లు స్తుతించినాడు :–

దేవాది దేవా! జగత్ప్రభూ! పురుషోత్తమా! అనుగ్రహింపుము. శరణు జొచ్చిన వారి యందు వాత్సల్యము గలవాడా! భక్తుడనగు నన్ను రక్షింపుము. నల్లని కాంతి గలవాడా! దయాసాగరా! గజేంద్రుని సంరక్షించిన వాడా! ప్రభో! నీ చల్లని క్రీగంటి చూపులచే నన్ను చూడుము.

దేవా! ఈ సర్వలోకములకు నీవే సృష్టికర్తవు. జగన్మయుడవు. ఈ ప్రపంచమును రక్షించువాడవు నీవే. సంహారకుడవు నీవే. నీకడగంటి చూపుల వలననే ప్రకృతి పురుషులు సృష్టి కాలమున సంగమించి ఈ నాశరహితమగు ప్రపంచమును సృజించిరి.

దేవా! నీతో సమానమైన వాడు ఈ ముల్లోకములందు లేడనిన, ఇక నీకంటె అధికుడు లేడని వేరుగ చెప్పవలెనా? కావున ఈ ముల్లోకములలో నీతో సాటియైనవాడుగాని, నీ కంటె అధికుడుగాని లేనివాడవు. తెలిసి కొనువాడవు, తెలియదగిన వాడవు, తెలిసి కొనుటకు ఉపాయ భూతుడవు నీవే. నీకంటె తెలిసికొన దగిన దానిని తెలియుట వలన ఫలము లేదు. నిన్ను తెలియుట వలన గలుగు ఫలము నీవే! అంతకన్న వేరొకటి లేదు.

దేవా! సకల లోకములకు తండ్రివి నీవే. నిన్ను విడిచియుండని లక్ష్మీదేవి సకల లోకములకు తల్లి.



బ్రహ్మ మొదలగు దేవతలు, సనకాది యోగులు గొప్ప తపస్సులను చేసియు యథార్థముగా నిన్ను తెలుసుకోలేకపోయారు.

భక్తిలేకుండా వేదములను పఠించినను, నియమముగా యజ్ఞములు చేసినను, దానములు చేసినను, తపస్సు చేసినను, యోగాభ్యాసము వలనను నీవు కనిపించవు. భక్తిలేని ఇవి ఏవియు నిన్ను తెలియుటకు సాధనములు గావు. నీవు భక్త సులభుడవు.

దేవా! నా అదృష్ట వశమున నాకు దర్శనమిచ్చినావు. దేవేశా! నీ నిజరూపమును చూపి నన్ను అనుగ్రహింపుము.

నీ దర్శనము చేత నేను ధన్యుడనైతిని. నేను అనుగ్రహింపబడితిని. దేవాదిదేవ! నిన్ను దర్శించుట వలన నా నేత్రములు సఫలములైనవి.

నిన్ను చూడజాలని మనుష్యుని జన్మ వ్యర్థమని నా అభిప్రాయము. నీ దర్శన మాత్రముచే నా మనస్సు ఉన్మత్తావస్థను పొందుచున్నట్లున్నది.

* * *

## 15. వృషభాసుర ప్రార్థనా

శ్లో॥ దేవ దేవ జగన్నాథ సర్వలోకైక కారణం
శరణం త్వామనుప్రాప్తః ప్రణతార్తి హర! ప్రభో ॥ 1

త్వయా తతమిదం సర్వం జగత్ స్థావర జంగమం
త్వయా విహీనం నో కించిత్ త్రిషు లోకేషు విద్యతే ॥ 2

బ్రహ్మాద్యాః సకలా దేవా! త్వన్నివేశకరా మతాః
నిదేశాత్ వాతి తే వాతః సూర్యశ్చోదేతి చాన్వహమ్ ॥ 3

వహ్నిర్జ్వలతి తే భీతః శక్రః శాసతి శాసనాత్
యమో ధావతి భీతస్తే ఇతి వేదానుశాసనమ్ ॥ 4

త్రాహి త్రాహి మహాదేవ! నజానే శరణం పరం
యోగినో యం విచిన్వంతి నియతాః త్వాం విముక్తయే ॥ 5

సత్వ మద్య మహాబాహో దృగ్గోచర గతోఽసి మే
క్షమస్వ మత్కృతం సర్వ మపకారం సుదుస్సహమ్ ॥ 6

-బ్రహ్మాండ పురాణం, 4-35-40 శ్లో॥

* * *

**సందర్భము :-** వృషభాసురుడు కిరాత వేషమున నన్ను శ్రీనివాసునితో యుద్ధము చేశాడు. తనతో యుద్ధం చేస్తున్నది భగవంతుడు, చక్రి అని తెలుసుకొని ఆ భగవంతుని చేతిలో తనకు మరణము తప్పదని తెలిసికొని, శ్రీమన్నారాయణుని ఇట్లు ప్రార్థించుచున్నాడు -

దేవ దేవ జగన్నాథా! సకల లోకములకు ప్రధాన కారణమైన వాడా! నిన్ను శరణు వేడుచున్నాను. ఆశ్రితుల బాధలను పోగొట్టువాడా! ప్రభూ! నన్ను అనుగ్రహింపుము. చరాచరాత్మకమైన ఈ ప్రపంచము నందంతటను



నీవు వ్యాపించి యున్నావు. ఈ ప్రపంచమున నీవు లేని పదార్థ మేదియు లేదు.

బ్రహ్మాది సకల దేవతలు నీ యాజ్ఞను సారము ప్రవర్తించుచున్నారు. వాయువు నీ యాజ్ఞచే వీచు చున్నాడు. ప్రతి నిత్యము సూర్యుడు నీ యాజ్ఞచే ఉదయించు చున్నాడు. నీకు భయపడి అగ్నిహోత్రుడు జ్వలించు చున్నాడు. ఇంద్రుడు నీ యాజ్ఞ ననుసరించి పాలించు చున్నాడు యముడు భీతుడై పారిపోవు చున్నాడు అని వేదములు చెప్పుచున్నవి.

మహాత్మా! నన్ను రక్షింపుము. రక్షింపుము. నీకంటె గొప్ప శరణ్యుని ఎరుగను. సనకాది యోగులు నిన్ను సంసార బంధము నుండి విముక్తి పొందుటకై వెదకుచున్నారు. నా అదృష్టవశమున నీవు నాకు నేడు ప్రత్యక్షమైతివి. ఇంత వరకు నేను చేసిన సహించ రాని అపకారములను క్షమింపుము.

* * *

# 16. తొండమాన్ కృత శ్రీనివాస స్తుతిః

శ్లో॥ బ్రహ్మా రుద్రో వసవో యే చ సాధ్యాః
విశ్వే దేవా మరుతః సప్త పూర్వే ।
ఏతే చాన్యే దేవముఖ్యా నియోగం
పశ్యంతస్తే విష్టపాన్ వర్తయంతే ॥ 1

నాకారం వా రూపమత్యద్భుతం తే
పశ్యంత్యేతే యోగి ముఖ్యాః పురాణాః
ఇత్థం భూతే మాదృశాను గ్రహార్థం
ప్రత్యక్షం తే రూపమేతద్ బభూవ ॥ 2

హోతవ్యం త్వం పావకాంతస్తు హోత్రం
హోతా చ త్వం పావకోఽసి త్వమేవ ।
ఉద్దేశ స్త్వం సిద్ధిరస్య త్వమేవ
త్వత్తః కించి న్నాన్య దత్రాస్తి దేవ ॥ 3

సదైవైకస్త్వం పరం బ్రహ్మ పూర్వం
యస్మాన్నాన్యం ప్రాహురేతత్ ప్రపంచం ।
యత్సంకల్పాత్ ప్రాకృతః సర్వ ఆదే
యచ్చాంతఃస్థం శాసి సర్వాత్మ నేమమ్ ॥ 4

శ్లో॥ నబ్రహ్మాఽసీత్ పూర్వ మీశో న చాసీత్
నేమే వ్యాప్తే రోదసీ వాఽప్యభూతాం ।
ఏకస్త్వం వైజాగరూకస్తు శేషే
శేషే తల్పే చారు సృష్ట్వా తదాఽఽపః ॥ 5

నో లోకస్త్వాం వేద వేత్థ త్వ మేనం
నాఽదిర్మధ్యం విద్యతే తేఽథవాంతః ।



సత్యం రూపం తే శ్రుతిః కీర్తయంతే
జ్ఞానాకారం యత్త దే తన్నమామి ॥ 6

కాలోఽసి త్వం లోక సంహార హేతుః
స్రష్టా చాదే రక్షకశ్చ త్వమేవ ।
సంహార్యస్త్వం సృజ్య వస్తు త్వ మేవ
ప్రాయోరక్ష్యం త్వం హి కర్తా చ కర్మ ॥ 7

త్వం యజ్ఞో దీక్షితస్త్వంచ స్వాహాఽసౌ త్వం హుతాశనః
త్వయా వ్యాప్త మిమం లోకం అనువ్యాప్తా రమా తవ ॥ 8

సోఽహం త్వాం శరణం ప్రాప్తః పద్మా సఖ మజం విభుం
శేషిణం సర్వజగతాం ప్రణతార్తి హరం శుభమ్ ॥ 9

–బ్రహ్మాండ పురాణం, **9–14–22** శ్లో॥

* * *

**సందర్భము :–** తనకు కలలో కనిపించిన భగవంతుని చూచుటకు, శబరుడు చెప్పిన శ్వేతవరాహమును చూచుటకు శేషాద్రికి వెళ్ళిన తొండమాన్ చక్రవర్తి, శబరుడు చూపించిన పుట్టను పాలతో అభిషేకించినంతనే శ్రీనివాసుడు అవతరించెను. అంత చక్రవర్తి శ్రీనివాసుని ఇట్లు స్తోత్రము చేసెను.

దేవా! బ్రహ్మ, రుద్ర, వసు, సాధ్య, విశ్వేదేవులు, సప్తమరుత్తులు, ఇతర దేవతలు నీయాజ్ఞానుసారము పాలించుచున్నారు.

సనాతనులైన యోగీంద్రులు కూడ నీ సాధారణ రూపమును గాని, ఈ అద్భుత రూపమును గాని చూడజాలకున్నారు. అట్టి నీవు మావంటి భక్తుల ననుగ్రహించుటకై ఇట్టి అద్భుత రూపమున కనిపించితివి.

అగ్నిముఖముగ హోమము నర్పింప తగిన వాడవు నీవే. హోమము చేయువాడవు నీవే. అగ్నిహోత్రుడవు నీవే. ఆ యజ్ఞంచే ఆహ్వానింపబడు

వాడవు నీవే. యజ్ఞ ఫలము నీవే. దేవా! నీకంటె ఇతర పదార్థమేదియు లేదు.

అనాది పరబ్రహ్మ స్వరూపుడవగు నీవు ఎల్లప్పుడు ఒకే రూపముతో విలసిల్లు చున్నావు. నీకంటె ప్రపంచము వేరైనది కాదు. లోకమున నీకంటె వేరొక పరతత్వము లేదు. నీసంకల్ప మాత్రముననే సృష్టి జరిగినది. సృష్టియైన పదార్థములలో నీవు అంతర్యామివై వాటిని శాసించుచున్నావు.

పూర్వము బ్రహ్మకాని, రుద్రుడుకాని, భూమి, ఆకాశములుగాని లేవు. నీవు ఒక్కడవే ఉండి నీటిని మాత్రమే సృష్టించి, శేష శయ్యపై పవళించి జాగరూకుడవై యుంటివి.

నిన్ను లోకులు తెలియ జాలరు. కాని నీవు లోకమును తెలియ గలవు. నీకు ఆది మధ్యాంతములు లేవు. నీవు సత్య స్వరూపుడవని, జ్ఞాన స్వరూపుడవని వేదము నిన్ను కొనియాడుచున్నది. అట్టి సత్యజ్ఞానానంద రూపుడవైన నీకు నమస్కారము.

ఈ జగత్తును సృష్టించు బ్రహ్మవు, రక్షించు విష్ణువు, సంహరించు యముడవు నీవే. సంహరింపబడునది, రక్షింప బడునది, సృష్టింపబడు వస్తువు నీవే. నీవే కర్తయు, కర్మయు అయి యున్నావు. ఇదియే నీ యొక్క మహత్త్వము.

నీవే యజ్ఞరూపుడవు. యజ్ఞదీక్షితుడు కూడ నీవే. దేవతల కర్పించు హవిస్సు, అగ్నిహోత్రుడవు నీవే. నీవు వ్యాపించియున్న ఈ లోకమందంతటా లక్ష్మీదేవియు నిన్ను అనుసరించి వ్యాపించి యున్నది.

నీవు లక్ష్మీనాధుడవు, పుట్టుక లేని వాడవు, సర్వ వ్యాపివి, సకల లోకాధిపతివి, ఆశ్రితుల ఆపదలను పోగొట్టు వాడవు, శుభ ప్రదుడవు. అట్టి నిన్ను శరణు వేడుచున్నాను.

* * *

## 17. మార్కండేయ కృత వరాహ స్తుతి.

**శ్లో॥ జలౌఘమగ్నా సచరాచరాధరా**
**విషాణ కోట్యాఽఖిల విశ్వమూర్తినా ।**
**సముద్ధృతా యేన వరాహ రూపిణా**
**సమే స్వయంభూః భగవాన్ ప్రసీదతు ॥ 1**

**పోత్రిరూప! నమస్తుభ్యం పురుషోత్తమ తే నమః**
**స్వామి పుష్కరిణీ తీరవాసినే వరదాచ్యుత ॥ 2**

**శ్రీవేంకట వరాహాయ విశ్వమంగళ కారిణే**
**భక్తానాం రక్షిణే తుభ్యం భగవన్ సతతం నమః ॥ 3**

**– మార్కండేయ పురాణం, 2-11-13 శ్లో॥**

* * *

**సందర్భము :–** మార్కండేయ మహర్షి వేంకటాద్రికి తీర్థయాత్రగావచ్చి, స్వామి పుష్కరిణిలో స్నానముచేసి, పిమ్మట తొలుత వరాహ స్వామిని దర్శించి, ఇట్లు స్తుతించినాడు.

విశ్వమంతటా వ్యాపించిన భగవంతుడు నీటమునిగిన స్థావర జంగమాత్మకమైన భూమండలమును ఉద్ధరించుటకై శ్వేతవరాహ రూపమును ధరించి, తన కోర కొనపై నిల్పినట్టివాడు, తన సంకల్ప మాత్రముననే అవతరించువాడు అయిన శ్రీమన్నారాయణుడు నన్ను అనుగ్రహించు గాక!

శ్వేత వరాహ రూపమును ధరించిన పురుషోత్తమా! నీకు నమస్కారము. స్వామి పుష్కరిణీ తీరమున నివసించు భక్తులకు వరముల నొసగే వరాహ విష్ణు దేవా! నీకు నమస్కారము.

వేంకటాద్రిపై వెలసిన వరాహ విష్ణు దేవా! ఈ చరాచర జగత్తుకు శుభములు చేకూర్చు వాడా! భక్తులను రక్షించువాడా! నీకు ఎల్లప్పుడు నమస్కరింతును.

* * *

## 18. మార్కండేయ కృత శ్రీనివాస స్తుతి

శ్లో॥ భాస్వచ్చంద్ర సమే యదీయనయనే భార్యా యదీయా రమా
యస్మాద్విశ్వసృడప్య భూద్యమికులం యద్ధ్యాన యుక్తం సదా ।
నాథో యోఽజగతాం నగేంద్ర దుహితుర్నాథోఽపి యద్భక్తి మాన్
తాతో యో మదనస్య యో దురితహా తం వేంకటేశం భజే ॥ 1

పాహిమాం వేంకటాధీశ ప్రణతార్తి ప్రభంజన
ఆత్మబంధో కృపాసింధో సతతం తే నమోనమః ॥ 2

నారాయణాద్రి కృతవాస హరే నమస్తే
నారాయణాఖిల జగత్పతయే నమస్తే ।
కారుణ్య పూర్ణ కమలా పతయే నమస్తే
కంజాక్ష రక్ష కమనీయ తనో నమస్తే ॥ 3

వినా వేంకటేశం ననాథో ననాథః
సదా వేంకటేశం స్మరామి స్మరామి
హరే వేంకటేశ ప్రసీద ప్రసీద
ప్రియం వేంకటేశ ప్రయచ్ఛ ప్రయచ్ఛ ॥ 4

అహం దూరతస్తే పదాంభోజ యుగ్మ
ప్రణామేచ్ఛయాఽఽగత్య సేవాం కరోమి ।
సకృత్సేవయా నిత్య సేవా ఫలం త్వం
ప్రయచ్ఛ ప్రయచ్ఛ ప్రభో వేంకటేశ ॥ 5

అజ్ఞానినా మయా దోషానశేషాన్ విహితాన్ హరే
క్షమస్వ త్వం క్షమస్వ త్వం శేషశైల శిఖామణే ॥ 6

– మార్కండేయ పురాణం , 2-16-21 శ్లో॥

* * *



**సందర్భము :-** మార్కండేయమహర్షి వేంకటాద్రికి తీర్థయాత్రగా వచ్చి తొలుత వరాహస్వామిని దర్శించి, పిమ్మట శ్రీనివాసుని దర్శించి, ఇట్లు స్తుతించినాడు.

సూర్యచంద్రులు నేత్రములుగా గలవాడు లక్ష్మీ దేవికి భర్త, సృష్టికర్త, యోగులు ఎల్లప్పుడు ధ్యానించు పురుషోత్తముడు, ఈ జగత్తుకు అధిపతి, పార్వతికి భర్త యగు ఈశ్వరుడు అత్యంత భక్తి గల్గియున్న దేవుడు మన్మథునికి తండ్రి, సకల పాపములను నశింపజేయు శక్తిగలవాడు అగు వేంకటాచలపతిని సేవింతును.

శరణు వేంకటేశ్వరా! ఆశ్రితుల బాధలను తొలగించువాడా! నన్ను రక్షింపుము. ఆత్మ బంధూ! దయా సముద్రుడా! నీకు ఎల్లప్పుడు నమస్కారము.

నారాయణాద్రి యందు నివసించు దేవా! శ్రీమన్నారాయణా! నమస్కారము. జగత్తు లన్నింటికి అధిపతియైన వాడా! దయానిధీ! లక్ష్మీ నాథా! పద్మ నేత్రా! సుందర శరీరా! రక్షింపుము. నీకు నమస్కారము.

వేంకటేశ్వరుడు తప్ప నాకు వేరు దిక్కు ఎవ్వరూ లేరు. నేను ఎల్లప్పుడు వేంకటేశ్వరునే స్మరింతును. శ్రీహరీ! వేంకటేశ్వరా! అనుగ్రహింపుము. నా కోరిక దీర్చుము.

వేంకటేశ ప్రభో! నీపాద పద్మములను సేవించు కోరికతో ఎంతో దూరము నుండి వచ్చి సేవించుచున్నాను. వేంకటేశా! ఒక మారు చేయు ఈ సేవ చేతనే నిను ప్రతి నిత్యము సేవించుట వలన లభించు ఫలము నొసంగుము.

శేషాద్రి వాసా! అజ్ఞానముచే అనేక దోషములను చేసితిని. శ్రీహరీ! వాని నన్నిటిని క్షమింపుము. స్వామీ! క్షమింపుము.

* పై చివరి ముడు శ్లోకములు ప్రతివాది భయంకర అణ్ణన్ స్వామి రచించిన శ్రీవేంకటేశ స్తోత్రమున గ్రహింపబడి యున్నవి.

## 1౨. బ్రహ్మాది కృత శ్రీనివాస స్తుతిః

**శ్లో॥ జయ దేవ! జగన్నాథ సర్వలోకైక వందిత**
**జయ వేంకట శైలేశ! కరుణాకర! పాహి నః ॥ 1**

**త్వాం నమామో వయం విష్ణో! వేంకటాచల నాయక ।**
**అస్మాకం వాంఛితం దత్వా పాహి పాహి జగద్గురో ॥ 2**

**- మార్కండేయ పురాణం, 2-78,79 శ్లో॥**

* * *

**శ్లో॥ జయ దేవ జగన్నాథ జయలక్ష్మీ పతే హరే**
**జయ లోకేశ సర్వేశ దోషావహ నమో నమః ॥ 3**

**-మార్కండేయ 4-33**

* * *

**శ్లో॥ జయ జయ వేంకటశైలనాథ విష్ణో**
**మునిజన సేవిత! శేష శైలవాస ।**
**సకల జన హితావ తీర్ణ! దేవ**
**జయ జయ భక్తజనాభిరామ పాహి ॥ 4**

**- మార్కండేయ, 4-38**

* * *

**సందర్భము :-** వేంకటాద్రిపై ఆవిర్భవించిన శ్రీనివాసుని బ్రహ్మాది దేవతలు ఇట్లు స్తుతించినారు :-

జగన్నాథా! జయము. లోకములన్నింటి చేత సేవింపబడు వాడా! నమస్కారము. వేంకట పర్వతమునకు అధిపతీ! జయము. దయా పూర్ణుడా! మమ్ము రక్షింపుము. జగద్గురూ! మా కోరికల దీర్చి మమ్ము రక్షింపుము.

* * *



దేవా! జయము. జగన్నాథా! జయము. లక్ష్మీ నాథా! శ్రీహరీ! జయము. సమస్త లోకములకు అధిపతీ! సర్వమునకు ప్రభువా! పాపములను తొలగించువాడా! నమస్కారము! నీకు నమస్కారము.

* * *

వేంకటాచలపతీ! విష్ణుదేవా! జయము. మునులచే సేవింపబడువాడా! శేషాచలవాసా! జయము. సమస్త ప్రాణులకు హితము చేయగోరి భూమిపై అవతరించిన దేవా! జయము. భక్త జనులకు సుఖము గల్గించు వాడా! మమ్ము రక్షింపుము.

* * *

## ౨౦. స్కంద కృత శ్రీనివాస స్తుతిః

శ్లో॥ నమామ్యహం వేంకటనాథ! విష్ణో!
నారాయణా శేష జగన్నివాస!
భక్తార్తి హారిన్ భగవన్ మురారే !
భాన్విందు నేత్రాఖిల లోకపూజ్య ॥ 1

బ్రహ్మరుద్రాది వంద్యాయ బ్రహ్మణేఽనంత శక్తయే
నారాయణ గిరీశాయ నమో నారాయణాయ తే ॥ 2

దేవాధి దైవత పతే! సతతం నమస్తే
సేవా పరేషు సుతరాం కరుణాకరాయ ।
దావానలాయ మహతే దనుజాటవీనాం
శ్రీవాసః వక్షసి ధృతోత్తమ కౌస్తుభాయ ॥ 3

పశ్యంతి త్వాం భాగ్యవంతో హి లోకే
విశ్వత్రాణా యోద్యతం వేంకటేశం ।
లక్ష్మీ భూభ్యాం పార్శ్వ యుగ్మ స్థితాభ్యాం
ద్వాభ్యాం నిత్యం సేవితం నిత్య బంధుమ్ ॥ 4

అహెూ భాగ్య మహెూ భాగ్యం అహెూభాగ్య మహెూమహత్
వేంకటేశం కృపా సింధుం దృష్ట వానస్మి సాంప్రతమ్ ॥ 5

– మార్కండేయ పురాణం, 4-43-47

శ్లో॥ లక్ష్మీమహీ సేవిత వేంకటేశ!
కృపానిధే కృష్ణ! జగత్త్రయేశ!
మాం పాలయాఽనాథ మనాథ బంధో
నమో నమస్తే చరణాంబు జాయ ॥ 6

–మార్కండేయ, 5-19



**సందర్భము :–** తారకాసుర వధచే సంక్రమించిన బ్రహ్మ హత్యా పాపమును పోగొట్టుకొనుటకై కుమారస్వామి వేంకటాద్రిపైనున్న కుమారధారా తీర్థ తీరమున శ్రీమన్నారాయణుని ఉద్దేశించి తపస్సు చేసినాడు. కుమారస్వామి తపస్సునకు మెచ్చి శ్రీనివాసుడు సాక్షాత్కరించగా కుమారస్వామి శ్రీనివాసుని ఇట్లు స్తుతించినాడు :–

ఓ వేంకటాచలపతీ! విష్ణుదేవా! నారాయణా! విశ్వమంతటా వ్యాపించి నివాసమున్నవాడా! భక్తుల బాధలను తొలగించువాడా! మురుడను రాక్షసుని సంహరించినవాడా! సూర్యచంద్రులు నేత్రములుగా గలవాడా! సకల జనులచే పూజించబడువాడా! నమస్కారము.

బ్రహ్మరుద్రాది దేవతలచే నమస్కరింపబడువాడా! నమస్కారము. పరబ్రహ్మ! అనంతమైన శక్తి గలవాడా! నారాయణాద్రికి అధిపతీ! నారాయణా! నమస్కారము.

దేవతలకు అధిదైవమా! నీకు నమస్కారము. నిన్ను సేవించు వారి యెడ ఎల్లప్పుడు దయ జూపువాడా! రాక్షసులను అడవికి కారుచిచ్చు వంటి వాడా! లక్ష్మికి నివాసమగు వక్షః స్థలమున కౌస్తుభ మణిని ధరించినవాడా! నమస్కారము.

ప్రపంచ సంరక్షణమునకు సంసిద్ధుడవైన వేంకటేశా! ఇరుప్రక్కల నున్న శ్రీభూదేవులచే సేవింపబడువాడా! ఎల్లప్పుడు ఆపద్బాంధవుడైన వాడా! నిన్ను దర్శించినవారే లోకమున భాగ్యవంతులు.

ఇప్పుడు దయాసముద్రుడైన శ్రీనివాసుని దర్శించిన నా భాగ్యమే మహాభాగ్యము. ఏమి నాభాగ్యము!

శ్రీనివాసా! శ్రీదేవి, భూదేవులచే సేవింపబడువాడా! దయాసముద్రుడా! కృష్ణా! వేంకటేశా! ముజ్జగములకు ప్రభువా! దీనజన బాంధవుడా! దిక్కులేని నన్ను రక్షింపుము. నీ పాదపద్మములకు నమస్కారము.

* * *

## 21. వాయు కృత విష్ణు స్తుతి ః (వాయుగీత)

శ్లో॥ నమస్తే దేవదేవేశ! పురాణ పురుషోత్తమ!
శ్రీధరాఽనంత! గోవింద! జిష్ణవే విష్ణవే నమః ॥ 1

ఏకస్త్వం పురుషః సాక్షాత్ ఆదే మాయా సమన్వితః
జగదేకార్ణవీ కృత్య శేషే సాగర సంప్లవే ॥ 2

త్వన్నాభి పంకజోద్భూతో బ్రహ్మ బ్రహ్మ విదాం వరః
యే నేదం జగదుత్సృష్టం చరా చర సమన్వితమ్ ॥ 3

రజోగుణం సమాశ్రిత్య జగత్సృష్టం త్వయా విభో
సత్త్వం గుణం సమాశ్రిత్య రక్ష్యతే హ్యఖిలా జగత్ ॥ 4

తమోగుణం సమాశ్రిత్య హ్రియతే చ పునస్త్వయా
జాతా స్త్వయి బ్రహ్మరూపే తే ప్రజాపతయో నవ ॥ 5

యేభ్యః సంభూత మేతత్తు దేవమానుష రాక్షసం
మధుకైటభ హంతా త్వం సంప్రాప్తే బ్రహ్మసంకటే ॥ 6

వాయుకృత దశావతార స్తుతి ః

తతోఽసురం సోమకాఖ్యం హత్వా వేదం చ తత్కరాత్
గృహీత్వా బ్రహ్మణే ప్రాదాత్ మీన రూపీ మహేశ్వరః ॥ 7

నిరాధారే జగత్యస్మిన్ నిరాలంబే చరాచరే
ఆధారః కూర్మ రూపీ త్వం పురుషోత్తమ! తిష్ఠసి ॥ 8

గతాముద్ధృత్య పాతాళం భువం సగిరి కాననాం
వోఢాఽసి పోత్రి రూపేణ త్వం మహాత్మా సనాతనః ॥ 9

పునః కృత యుగాదే తు హిరణ్యా ఖ్యేఽసురే సతి
సైం హీం ప్రహ్లాద రక్షార్థం నరార్థతను ముద్వహన్ ॥ 10

స్తంభాత్ కాలాయసా జ్జాతో విదా ర్యాథ మహాసురం
లక్ష్మీ మాలింగ్య భగవన్ రక్షితా త్వం జగత్త్రయమ్ ॥ 11

అథ కాలాంతరే విష్ణో! యాగే వైరోచనే ర్విభో
త్వమింద్ర చోదితో దేవ వామనో వాగ్మినాం వరః ॥ 12

దశావతార స్తుతి.

పదాని త్రీణి యాచిత్వా ప్రతిగృహ్యా మహా బలేః
ఆక్రమ్య భూర్భువో లోకాన్ దత్త్వేంద్రాయ జగత్త్రయమ్ ॥ 13

చంద్రమండల మాసాద్య పద్మాసన గతో విభో!
అమృతాఽన్నాధిపో విష్ణో! జగత్పాసి చరాచరమ్ ॥ 14

జామ దగ్న్యో మహాబాహో రాక్షసాన్ రాజరూపిణః
హత్వా తద్రక్త కుండేషు కృత్వా పితృజలక్రియామ్ ॥ 15

మహీం నిః క్షత్రియాం కృత్వాయజ్ఞం కృత్వాఽశ్వమేధికం
దక్షిణార్థం మహీ దత్త్వా కాశ్యపాయ జగత్ప్రభో ॥ 16

గత్వా మహోదధిం తత్ర సముద్రేణ కృతాలయః
సహ్యాద్రౌ రమణీయే త్వం తపశ్చరసి భార్గవః ॥ 17

రావణే రాక్షసే దేవ! సంభూతే దేవకంటకే
తతస్త్రేతాయుగే జిష్ణో! రామో దాశరథిః స్వయమ్ ॥ 18

లక్ష్మణానుచరో భూత్వా భార్యా హర్తార మాహవే
స పుత్ర పౌత్రం సగణం సామాత్యం సంహరిష్యసి ॥ 19

బలభద్రోఽథ కృష్ణ స్త్వం వాసుదేవః సనాతనః
కల్యంతే కల్కిరూపీ చ భవితాఽసి త్రిలోక ధృక్ ॥ 20

వాయుకృత విశ్వరూప స్తుతిః

ఆదిత్యా నాంచ విష్ణుస్త్వం జ్యోతిషాం త్వం ప్రభాకరః
వసూనాం పావకశ్చ త్వం రుద్రాణాం శంభు రుత్తమః ॥ **21**

గ్రహాణాంచ బుధోఽసి త్వం దేవానాం బలభిత్ భవాన్
సిద్ధానాం కపిలోఽసి త్వం దేవర్షిణాంచ నారదః ॥ **22**

యజ్ఞానాం జపయజ్ఞోఽసి తపశ్చాసి తపస్వినాం
యక్షాణాం చ ధనేశ స్త్వం యమః సంయమతాం భవాన్ ॥ **23**

మత్స్యానాం మకరోఽసి త్వం వరుణో యాదసాం పతిః
ఆపగానాంచ గంగాత్వం సరసాం సాగరో భవాన్ ॥ **24**

వాయూనాం ప్రాణ వాయుస్త్వం విధాతౄణాం చతుర్ముఖః
వర్ణానాం బ్రాహ్మణశ్చ త్వం ఆశ్రమాణాం గృహీ భవాన్ ॥ **25**

తారకాణాంచ చంద్రస్త్వం ఇంద్రియాణాం మనో భవాన్
సింహోఽసి త్వం మృగాణాంచ గజేంద్రోఽసి చతుష్పదాం ॥**26**

ద్విపదాం బ్రాహ్మణ శ్చాసి పక్షిణాం గరుడో భవాన్
వాసుకి స్త్వంతు సర్పాణాం విషాణాం కాల కూటకమ్ ॥ **27**

నాగానాం త్వమనంతోసి మేరుస్త్వం కులభూభృతాం
గిరీణాం హిమవాంశ్చ త్వం వేదానాం సామరూప ధృక్ ॥ **28**

ఛందసామపి గాయత్రీ మంత్రాణాం ప్రణవోభవాన్
పశూనాం సురభిశ్చ త్వం హుతభుక్ యజ్ఞభోజినామ్ ॥ **29**

అచరాణాం గిరిశ్చ త్వం వృక్షాణాం పిప్పలో భవాన్
సేనానీనాం భవాన్ స్కందః క్షమా శౌర్య వతాం భవాన్ ॥ **30**

వాయూనాం ప్రాణ వాయుస్త్వం విధాతౄణాం చతుర్ముఖః
వర్ణానాం బ్రాహ్మణశ్చ త్వం ఆశ్రమాణాం గృహీ భవాన్ ॥ **25**



తారకాణాంచ చంద్రస్త్వం ఇంద్రియాణాం మనో భవాన్
సింహోఽసి త్వం మృగాణాంచ గజేంద్రోఽసి చతుష్పదాం ॥**26**

ద్విపదాం బ్రాహ్మణ శ్చాసి పక్షిణాం గరుడో భవాన్
వాసుకి స్త్వంతు సర్పాణాం విషాణాం కాల కూటకమ్ ॥ **27**

నాగానాం త్వమనంతోసి మేరుస్త్వం కులభూభృతాం
గిరీణాం హిమవాంశ్చ త్వం వేదానాం సామరూప ధృక్ ॥ **28**

ఛందసామపి గాయత్రీ మంత్రాణాం ప్రణవోభవాన్
పశూనాం సురభిశ్చ త్వం హుతభుక్ యజ్ఞభోజినామ్ ॥ **29**

అచరాణాం గిరిశ్చ త్వం వృక్షాణాం పిప్పలో భవాన్
సేనానీనాం భవాన్ స్కందః క్షమా శౌర్య వతాం భవాన్ ॥ **30**

బీజానా మంకురశ్చాసి ప్రాణినాం ప్రాణధృక్ భవాన్
బ్రహ్మర్షీణాం వసిష్ఠస్త్వం చరతాం పవనో భవాన్ ॥ **31**

మహర్షీణాం భృగుశ్చ త్వం వ్యాసో వేద విదాం భవాన్
వాల్మీకిశ్చ కవీనాం త్వం జనానాం త్వం జనేశ్వరః ॥ **32**

యత్సత్త్వం సర్వలోకేషు తేజో బలసమన్వితం
తద్భవానితి విజ్ఞేయ మితి బ్రహ్మ విదో విదుః ॥ **33**

సహస్ర శిరసే తుభ్యం పురుషాయ నమో నమః
భుజా సహస్రయుక్తాయ తే సహస్ర పదే నమః ॥ **34**

నానావిధాని దేవ! త్వదాయుధాని సహస్రశః
దీప్యమానాని సర్వాణి ద్యోతయంతి దిశోదశ ॥ **35**

వక్త్రాణి తవ తీవ్రాణి దంష్ట్రా ప్రతిభయాని చ
బాలార్కమండలాకార కుండాలాభ్యాం విభాంతి వై ॥ **36**

త్వత్పాదాంభోరుహైరేతైః సహస్రైర్భాతి తే పదం
బలార్కద్యుతి సంఛిన్న రక్తాంభోజైరివాంచితమ్ ॥ **37**

పృథివీ పూరితే పద్భిః ఆకాశం మూర్ధభిస్తవ
బాహు భిశ్చ దిశో వ్యాప్తా మహా విష్ణో! నమోస్తుతే ॥ **38**

వేదాఃతవైవ నిఃశ్వాసాః చంద్ర సూర్యౌ తవాక్షిణీ
జ్యోతిష్కణాశ్చ తారాణి జగద్రూప నమోస్తుతే ॥ **39**

కలాకాష్ఠా ముహూర్తాది దినరాత్రి శరీరిణే
చతుర్యుగాయ కాలాయ నమోఽనంతాయ తే విభో ॥ **40**

కాలదృక్ కాల రూపీ చ కాలాత్మా కాల కారణం
కాలవిద్ధి రవే దృష్ట్వం విశ్వమూర్తే నమోస్తుతే ॥ **41**

అనాదీని చ భూతాని మహాంతి మధుసూదన
తవ మూర్తాని రూపాణి భూత భావన! తే నమః ॥ **42**

ప్రాణాత్మా ప్రాణదృక్ ప్రాణీ సాక్షీ త్వం సర్వకర్మణాం
నిత్యః సర్వగతః స్థాణుః అచలస్తే నమోనమః ॥ **43**

శరీరభృత్ శరీరీ త్వం శరీరాత్మా శరీరగః
శారీర కర్మణా స్పృష్టః శుద్ధమూర్తే నమోస్తుతే ॥ **44**

అణీయసా మణీయాం స్త్వం మహీయాంశ్చ మహీయసాం
బృహతాంచ బృహచ్చత్వం విశ్వమూర్తే నమోస్తుతే ॥ **45**

ఖస్థస్త్వం ఖగుణ శ్చాపి ఖగుణాతీత ఏవ చ
ఖమూర్తిః ఖగతి శ్చాపి ఖగేశారూఢ తే నమః ॥ **46**

జ్ఞానాత్మా జ్ఞానదృక్ జ్ఞానీ జ్ఞానం జ్ఞానవతాం భవాన్
జ్ఞానవిద్ధి రవిజ్ఞేయః తుభ్యం జ్ఞేయాత్మనే నమః ॥ **47**



వేదాత్మా వేదవిత్ వేద్యో వైద్యో వేద విదాం వరః
వేదాంత వేద్యరూపాయ బ్రహ్మరూపాయ తే నమః ॥ **48**

అక్షరాయ క్షరాద్యాయ హ్యక్షరాకార ధారిణే
క్షరాక్షర విభక్తే ద్వౌ అతీతాయ చ తే నమః ॥ **49**

నమో నిరంతరానంద మూలకందాయ జిష్ణవే
ఉష్ణత్వ మగ్నౌ శైత్యంచ జలే పృథ్వ్యాం చ గంధితా ॥ **50**

స్పర్శిత్వంచ భవాన్వాయౌ నైర్మల్యం ఖే నమోస్తుతే
ఘనాః కేశేషు నద్యస్తే భగవన్ సర్వసంధిషు ॥ **51**

కుక్షౌ చ సింధవః సప్త నమస్తే జలమూర్తయే
స్తోత్రైః స్తుతాయ స్తోత్రాయ స్తోత్రకృత్ప్రియకారిణే ॥ **52**

స్తోత్ర జ్ఞేయాయ స్తుత్యాయ స్తోత్ర రూపాయ తే నమః
అద్భుతాకార రూపాయ నమస్తే శార్ఙ్గ పాణయే ॥ **53**

భక్త ప్రియాయ శాంతాయ భక్త చిత్తానువర్తినే
భక్త పాప వినాశాయ నమస్తే శార్ఙ్గ పాణయే ॥ **54**

రక్షాకరాయ జగతాం రక్షో ఘ్నే రాక్షసారయే
శ్రీవత్స వక్షసే తుభ్యం శార్ఙ్గపాణే! నమో నమః ॥ **55**

శ్రియా సరోజ కరయా సరోజాంతర వర్ణయా
దివ్యాభరణ విద్యోతి దేహయా దివ్య వేషయా ॥ **56**

పలాశ శ్యామయా దేవ్యా ధరిణ్యోత్పల హస్తయా
సంశ్రితోభయ పార్శ్వాయ నమస్తే శార్ఙ్గపాణయే ॥ **57**

చరాచరాణి భూతాని భీతాని చలితాని వై
లభంతే నస్థితిం దేవ భీమరూప నమోస్తుతే ॥ **58**

యుగాంత కాలానల కోటితుల్య
ప్రభాభిరాపూరిత లోక జాల ।
రత్నాంగదాలంకృత బాహు దండ
నమో నమస్తేஉస్తు సహస్రబాహో ॥ **59**

నమోస్తు దేవాఅపి లోక పాలా
భూత విశేషేణ విరూప నేత్ర ।
విమాన గాస్తే ప్రణమంతి చై తే
ప్రసీద దేవేశ జగన్నివాసా! **60**

పశ్యామి దేవేశ తవైవ దేహే
చరాచరాణీహ గతాగతాని ।
భూతాని చైతాని చ భూతవాస
తపః ప్రభావాచ్చ భవత్ ప్రసాదాత్ ॥ **61**

అనేక రత్నాన్విత భూషణానాం
ప్రభాభిరా దీపిత లోక జాల ।
తడిద్గుణాలంకృత మేఘ కాంతే
ప్రసీద దేవేశ! జగన్నివాస ॥ **62**

త్వదీయ వక్త్రాణి మహోద్యుతీని
కల్పాంత సూర్యానల సన్నిభాని ।
దంష్ట్రాకరాలాని మహాస్వనాని
బిభేమి పశ్యన్ భగవన్ ప్రసీద ॥ **63**

బ్రహ్మ త్రిణేత్ర ప్రముఖాంశ్చ దేవాన్
సయక్ష గంధర్వ మహోరగాంశ్చ ।
పశ్యామి సర్వాం స్తవ దేవ దేహే
ప్రసీద దేవేశ జగన్నివాస ॥ **64**



దిశో నజానే న లభేచ శర్మ
సీదామ్యహో! దేవ వర! ప్రసీద ।
భక్తానుకంపిన్ పరమార్థ రూప
ప్రసీద విష్ణో! భగవన్! ప్రసీద ॥ **65**

**- వామన పురాణం, 24-20-84 శ్లో॥**

* * *

**సందర్భము :-** వాయువు శ్రీమన్నారాయణుని సాన్నిధ్యమున ఎల్లప్పుడు ఉండుటకై వేంకటాద్రిపై తపస్సు చేయగా శ్రీమహా విష్ణువు ప్రత్యక్షమయ్యెను. వాయువు శ్రీమహావిష్ణువును ఇట్లు స్తుతించినాడు :-

దేవతలకు దేవుడా! పురాణ పురుషోత్తమా! నమస్కారము. లక్ష్మీనాథా! ఆద్యంత రహితా! గోవిందుడా! జయశీలా! విశ్వవ్యాపీ నమస్కారము.

సృష్టికి ఆరంభ కాలమున నీవొకడవే పురుషుడవు జగత్తు నంతను జలసముద్రముగా చేసి, ఆ ఏకార్ణవమున పవ్వళించి యుందువు.

బ్రహ్మవేత్తలలో ప్రథమగణ్యుడగు బ్రహ్మ నీ నాభికమలము నుండి జన్మించినాడు. చరాచరములతో కూడిన ఈ ప్రపంచమును బ్రహ్మ సృజించినాడు.

నీవే రజోగుణముచే జగత్తును సృష్టించితివి. సత్వగుణ సంపన్నుడవై నీవే ఈ అఖిల ప్రపంచమును రక్షించు చున్నావు.

తమోగణముతో ఈ అఖిల ప్రపంచమును సంహరించు చున్నావు. బ్రహ్మ రూపుడగు నీనుండియే తొమ్మిది మంది ప్రజాపతులు (నవ బ్రహ్మలు) ఉద్భవించినారు.

ఆ నవబ్రహ్మల నుండియే దేవతలు, రాక్షసులు ఉద్భవించారు. బ్రహ్మకు ఆపద సంభవించినప్పుడు నీవు మధుకైటభులను రాక్షసులను సంహరించినావు.

ఓ విష్ణుదేవా! నీవు మత్స్యరూపమును ధరించి సోమకుడను రాక్షసుని సంహరించి, అతడు అపహరించిన వేదములను అతని చేతి నుండి గ్రహించి, మరల బ్రహ్మకు ఇచ్చినావు.

పురుషోత్తమా ఈ జగము ఆధారములేక, ఆశ్రయము లేక యున్నప్పుడు నీవు కూర్మ రూపమును ధరించి ఈ ప్రపంచమునకు ఆధారమును కల్పించితివి.

మహాత్మా! సనాతనుడా! పర్వతములతో, అడవులతో కూడిన భూమిని పాతాళలోకము నుండి ఉద్ధరించుటకై వరాహ రూపమును ధరించిన మహాత్ముడవు నీవే!

కృతయుగారంభ కాలమున హిరణ్యకశిపుడను రాక్షసుని సంహరించి, ప్రహ్లాదుని రక్షించుట కొరకు నరసింహ రూపమును ధరించితివి.

సకాలమున ఇనుపస్తంభమునుండి అవతరించి, హిరణ్య కశిపుని సంహరించి, లక్ష్మీదేవితో కలిసి యుండి ఈ ముల్లోకములను రాక్షస బాధనుండి రక్షించితివి.

కృతయుగంలోనే కాలాంతరమున విరోచనుని కుమారుడైన బలిచక్రవర్తి చేయుచున్న యాగమున ఇంద్రునిచే ప్రేరేపింపబడి వాక్చాతుర్యముగల వారిలో అగ్రగణ్యుడైన వామన రూపమును ధరించితివి.

బలిచక్రవర్తి నుండి మూడడుగుల భూమిని యాచించి,తీసికొని భూలోకమును, భువర్లోకమును ఆక్రమించి, ముల్లోకములను ఇంద్రునకు ఇచ్చితివి.

విష్ణుదేవా! ప్రభో! నీవు చంద్రమండలమున పద్మాసనమున కూర్చుని, అమృతాన్నమునకు అధిపతివై ఈ చరాచర జగత్తును రక్షించుచున్నావు.



దేవా! నీవు జమదగ్ని కుమారుడుగా అవతరించి రాజవేషమున నున్న రాక్షసులను పరశువుచే సంహరించి, ఆ రక్తపు మడుగులలో పితృదేవతలకు తర్పణమును ఇచ్చినావు.

భూమిలో రాజవంశము లేకుండునట్లు చేసి, అశ్వమేధ యాగమును చేసి, కశ్యపమహర్షికి ఈ భూమి నంతను దక్షిణగా దానము చేసిన జగన్నాథుడవు నీవే.

భూమిని వదిలిపెట్టి, సముద్రమునకు వెళ్ళి, అక్కడ సముద్రముచే చుట్టబడిన సుందరమైన సహ్యాద్రి పర్వతమున తపస్సు చేయుచున్న భార్గవ రాముడవు నీవే!

జయశీలా! రాక్షసుడగు రావణుడు దేవతలను బాధించుచుండగా త్రేతాయుగమున దశరథ పుత్రుడవగు శ్రీరాముడుగా అవతరించినావు.

భార్యయగు సీతాదేవిని అపహరించిన రావణుని పుత్ర పౌత్ర పరిజన మంత్రివర్గముతో కూడ యుద్ధరంగమున లక్ష్మణుడను తమ్మునితో కూడి సంహరించినావు.

ఓ విష్ణు దేవా! ద్వాపరయుగములో అవతరించిన బలరాముడవు నీవే! వసుదేవుని పుత్రుడగు కృష్ణుడవు నీవే! కలియుగాంతమున అవతరించు కల్కి రూపుడవు నీవే! ముల్లోకములకు అధిపతివి నీవే!

**విశ్వరూప స్తుతి**

ఆదిత్యులలో విష్ణువు నీవే! తేజశ్శాలులలో సూర్యుడవు నీవే! వసువులలో పావకుడవు నీవే! రుద్రులలో ఉత్తముడగు శంకరుడవు నీవే!

నవగ్రహములలో బుధుడవు నీవే! దేవతలలో ఇంద్రుడవు నీవే! సిద్ధులలో కపిలుడవు నీవే! దేవ ఋషులలో నారదుడవు నీవే!

యజ్ఞములలో జప యజ్ఞము, తపస్సు చేయువారిలో తపస్సు, యక్షులలో కుబేరుడవు. దండించు వారిలో యముడవు నీవే!

చేపలలో మొసలి, సముద్రములోని ప్రాణులకు ప్రభువైన వరుణుడవు, నదులలో గంగానది, సరస్సులలో సముద్రము నీవే!

వాయువులలో ప్రాణవాయువు, సృష్టి కర్తలలో చతుర్ముఖ బ్రహ్మ, జాతులలో బ్రాహ్మణుడవు, ఆశ్రమములలో గృహస్థుడవు నీవే!

నక్షత్రములలో చంద్రుడవు, ఇంద్రియములలో మనస్సు, మృగములలో సింహము, నాలుగు పాదముల జంతువులలో ఏనుగు నీవే!

రెండు పాదములు గల వారిలో బ్రాహ్మణుడవు, పక్షులలో గరుత్మంతుడవు, సర్పములలో వాసుకి, విషములలో కాలకూట విషము నీవే!

నాగులలో ఆదిశేషుడవు, కుల పర్వతములలో మేరు పర్వతము, పర్వతములలో హిమవంతుడుడవు, వేదములలో సామవేదము నీవే!

ఛందస్సులలో గాయత్రి, మంత్రములలో ఓంకారము, పశువులలో కామధేనువు, యజ్ఞభోక్తలలో అగ్నిహోత్రుడవు నీవే!

స్థావరములలో (కదల లేని పదార్థములలో) పర్వతము, వృక్షములలో రావి చెట్టు, సేనానాయకులలో కుమారస్వామి, పరాక్రమవంతులలో ఓర్పు నీవే!

బీజములలో మొలక, ప్రాణులలో ప్రాణవాయువు, బ్రహ్మర్షులలో వసిష్ఠుడు, సంచారకులలో వాయువు నీవే!

మహర్షులలో భృగువు, వేద వేత్తలలో వ్యాస మహర్షి, కవులలో వాల్మీకి మహర్షి, ప్రజలలో రాజువు నీవే!



సమస్త లోకములలో తేజస్సు, బలములతో కూడిన ప్రాణివి నీవే యని తెలియవలెనని బ్రహ్మ వేత్తలు చెప్పుదురు.

నీవు వేయి శిరస్సులు గల పరబ్రహ్మవు. నీకు నమస్కారము. పురుషోత్తమా! నీకు నమస్కారము. వేయి భుజములు, వేయి పాదములు గల నీకు నమస్కారము.

విష్ణుదేవా! నానా విధములైన నీ ఆయుధములు వేయి విధములై ప్రకాశించుచు, తమ ప్రకాశముచే పది దిక్కులను ప్రకాశింప జేయుచున్నవి.

దేవా! నీ ముఖములు ఉగ్రములై నీ కోరలు (పళ్ళు) అతిభయంకరములై బాల సూర్యమండలమును పోలిన కాంతిగల కుండలములచే ప్రకాశించు చున్నవి.

దేవా! నీ స్థానము, నీ వేయి పాద పద్మములతో లేత సూర్య కిరణముల కాంతిచే వికసించిన ఎర్రని పద్మములతో అలంకరింపబడి యున్నది.

నీ పాదములలో భూమియు, శిరస్సులచే ఆకాశము, బాహువులచే దిక్కులు నిండి యున్నవి. శ్రీ మహావిష్ణో! విశ్వవ్యాపీ! నీకు నమస్కారము.

వేదములు నీవు విడిచిన నిట్టూర్పులు. చంద్ర సూర్యులు నీ నేత్రములు. కాంతి కణములు నీకనుగ్రుడ్లు. జగద్రూపుడా! నీకు నమస్కారము.

పదునెనిమిది రెప్పపాట్ల కాలము ఒక కాష్ఠ. అట్టి ముప్పది కాష్ఠల కాలము ఒక కలా. అట్టి కలా, కాష్ఠా క్షణ కాలములతో కూడినదియు, పగలు, రాత్రి శరీరముగా గలది, కృత, త్రేతా, ద్వాపర, కలియుగములతో కూడిన అనంత కాలము శరీరముగా గల్గిన పురాణ పురుషా! నమస్కారము.

కాలమును ధరించువాడవు, కాలస్వరూపుడవు, కాలము నందు వ్యాపించియుండు వాడవు, కాలమునకు కారణమైనవాడవు, కాల మెరిగిన వారికి తెలియరానివాడవు, విశ్వ రూపుడవు అగు నీకు నమస్కారము.

అనాది కాలము నుండి స్థిరముగా నుండిన ప్రాణులన్నియు నీ శరీరము ధరించిన రూపములే. సకలప్రాణులకు ధారక, పోషక, భోగ్యంబుల నిచ్చి వృద్ధి చేయు వాడా! నీకు నమస్కారము.

ఓ విష్ణుదేవా! నీవు ప్రాణరూపుడవు. ప్రాణమునకు ధారకుడవు. ప్రాణము నిచ్చువాడవు. సకల కర్మలకు సాక్షీభూతుడవు. నిత్యుడవు. అన్నింటి యందు వ్యాపించి యున్నవాడవు. అవికారుడవు. దేనికీ చలించని వాడవు నీకు నమస్కారము.

దేవా! నీవే శరీరమును భరించు వాడవు. శరీరివి. శరీరము నందుండు వాడవు. శరీరముతో చేయబడిన పుణ్యపాప కర్మల సంబంధము లేని వాడవు. అప్రాకృతమైన పరిశుద్ధ స్వరూపుడవు నీవే! నీకు నమస్కారము.

అణు పరిమాణము గల వాటిలో అణురూపుడవు పెద్ద పరిమాణము గల వాటిలో గొప్పవాడవు. మిక్కిలి పెద్దవాటిలో పెద్దవాడవు. ఈ ప్రపంచ మంతటా వ్యాపించిన రూపము గల నీకు నమస్కారము.

దేవా! పరమాకాశమగు పరమపద వాసుడవు నీవే. ఆకాశగుణమగు శబ్దమయ వేదవేద్యుడవు, ఆకాశ గుణమగు ప్రాకృత శబ్దములకు అతీతుడవు, ఆకాశమే శరీరము గాగల వాడవు, అపరిచ్ఛిన్నమైన, ప్రాప్యస్థానమైనవాడవు అయిన గరుడవాహనుడా! నీకు నమస్కారము.

విష్ణు దేవా! నీవు జ్ఞాన రూపుడవు. జ్ఞాన నేత్రుడవు. జ్ఞానము గలవాడవు. జ్ఞానవంతులలో జ్ఞానివి నీవే! జ్ఞానము గలవారిచే నైనను స్వప్రయత్నము తెలియబడరాని వాడవు. కేవల జ్ఞానముచే తెలిసికొన దగిన వాడవు! నీకు నమస్కారము.

వేదస్వరూపుడవు, వేదమును తెలిసినవాడవు, వేదముచే తెలిసికొన దగిన వాడవు, వేదవేత్తలలో అగ్రగణ్యుడవు, వేదాంతముచే తెలిసికొనదగిన రూపము గలవాడవు, పరబ్రహ్మ స్వరూపుడవగు నీకు నమస్కారము.



దేవా! నీవు నాశరహితుడవు. నశించు స్వభావము గల పదార్థములన్నింటికి కారణమైనవాడవు. నిత్యము, దివ్యము, స్థిరమైన దేహము గలవాడవు. చేతనాచేతనములు శరీరముగా గలవాడవు. క్షరాక్షరములు రెండింటికి అతీతమైన వాడవు. నీకు నమస్కారము.

నిరంతరమైన, ఎడతెగింపులేని ఆనందము నొసంగు మూలకారణమైన వాడవు. జయ శీలుడవు. నీకు నమస్కారము. అగ్ని యందలి వేడి, నీటి యందలి చల్లదనము, భూమి యందలి పరిమళము, వాయువు నందలి స్పర్శ. ఆకాశము నందలి నిర్మలత్వము నీవే! భగవానుడా! నీ కేశములందు మేఘములను, అవయవ సంధుల యందు నదులును,

గర్భమున ఏడు సముద్రములు కలిగియున్న నీ జలరూపమునకు నమస్కారము. నీవు స్తోత్రములచే స్తుతింపబడు వాడవు. నిన్ను స్తోత్రము చేయువారికి ప్రియమును గలిగించువాడవు.

స్తోత్రముచే తెలియబడు వాడవు. స్తుతింపదగిన వాడవు. స్తోత్ర రూపుడవు! నీకు నమస్కారము. అద్భుతమైన ఆకారము గలవాడవు. శార్ఙ్గమను ధనుస్సును ధరించిన వాడవు! నీకు నమస్కారము.

భక్తులకు ప్రియము గలిగించు వాడవు. శాంత రూపుడవు. భక్తుల మనస్సుననుసరించి ప్రవర్తించువాడవు. భక్తుల పాపములను నశింపజేయు వాడవు. శార్ఙ్గ పాణివి. నీకు నమస్కారము.

దేవా! నీవు ప్రపంచమును రక్షించువాడవు. రాక్షసులను సంహరించు వాడవు. రాక్షసులకు శత్రువైన వాడవు. శ్రీవత్సమను మచ్చ వక్షః స్థలమున గల వాడవు. శార్ఙ్గపాణి! నీకు నమస్కారము.

పద్మము చేతి యందు గలిగి, పద్మములోపల నుండు రంగు వంటి రంగు గలిగి, దివ్యాభరణములతో ప్రకాశించుచున్న శరీరము గలిగి, దివ్యవేషము గలిగి యున్న శ్రీదేవితో, మోదుగు వలె నల్లని శరీరము గలిగి,

కలువ పుష్పమును చేత ధరించి యున్న భూదేవితో ఇరుప్రక్కల ఆశ్రయింపబడియున్న శార్‌ఙ్గపాణివి! నీకు నమస్కారము.

చరాచర ప్రాణులన్నియు నీభయంకర రూపమును చూచి భయపడి ఇటునటు సంచరించుచు ఒక చోటు నిలువ జాలక యున్నవి. అట్టి భయంకర రూపము గల నీకు నమస్కారము.

యుగాంత కాలమున కోటి అగ్నిహోత్రముల వంటి కాంతులతో నిండియున్న లోకములు గలవాడా! రత్నములు పొదుగబడిన భుజకీర్తులచే అలంకరింపబడిన భుజములు గలవాడా! వేయి భుజములు గలవాడా! నీకు నమస్కారము.

దేవతలు, లోక పాలురు, సర్వ ప్రాణులు విమాన మందున్న భయంకర నేత్రుడవగు నీకు నమస్కరించుచున్నారు. దేవతలకు ప్రభువా! జగన్నాథుడా! అనుగ్రహింపుము.

సర్వ ప్రాణులకు నిలయమైన వాడా! నాతపః ప్రభావము చేత, నీ అనుగ్రహము చేత నీ శరీరమున – విశ్వరూపమున – వచ్చుచు పోవుచున్న చరాచర ప్రాణులను చూచుచున్నాను.

అనేక రత్న ఖచిత భూషణముల కాంతులచే సమస్త లోకములను ప్రకాశింప జేయువాడా! మెరపులచే సుందరమైన నీల మేఘము వంటి కాంతి గల దేవేశా! అనుగ్రహింపుము. జగన్నివాసా! అనుగ్రహింపుము.

దేవా! మిక్కిలి కాంతి గలిగి ప్రళయ కాలమందలి సూర్యాగ్నుల వలె ప్రకాశించుచు, కోరలచే మిక్కిలి భయంకరములై పెద్దగా గర్జించుచున్న నీ ముఖములను చూచి భయపడుచున్నాను. భగవంతుడా! నన్ననుగ్రహింపుము.

నీ విశ్వరూపమున (శరీరమున) బ్రహ్మ, రుద్రాది దేవతలను, యక్ష గంధర్వులను, మహా సర్పములను చూచుచున్నాను. జగన్నివాసా! నన్ననుగ్రహింపుము.



ప్రభో! నాకు దిక్కులు తెలియకున్నవి. సుఖము లేకున్నది. నా అవయవములు శిథిలమగుచున్నవి. దేవాది దేవా! అనుగ్రహింపుము. భక్తుల యందు దయగలవాడా! విష్ణుదేవా! పరబ్రహ్మస్వరూపా! ప్రసన్నుడవు కమ్ము. నన్ను అనుగ్రహింపుము.

**ఫలశ్రుతి :-** వాయువు చేసిన ఈ భగవంతుని విశ్వరూప వర్ణన స్తోత్రమును నిత్యము పఠించు మనుష్యుడు ఇహపరలోక సుఖములను విష్ణుదేవుని అనుగ్రహము వలన తప్పక పొందును. నిశ్చలమైన మనస్సుతో మూడు సంధ్యాకాలములందు (ఉదయము, మధ్యాహ్నము, సాయంత్రము) భక్తితో ఆరునెలలు ఈ వాయు కృత విష్ణు స్తుతిని పఠించు భక్తుడు విష్ణు సాన్నిధ్యమును పొందును. దేవతలకు కూడ పొంద నశక్యమగు మనోభీష్టములు శ్రీనివాసుని అనుగ్రహమున సిద్ధించును.

దీనికి **వాయు గీత** అను నామాంతరం గలదు.

* * *

## ౨౨. బ్రహ్మ కృత శ్రీమన్నారాయణ స్తుతి ః

శ్లో॥ నమామి త్వాం జగన్నాథ సహస్రవదనేక్షణ
జ్వలత్ కిరీట సాహస్రధారిణం పురుషోత్తమమమ్ ॥ 1

రుచిరై ర్బహుభిః దివ్యైః బాహుభిః పరిఘోపమైః
సంయుక్తం త్వాం నమామ్యాద్యం విశ్వేశం విశ్వతో ముఖమ్ ॥ 2

అణీయసా మశేషాణాం అణీయాంసం సనాతనం
భూతాదీనాం సమస్తానాం గరిష్ఠంచ గరీయసామ్ ॥ 3

నారాయణం త్వాం వరదం నమామి పరమేశ్వరం
యోగిభిః గమ్యమానం త్వాం జనోలోక గతం విభుమ్ ॥ 4

పరం పురాణం పురుషం నమామి సురనాయకం
ప్రసీదతు భవాన్ విష్ణో! రహితః ప్రాకృతైర్గుణైః ॥ 5

శుద్ధః పుమాన్ సమస్తేభ్యో భూతేభ్యః సర్వసంభవః
సాక్షీభూతః సమస్తస్య జగతోఽస్య జగత్పతే! ॥ 6

నమామి త్వా మహం నిత్యం వ్యాలోలాయత లోచనం
యః ప్రోచ్యతే విశుద్ధో హి సర్వేశ ఇతి కేశవ ॥ 7

తం త్వాం నమామ్య శేషాణాం ఆత్మానం సర్వదేహినాం
సమస్త కారణానాం త్వం కారణం ప్రభు మవ్యయమ్ ॥ 8

బ్రహ్మవిత్ యోగినాం చాపి ప్రజానాంచ ప్రజాపతిః
యం న జానంతి మునయో నా పి దేవా నదానవాః ॥ 9
నాహం న శంభు ర్విష్ణ్వాఖ్యం తత్పదం పరమం భవాన్
ఇంద్రాద్యాః శతశోయస్య దేవాః త్రిభువనేశ్వరాః ॥ 10
ద్రష్టు కామా న జానంతి రూప మవ్యక్త రూపిణః
తదహం విమలం దేవ శాశ్వతం పద మవ్యయమ్ ॥ 11



నస్తోతు మీశో న చ దేవ వక్తుం
గుణాం స్తవేశా చ్యుత లోకనాథ !
ప్రసీద వేదాధిపతే సమస్తాన్
ఆలోకయాస్మాన్ విమలైః సునేత్రైః ॥ 12

- వామన పురాణం, 35-38-49 శ్లో॥

* * *

**సందర్భము :-** అగస్త్య, శంఖాదుల తపస్సుకు మెచ్చి వేంకటాద్రిపై శ్రీమన్నారాయణుడు అవతరించినాడు. ఆ సందర్భమున భగవంతుని సేవించుటకై బ్రహ్మ, రుద్ర, ఇంద్రాది దేవతలు, మహర్షులు, యోగులు, సిద్ధులు వేంకటాద్రికి వచ్చి భగవంతుని దర్శించి, స్తుతించినారు. మొట్టమొదట బ్రహ్మ శ్రీమన్నారాయణుని ఇట్లు స్తుతించినారు :-

జగన్నాథా! వేయి ముఖములు, నేత్రములు గలవాడా! ప్రకాశించుచున్న వేయి కిరీటములు ధరించినవాడా పురుషోత్తమా! నమస్కారము.

సుందరములై, దివ్యములై పరిమలవలె నున్న భుజములు గలిగియున్నవాడా! ప్రపంచమునకు అధిపతీ! విశ్వవ్యాప్తమై యున్నవాడా! నీకు నమస్కారము.

మిక్కిలి సూక్ష్మమైన అణువులలో అనాది యగు పరమాణువుగా ఉన్నవాడా! పెద్ద ప్రాణులలో వాటి కంటె గొప్ప శరీరము గలవాడా!

వరముల నొసంగు వాడా! నారాయణుడా! పరమేశ్వరుడా! నీకు నమస్కారము. యోగీంద్రులచే సేవింపబడువాడా! జనలోక నివాసియైన సర్వపోషకుడా! నీకు నమస్కారము.

పరాత్పరుడవు, పురాణ పురుషుడవు, దేవతలకు అధిపతివి యగు నీకు నమస్కారము. ప్రాకృతమైన సత్త్వ రజస్తమో గుణములు లేని విష్ణు దేవా! నన్ను అనుగ్రహింపుము.

సర్వప్రాణులకు పవిత్రత గల్గించు వాడా! సర్వ ప్రాణులచే అంగీకరింపబడిన వాడా! తోచిన తావున పుట్టువాడా! ప్రపంచ మందలి ప్రాణులు చేయు కార్యములన్నింటికి సాక్షిగా నుండువాడా! జగత్తునకు అధిపతీ! నీకు నమస్కారము.

చలించుచున్న విశాల నేత్రములు కలవాడా! సర్వ శాస్త్రములచే పవిత్రుడవని కీర్తింపబడువాడా! సర్వేశ్వరుడా! కేశి యను రాక్షసుని సంహరించిన వాడా! నీకు నమస్కారము.

సకల ప్రాణులకు అంతరాత్మయైన వాడా! సర్వకారణములకు కారణ మైనవాడా! సర్వలోకములకు అధినాథుడా! నాశరహితుడా! నీకు నమస్కారము.

బ్రహ్మ జ్ఞానము గలవాడా! యోగులకు, ప్రజలకు రక్షకుడా! నీకు నమస్కారము. నిన్ను మునీంద్రులు, దేవతలు, రాక్షసులు తెలియజాలరు.

నేను గాని (బ్రహ్మ) శివుడు గాని నీ నిజస్వరూపమును తెలియ జాలము. నీవే విష్ణువని పిలువబడు పరమపదస్థానము. ముల్లోకాధిపతులగు ఇంద్రాది దేవతలు నీ రూపమును తెలియజాలరు.

ఆ దేవతలు నీ రూపమును చూడగోరినను నీరూపమును చూడజాలకున్నారు. నీ రూపము తెలియజాలనిది. పరిశుద్ధమైన శాశ్వతమైన నీ పరమపద స్థానమును నేనైనను స్తుతింపజాలను.

అచ్యుతా! సర్వేశ్వరా! నీ గుణములను నేను వర్ణింపజాలను. వేదములకు అధిపతీ! అనుగ్రహింపుము. వేదవేద్యా! మమ్మందరిని నీ కరుణా కటాక్షములతో కరుణింపుము. మాయెడ ప్రసన్నుడవగుము. మమ్ము అనుగ్రహింపుము

* * *

## 23. శివ కృత శ్రీమన్నారాయణ స్తుతి :

శ్లో॥ పరా వరేశం పురుషం దుష్ట దైత్యేంద్ర ఘాతినం
జగత్పాలన కర్తారం జగదుత్పత్తి కారణమ్ ॥ 1

ప్రజాపతీనాం సర్వేషాం స్రష్టార మమ లేక్షణం
భక్తార్తి హాని దాతారం భక్తానాం ప్రియకామదమ్ ॥ 2

త్వాం నమామి హరే! దివ్యం పరబ్రహ్మ స్వరూపిణం
ప్రధాన పుంసో రజయోః జగత్కారణ భూతయోః ॥ 3

నిత్యయో ర్వ్యాపినో శ్చాపి ప్రభుం త్వాం కారణం పరం
తం త్వాం నమామి భూతేశం భూతానా మపి కారణమ్ ॥ 4

సూరయో యచ్చ పశ్యంతి పరమం ధామ శాశ్వతం
తత్త్వ మేత త్పరం ధామ పరం బ్రహ్మ సనాతనమ్ ॥ 5

తం త్వాం నమామి గోవిందం సహస్రాదిత్య సన్నిభం
మునయస్త్వాం సమభ్యర్చ్య బహువర్ష శతాని వై ॥ 6

త్వత్ప్రసాదాచ్చ దేవేశ త్వయ్యేవ లయ మాగతాః
పురందరోఽపి దేవేశ త్వామేవ పురుషోత్తమ ॥ 7

శ్లో॥ అశ్వమేధ శతై రిష్ట్వా దేవేంద్రత్వ మవాప్త వాన్
బ్రహ్మాఽశ్వమేధ సాహస్రైః త్వామిష్ట్వా జగదీశ్వరమ్ ॥ 8

ప్రాప ర్బహ్మపదం దివ్యం దుఃఖశోక వివర్జితం
అహమారాధ్య దేవ! త్వాం సర్వమేధే మహాక్రతా ॥ 9

ప్రాప్తవాన్ దేవదేవత్వం దుర్లభం సర్వదైవతైః
త్వమేవేశ జగద్ధాతా త్వమేవ జగతో గతిః ॥ 10

స్రష్టా త్వమేవ జగతః సంహర్తా చ త్వమేవ హి
తం త్వాం నమామి లోకార్తి మోహహాని ప్రదాయినమ్ ॥ 11

**ప్రసీదేశ! మహామాయ! సహస్ర వదనేక్షణ**
**సర్వలోకపతే నాథ సర్వలోక పరాయణ ॥ 12**

**విష్ణో! తవైతద్బహు బాహు శాఖం**
**తమాల వర్ణం బహువక్త్ర నేత్రం ।**
**జ్వలత్కిరీటైః బహురత్నవద్భిః**
**జాజ్వల్యమానం ప్రణమామి రూపమ్ ॥ 13**

**– వామన పురాణం, 35-57-63 శ్లో॥**

* * *

**సందర్భము :–** వేంకటాద్రిపై అవతరించిన శ్రీమన్నారాయణుని, బ్రహ్మ స్తుతించిన పిమ్మట శివుడు ఇట్లు స్తుతించినాడు :–

శ్రేష్ఠులగు బ్రహ్మాది దేవతలకు, నికృష్టులగు మానవులకు ప్రభువైన వాడా! పురాణ పురుషా! దుర్మార్గులగు రాక్షసులను సంహరించిన వాడా! ఈ సమస్త జగత్తును పరిపాలించు వాడా! ఈ జగత్తును సృష్టించిన వాడా!

నవ బ్రహ్మలను సృష్టించిన వాడా! శాంతమగు చూపులు గలవాడా! భక్తుల ఆపదలను పోగొట్టు వాడా! భక్తులకు అభీష్టముల నొసంగు వాడా!

శ్రీహరీ! నీకు నమస్కారము. పరబ్రహ్మ స్వరూపుడా! పుట్టుక లేని ప్రధాన పురుషులకు, జగత్ సృష్టి, సంహారములకు కారణమైన వాడా! నమస్కారము.

నిత్యమైన వాడా! అంతటా వ్యాపించి యుండు బ్రహ్మ రుద్రులకు కూడ ప్రభువైన వాడా! సకల ప్రాణులకు అధిపతియైన వాడా! ప్రధానమైన కారణ భూతుడవు, ప్రాణుల సృష్టికి కారణమైనవాడవు అగు నీకు నమస్కారము.

నిత్యసూరులు ఏ శాశ్వతమగు పరమపద స్థానమును చూచుచున్నారో ఆ ఉత్కృష్టమగు పరమపద స్థానము సనాతనుడవు, పరబ్రహ్మవు నీవే కదా!



గోవిందా! భూమిని ఉద్ధరించినవాడా! నీకు నమస్కారము. వేయి మంది సూర్యులతో సమానమైన తేజస్సు గల వాడవగు నీకు నమస్కారము. మునీంద్రులు అనేక వందల సంవత్సరములు నిన్ను ఆరాధించి, నీ అనుగ్రహమును పొంది నీయందు లీనమగుచున్నారు. (సాయుజ్యము పొందుచున్నారు.) ఇంద్రుడు పురుషోత్తముడవగు నిన్ను నూరు అశ్వమేధయాగములచే పూజించి, ఇంద్రత్వ పదివిని పొంది దేవతలకు అధిపతి అయినాడు.

బ్రహ్మ వేయి అశ్వమేధయాగములు చేసి నిన్ను ఆరాధించి నీ అనుగ్రహమున శారీరక దుఃఖము, మానసిక దుఃఖము లేని దివ్యమగు బ్రహ్మ పదమును పొందినాడు. దేవా! శ్రీమన్నారాయణా! నేను సర్వ మేధ యాగముచే నిన్ను ఆరాధించి, నీ అనుగ్రహమున దేవతలకు దుర్లభమైన దేవాధిపత్యమును పొందితిని. నీవే జగదాధారుడవు. నీవే జగత్తుకు ఉపాయము, ఫలము అయినవాడవు.

ఈ జగత్తును సృజించువాడవు నీవే! సంహరించు వాడవు నీవే! దుఃఖమును, వ్యాధిని, మోహమును, పోగొట్టు వాడా! నీకు నమస్కారము.

మహామాయయే స్వరూపముగా గలవాడా! వేయి ముఖములు, వేయినేత్రములు గలవాడా! నీవు సర్వలోకములకు అధిపతివి. సకలలోక సంరక్షకా! నీకు నమస్కారము.

ఓమహావిష్ణు దేవా! చీకటి వృక్షముల (తమాల వృక్షము) రంగును పోలిన శరీర వర్ణము గలిగి, అనేక బాహువులు, అనేక ముఖములు, అనేక నేత్రములు గలిగి, నానావిధములైన రత్నములచే కూర్చబడిన ఉజ్జ్వలముగా ప్రకాశించుచున్న కిరీటములు ధరించి జాజ్వల్యమానముగా ప్రకాశించుచున్న నీ తేజోరూపమునకు నమస్కారము.

* * *

## 24. మహర్షి కృత శ్రీమన్నారాయణ స్తుతి ః

శ్లో॥ నమః కృష్ణాయ హరయే పరస్మై బ్రహ్మ రూపిణే
నమో భగవతే తస్మై విష్ణవే పరమాత్మనే ॥ 1

సర్వ భూత శరణ్యాయ సర్వ జ్ఞాయ నమోనమః
వాసుదేవాయ భక్తానాం సర్వకామ ప్రదాయినే ॥ 2

నమః పంకజ నేత్రాయ జగద్ధాత్రేఽచ్యుతాయ చ
హృషీకేశాయ సర్వాయ నమః కమలమాలినే ॥ 3

అనంత నాగ పర్యంకే సహస్రఫణశోభితే
దీప్యమానేఽమలే దివ్యే సహస్రార్కసమప్రభే ॥ 4

యోగనిద్రా ముపేతాయ తస్మై భగవతే నమః
యద్రూపం న చ పశ్యంతి సూరయో న చ యోగినః ॥ 5

తం నతాః స్మ జగన్నాథం క్షీరోదార్ణవ శాయినం
త్వామే వార్తాః ప్రపన్నాః స్మ శరణ్యం నయ మీశ్వరమ్ ॥ 6

అస్మాన్ పాహి శరణ్యేశ! ప్రణతార్తి హరా వ్యయ!
తద్రూప మేతత్ గోవింద! సహస్రార్క సమద్యుతే ॥ 7

జాజ్వల్య మానం తేజోభిః నేక్షితుం శక్నుమో వయం

కురు ప్రసాద మస్మాకం ప్రసన్న వదనేక్షణ ।
త్వమేవ గతి రస్మాకం సర్వేషా మేవ కేశవ ॥ 8

నతాః స్మ దివ్యం పురుషం పురాణం
త్వామేవ సర్వేశ్వర మీశ్వరాణాం ।



యుగాంత కాలాగ్ని సమప్రతాపం
ప్రదీప్త వక్త్రేక్షణ మప్రమేయమ్ ॥ 9

– వామన పురాణం, 35-65-73 శ్లో॥

* * *

**సందర్భము :–** వేంకటాద్రిపై అవతరించిన శ్రీమన్నారాయణుని బ్రహ్మ రుద్రులు స్తుతించిన పిమ్మట మహర్షులు ఇట్లు స్తుతించినారు.

శ్రీకృష్ణా! శ్రీహరీ! నమస్కారము. పరబ్రహ్మ స్వరూపా! షడ్గుణ పూర్ణుడా! పరమాత్మా! విష్ణుదేవా! విశ్వవ్యాపీ! నీకు నమస్కారము.

సర్వప్రాణులను రక్షించువాడా! ఆశ్రయింప దగిన వాడా! సమస్తము తెలిసినవాడా! వసుదేవుని పుత్రుడా! భక్తులకు అభీష్టముల నొసంగువాడా! నమస్కారము.

పద్మపత్రముల వంటి నేత్రములు గలవాడా! జగదాధారా! అచ్యుతా! నాశరహితా! ఇంద్రియములను నియమించువాడా! విశ్వమంతటా వ్యాపించువాడా! పద్మముల మాలలను ధరించిన దేవా! నీకు నమస్కారము.

వేయి పడగలచే శోభిల్లుతున్న ఆదిశేషుని పాన్పుగా చేసుకొని వేయి మంది సూర్యుల కాంతితో సమానమగు కాంతి తో ప్రకాశిస్తూ యోగనిద్రను జెందియున్న జ్ఞాన, శక్త్యాది కల్యాణ గుణములు గలవానికి నమస్కారము.

నిత్యసూరులుగానీ, యోగులుకానీ యే దివ్యరూపమును చూడలేక పోతున్నారో అట్టి దివ్యరూపముతో పాలసముద్రమున శేష పాన్పుపై పవ్వళించి యున్న జగన్నాథునకు నమస్కారము. నాకు శరణు ప్రసాదించ దగిన వాడవు నీవే.

సర్వలోక నియంతవగు నిన్ను దుఃఖపీడితులమై మేము శరణు జొచ్చు చున్నాము. శరణుపొందదగిన దేవతలకు ప్రభువైనవాడా! నమస్కరించినవారి ఆపదలను పోగొట్టువాడా! వేయి సూర్యుల కాంతితో సమానమైన తేజస్సు గల దేవా! గోవిందా! మమ్ము రక్షింపుము.

జాజ్వల్యమానముగ, దేదీప్యమానముగా వెలుగొందుచున్న నీ దివ్యమైన తేజోవంతమైన రూపమును మేము చూడజాలకున్నాము. మమ్ము అనుగ్రహింపుము. మందస్మిత ముఖ శోభితుడా! కరుణారస పూరిత నేత్రా! మాకు నీవే దిక్కు. నీవే శరణ్యుడవు. కేశవా! అనుగ్రహింపుము.

దేవాధిపతివి, ప్రళయకాలమందలి అగ్ని హోత్రునితో సమానమైన ప్రతాపము గలవాడవు. ప్రజ్వలించుచున్న ముఖము, నేత్రములు గలిగిన వాడవు. వేదములచే ఎరుంగ శక్యముగాని స్వరూపము గలవాడవు. పురాణపురుషుడవు అగు నీకు నమస్కారము.

* * *

## 25. సప్తర్ష్యాది కృత శ్రీమన్నారాయణ స్తుతి ః

శ్లో॥ నమో నమోస్తు విశ్వాత్మన్ త్వం బ్రహ్మ త్వం పినాక ధృత్
చంద్రేంద్రార్కాశ్విమరుతః త్వమేవ జగతః పతే ॥ 1

సహస్రాదిత్య సంకాశ చక్రహస్తాయతే నమః
శంఖ హస్తాయ తే నిత్యం నమో విష్ణో! మహాత్మనే ॥ 2

నమః కిరీటినే నిత్యం నమః కౌస్తుభ ధారిణే
నీలమేఘ ప్రతీకాశ వపుషే బ్రహ్మణే నమః ॥ 3

అసిరత్న గదాచాప శక్తి తోమర పాణయే
ప్రదీప్తాయుధ జాలాయ ప్రదీప్త వపుషే నమః ॥ 4

యజ్ఞేశాయ నమస్తుభ్యం జ్వలత్కుండల ధారిణే
నమోస్తు పద్మనాభాయ నమస్తే విశ్వ యోనయే ॥ 5

పరావరాణాం పతయే కరాల వపుషేనమః
కాలనేమి హిరణ్యాక్ష హిరణ్యాది విఘాతినే ॥ 6

ఉగ్ర రూపాయ తే నిత్యం నృసింహాయాప్యనాదయే
నమోఽస్తు పద్మనాభాయ నమోఽస్తు వరదాయ చ
భూయోభూయో నమో నిత్యం వ్యాపినే శార్ఙ్గ పాణయే ॥ 7

నతాః స్మ చైతత్తవ విశ్వరూపం
సర్వాయుధో పేత మపాస్త దోషం ।
విద్మో న చాద్యం పరమం తవాద్య
రూపం పరం వేదన చాబ్జయోనిః ॥ 8

– వామన పురాణం, 35-76-83శ్లో

* * *

**సందర్భము :-** వేంకటాద్రిపై శ్రీమన్నారాయణుడు అవతరించినప్పుడు సప్తర్షులు భగవంతుని ఇట్లు స్తుతించినారు.

దేవా! సకల జగత్తునకు అంతర్యామివి నీవే! సృష్టికర్త యగు బ్రహ్మవు నీవే! సంహార కర్తయగు రుద్రుడవు నీవే! చంద్ర, ఇంద్ర, సూర్య, అశ్వినీదేవతలకు, వాయువునకు అంతర్యామిగ నున్నవాడవు నీవే! జగన్నాథా! నమస్కారము.

వేయిమంది సూర్యులను పోలిన చక్రము (సుదర్శన చక్రము) చేతి యందు ధరించిన దేవా! నీకు నమస్కారము. ఎల్లప్పుడు ఎడమ చేతియందు పాంచజన్యమను శంఖమును ధరించిన వాడా! మహాత్మా! నీకు నమస్కారము.

ఎల్లప్పుడు కిరీటమును ధరించిన వాడవు. కౌస్తుభ మణిని ధరించిన వాడవు. నల్లని మేఘము వంటి శరీర వర్ణము గలవాడవు. పరబ్రహ్మవగు నీకు నమస్కారము.

శ్రేష్ఠమగు ఖడ్గము (నందకము), గద (కౌమోదకి), ధనుస్సు (శార్ఙ్గము) శక్తి, తోమరము అను దేదీప్యమానములగు ఆయుధములను చేతుల యందు ధరించిన వాడా! జాజ్వల్యమానమగు శరీరము గలవాడా! నీకు నమస్కారము.

దేవా! యజ్ఞ రూపుడవైన నీకు నమస్కారము. ప్రకాశించుచున్న మకర కుండలములను ధరించినవాడా! పద్మము నాభియందు గలవాడా! విశ్వరూపుడవగు నీకు నమస్కారము.

ఉత్కృష్ట, నికృష్ట ప్రాణులకు అధిపతివి. శత్రు భయంకరమగు శరీరము గలవాడవు. కాలనేమి, హిరణ్యాక్ష, హిరణ్యకశిపులను రాక్షసులను సంహరించిన వాడవు.



భయంకర రూపుడవు. నరసింహ రూపుడవు. పుట్టుక లేని వాడవు. నాభి యందు పద్మము గలవాడవు. భక్తులకు ఆశ్రితులకు వరములనొసంగు వాడవు. శార్ఙ్గమును ధరించిన వాడవు. విశ్వవ్యాపివి అగు నీకు అనేక నమస్కారములు.

దేవా! వివిధములైన ఆయుధములను ధరించినది, దోషరహితమైనది యగు నీ విశ్వరూపమునకు నమస్కరించుచున్నాము. గొప్పది యగు నీ అనాది రూపమును పద్మ సంభవుడైన చతుర్ముఖ బ్రహ్మయు నెరుంగ జాలదు.

* * *

# 26. సనకాదియోగి కృత శ్రీమన్నారాయణ స్తుతిః

శ్లో॥ జయ యజ్ఞపతే దేవ! జయనాథ! జయాక్షర!
జయ శంఖధరా చింత్య! జయచక్రధరావ్యయ ॥ 1

విభో జయ విశాలాక్ష పరమాత్మన్ జయాచ్యుత
జయ దంష్ట్రాగ్ర విన్యస్త మహీపద్మ! జయేశ్వర ॥ 2

జయ సర్వద సర్వేశ జయ సర్వహృది స్థిత
పద్మనాభ జయాజయ్య జయపూరుష మానద ॥ 3

మాయయా తవ మోహిన్యా దేవాశ్చాపి విమోహితాః
అనేకరత్న సంఛన్న సువర్ణ మకుటాయ తే ॥ 4

నతాః స్మోఽచింత్య రూపాయ యోగి ధ్యేయా తే నమః
నతాః స్మోఽత్యంత శుద్ధాయ సర్వజ్ఞాయాది వేధసే ॥ 5

పరబ్రహ్మ స్వరూపాయ నతాః స్మో వరదాయినే
అవ్యక్తాయా ప్రమేయాయ శ్రీధరాయ సువర్చసే ॥ 6

శ్రియః కాంతాయ దాంతాయ భక్తానాం ముక్తి దాయినే
శక్రాది లోక పాలానాం పాలయిత్రే నమోస్తుతే
పీతాంబరాయ తే నిత్యం నతాః స్మ పురుషోత్తమ ॥ 7

వ్యాప్తం త్వయానాథ! తమః సుదీప్తం
విశ్వాత్మనాఽశేష నివాసినా విభోః ।
త్వామద్య సర్వే వయమీశితారం
నతాః స్మ పద్మాభ విలోల లోచనమ్ ॥ 8

తన్నాస్తి కించిత్ రహితం త్వయా హరే
సమస్త లేకోష్వపి జాతు యత్స్యాత్ ।
వందామహే త్వాం విమలార్క వర్ణం
కిరీట హారోజ్జ్వలితం శుభోరుకమ్ ॥ 9

ఏతత్పరం రూప మపేత జన్మ జరాది
దోషం విమలం విశోకమ్ ।
అదృష్ట పూర్వం మనుజామరాద్యైః నతాః
స్మ విద్యుజ్జ్వలితోరు శోభమ్ ॥ 10

– వామన పురాణం, 35-85-94 శ్లో॥

* * *

**సందర్భము :-** సనకాది యోగీంద్రులు వేంకటాద్రిపై అవతరించిన శ్రీమన్నారాయణుని దర్శించి, ఇట్లు స్తుతించిరి :-

దేవా! యజ్ఞ స్వరూపా! జయము. జగన్నాధా! నాశ రహితా! పాంచజన్యమను శంఖమును ధరించిన వాడా! ఊహింప నలవి కాని వాడా! సుదర్శనమను చక్రమును ధరించిన వాడా! జయము జయము.

పద్మపత్ర నేత్రా! పరమాత్మా! అచ్యుతా! శ్వేతవరాహ రూపమును ధరించి, భూదేవిని పాతాళము నుండి ఉద్ధరించి కోరమొనయందు భూదేవిని ధరించిన వాడా! సర్వోత్కృష్టుడవై ప్రకాశింపుము.

భక్తులకు సకలాభీష్టముల నొసంగువాడా! సమస్తమును నియమించువాడా! సకల ప్రాణుల హృదయాంతరములందు నివసించువాడా! పద్మనాభుడా! ఎవరిచే గాని జయింపబడనివాడా! నీ భక్తులకు పూజ్యత నొసంగువాడా! జయము.

అందరిని మోహింపజేయు నీ మాయచే దేవతలు కూడ మోహాక్రాంతులగుచున్నారు. అనేక రత్న ఘటితమగు స్వర్ణ కిరీటము గలవాడా!

ఎవ్వరిచే గాని తెలియబడ జాలని రూపము గలవాడా! యోగులచే ధ్యానింపబడువాడా! మిక్కిలి పరిశుద్ధమైన వాడా! సకలము నెరింగిన వాడా! ఆదిబ్రహ్మ! నీకు జయము గలుగుగాక!

పరబ్రహ్మ స్వరూపుడవు. వరప్రదాతవు వేదములచే గాని, ఇతరములచే గాని తెలియబడనివాడవు. లక్ష్మీదేవిని వక్షః స్థలమున ధరించినవాడవు. మంచి తేజస్సు గలవాడవు అగు నీకు నమస్కారము.

లక్ష్మీనాథుడా! ఇంద్రియములను నిగ్రహించినవాడా! భక్తులకు మోక్షము నొసంగువాడా! ఇంద్రాది లోకపాలురను రక్షించువాడా! పీతాంబరమును ధరించినవాడా! పురుషోత్తమా! నీకు నమస్కారము.

విశ్వరూపుడవు. సకలలోక నివాసివి. విశ్వాత్ముడవు. తమః శబ్దవాచ్యమగు మూలప్రకృతి అంతర్యామివగు నీచే సర్వత్ర వ్యాపింపచేయబడినది. సర్వనియామకుడవు. పద్మము వంటి కాంతి గలిగి చలించుచున్న నేత్రములు గలవాడవగు నీకు మేము నమస్కరించుచున్నాము.

ఓ శ్రీహరీ! లోకములో ఒకప్పుడైనను నీవు అంతర్యామిగా లేని వస్తువేదియు లేదు. స్వచ్ఛమగు సూర్యుని వంటి కాంతి గలిగిన కిరీటమును, హారములను ధరించుటచే దేదీప్యమానముగా ప్రకాశించుచున్నవాడా! సుందరమైన తొడలు గలవాడా! నీకు నమస్కరించుచున్నాము.

పుట్టుక, ముసలి తనము మున్నగు దోషములు లేనట్టి, నిర్మలము, దుఃఖ రహితము, దేవ మనుష్యాదులచే మున్నెన్నడు చూడబడనిది, మెరపువలె మెరయుచున్న గొప్ప తేజస్సుగల నీ విశ్వరూపమునకు నమస్కారము.

* * *

## 27. ఇంద్రాది దిక్పాలకృత శ్రీమన్నారాయణ స్తుతి ః

శ్లో॥ నమోస్తు విశ్వరూపాయ పీతాంబరధరాయతే
నమస్తేఽస్తు జగద్ధాత్రే శార్ఙ్గచాపాసి ధారిణే ॥ 1

మధుహంత్రే నమో నిత్యం నమః కైటభఘాతినే
కాలాగ్ని సమ చక్రేణ నిహంత్రే సురవైరిణాం ॥ 2

సర్వ కల్యాణ భూతాయ వరదాయ వరార్థినాం
నమో నిత్య మదృశ్యాయ దృశ్యరూపాయ తే నమః ॥ 3

పరస్మై బ్రహ్మణే తుభ్యం నమో యజ్ఞస్వరూపిణే
నమో భవ్యాయ తే నిత్యం శ్రీవత్సాంకిత వక్షసే ॥ 4

భయదాయ నమోనిత్యం దైత్యేంద్రాణాం బలీయసాం
భోగదాయ నమో నిత్యం అస్మాకం స్వర్గదాయినామ్ ॥ 5

వరేణ్యాయ నమో నిత్యం అచలాయాఽవ్యయాయ చ
శరణ్యాయ నమో నిత్యం నమః క్షీరోదశాయినే ॥ 6

యోగాత్మనే నమోనిత్యం నమో దామోదరాయ చ
క్షయ వృద్ధి విహీనాయ నిర్గుణాయ నమో నమః ॥ 7

యత్త త్పరమనిర్దేశ్యం అచింత్య మజ మక్షరం
అవ్యక్త మచరం నిత్యం అవ్యయం ధామ శాశ్వతమ్ ॥ 8

అరూప మమలం బ్రహ్మ సర్వేశ మచలం విభుం
యద్బ్రహ్మ తత్పరం ధామ భవానేవ న చాపరః ॥ 9

తన్న విద్మః పరం రూపం తవ యత్తు పురాతనం
ఏతచ్చాపి న జానీమో యదేతద్దర్శితం త్వయా ॥ 10

ప్రసీద విశ్వేశ్వర విశ్వతో ముఖ
ప్రసీద విశ్వక్షయ పాలనేశ
ప్రసీద విశ్వాలయ విశ్వమూర్తే
విశ్వస్యయోనే భగవతే ప్రసీద ॥ 11

– వామన పురాణం, 35–97–107 శ్లో॥

* * *

**సందర్భము :–** ఇంద్రాది దిక్పాలురు వేంకటాద్రిపై అవతరించిన శ్రీమన్నారాయణుని దర్శించి, ఇట్లు స్తుతించినారు:–

దేవా! విశ్వరూపుడవు, పీతాంబరధారివి, జగదాధారుడవు, శార్ఙ్గమను ధనుస్సును, నందక ఖడ్గమును ధరించినవాడవు అగు నీకు నమస్కారము.

మధువను రాక్షసుని సంహరించినవాడా! కైటభుడను రాక్షసుని సంహరించినవాడా! దేవతలకు శత్రువులగు రాక్షసులను ప్రళయకాలాగ్నితో సమానమైన సుదర్శన చక్రముచే సంహరించినవాడా! నీకు నమస్కారము.

సమస్త కల్యాణ నిధి, వరముల నపేక్షించు వారికి వరముల నొసంగు వాడు, యోగీంద్రులకైన కానరానివాడు, భక్తిచే మాత్రమే దర్శనమొసంగు వాడు, పరబ్రహ్మ స్వరూపుడు యజ్ఞ స్వరూపుడు, సర్వదా శుభకరుడు, శ్రీవత్సమను మచ్చ వక్షఃస్థలమున గలవాడు అగు నీకు నమస్కారము.

మాకందరికి స్వర్గము నొసంగువాడు, పరాక్రమ వంతులగు, బలవంతులగు రాక్షసులకు భయంకరుడు, నిత్యము శుభముల నొసంగువాడు, పాలసముద్రమున పవ్వళించియుండువాడు అగునీకు నమస్కారము.

శ్రేష్ఠమైనవాడు, చలించనివాడు, నాశరహితుడు, శరణు పొందదగిన వాడు అగు నీకు నమస్కారము.



దేవా! యోగ రూపుడవు, దామోదరుడవు, పెరుగుట తరుగుటలు లేనివాడవు, హేయగుణములు లేనివాడవు అగు నీకు నమస్కారము.

ఇట్టిదని చెప్పజాలని సాటి లేని శరీరము గలవాడవు, ఊహింపబడని వాడవు. పుట్టుక లేనివాడవు, నాశరహితుడవు, ముసలితనము లేనివాడవు. అవ్యయయుడవు, శాశ్వతమగు స్థానమైనవాడవు అగు నీకు నమస్కారము.

దేవా! ప్రాకృత రూపము లేనివాడు, నిర్మలుడు, సర్వనియంత, నిశ్చలుడు, సర్వవ్యాపి, పరమపదమను ఉత్కృష్ట స్థానము నీవే వేరొకడు లేడు.

దేవా! నీ ప్రాచీన యథార్థ రూపమును తెలియజాలము. ఇప్పుడు నీవు మాకు ప్రత్యక్ష మొనరించిన రూపమును కూడ తెలియజాలము.

జగన్నాథుడా! విశ్వమును అన్ని ముఖముల జూడగలుగువాడా! సృష్టి, స్థితి, సంహారముల నొనరించు దేవా! విశ్వ వ్యాపీ! జగద్రూపా! జగత్ సృష్టి కారకా! భగవంతుడా! మమ్ము అనుగ్రహింపుము.

* * *

## ౨౮.శ్వేత ద్వీప వాసి సిద్ధ కృత శ్రీమన్నారాయణ స్తుతిః

శ్లో॥ యం విష్ణు మాద్యం పురుషం పురాణం
దేవా నమస్యంతి శుభోరుబాహుం ।
నతాః స్మ తం దేవ మజం సురేశం
విశ్వస్య కర్తార మనాది మూర్తిమ్ ॥ 1

యేనైవ దంష్ట్రాగ్ర సముద్ధృతా ధరా
బిభర్తి విశ్వం ససురాసురేంద్రం ।
నతాఃస్మ తస్మై వరదాయ పుంసే
సర్వాత్మనే శేష విభూతి దాయినే ॥ 2

యేనేద మండం సకలం మహీయసా
వ్యాప్తం త్వయై కేన సురారి ఘాతినా ।
తం త్వాం నతాఃస్మాఽచ్యుత మీడితారో
వయం విభుం లోక విభూతి హేతుమ్ ॥ 3

యేనాంత కాలే జగదే తదాది నా
గ్రస్తం త్వయా హ్యక్షయ శక్తి రూపిణా ।
జ్ఞానైక దృశ్యం పరమార్థ తత్త్వం
తం బాలరూపం ప్రణమామ నిత్యమ్ ॥ 4

యేనాది కాలే విభునా మహీయసా
స్వ నాభి పద్మాంత రుపేత మండలం ।
విసృష్ట మప్పు స్వపతాఽఽత్మ లీలయా
తం త్వాం నతాః స్మామరలోకనాథ ॥ 5

యే నేద మండం బహుశో విభూతం
దురాత్మభిః దైత్యవరైః సుఘోరైః ।
నిహత్య దైత్యాన్ సహసా మహారణే
సంరక్షితం తం ప్రణమామ నిత్యమ్ ॥ 6

జానంతి యన్నైవ పితామహాద్యాః
పరం పదం నైవ వయం చ నాన్యే ।
త్వం తత్పదం వృద్ధి వినాశ హీనం
రక్షస్వ చాస్మాన్ భగవన్ ప్రసీద ॥ 7

– వామన పురాణం, 35–109–115 శ్లో॥

* * *

**సందర్భము :–** వేంకటాద్రిపై అవతరించిన శ్రీమన్నారాయణుని శ్వేత ద్వీప వాసులగు సిద్ధపురుషులు దర్శించి, ఇట్లు స్తుతించినారు :–

విష్ణువు, పురాణ పురుషుడు, ఆది దేవుడూ, అందమైన తొడలు, భుజములు గలవాడు, పుట్టుక లేనివాడు, దేవాధి దేవుడు, సృష్టికర్త, అనాది మూర్తియగు ఏ శ్రీమన్నారాయణుని దేవతలు నమస్కరించుచున్నారో ఆ భగవంతుని మేము సేవించుచున్నాము.

ఏ వరాహరూపియగు విష్ణుదేవుని కోరమొనచే పాతాళము నుండి ఉద్ధరింపబడిన భూదేవి దేవరాక్షస సహితమగు ఈ విశ్వ మంతటిని భరించు చున్నదో, ఎవడు భక్తులకు అభీష్టముల నొసంగు చున్నాడో, ఎవడు సర్వాంతర్యామియై విరాజిల్లుచున్నాడో, ఎవని అనుగ్రహముచే సకల ఐశ్వర్యములు భక్తులకు లభించుచున్నవో ఆ శ్రీమన్నారాయణునికి నమస్కరించుచున్నాము.

రాక్షసులకు సంహారకుడవై ఉత్కృష్టుడవైన నీ యొక్కని చేతనే యీ ప్రపంచమంతయు వ్యాపింపబడి యున్నది. ఈ విశ్వమంతటికి ఐశ్వర్యదాయకుడవై సర్వేశ్వరుడవగు నిన్ను స్తుతించుచున్నాము. నీకు నమస్కరించుచున్నాము.

దేవా! అనంత శక్తి యుతుడవగు నీచే ప్రళయ కాలమున ఈ చరాచర ప్రపంచమంతయు మ్రింగి వేయబడినది. జ్ఞానముచే మాత్రమే తెలియబడు యథార్థస్వరూపుడగు బాలుని రూపమున నున్న శ్రీమన్నారాయణుని నిత్యము నమస్కరించుచున్నాము.

దేవా! సర్వవ్యాపియు, పూజ్యుడవగు నీచే, సృష్టి కాలమున జగద్రక్షణో పాయ చింతనమను నిద్రలో నున్న నీచే నీ నాభికమలమున నున్న బ్రహ్మాండ మంతయు నీటిలో లీలా పరికరమగునట్లు విడువబడినది. అట్టి దేవాది దేవుడవగు నీకు నమస్కరించుచున్నాము.

ఈ ప్రపంచమంతయు దుష్టతలంపుగల, దుర్మార్గులగు రాక్షసులచే అనేక విధములుగా వ్యాపింపబడి యుండగా, ఘోరయుద్ధమున ఆ దుష్ట రాక్షసులను సంహరించి భూమండలమును రక్షించిన జగన్నాథునికి నమస్కరించుచున్నాము.

బ్రహ్మాది దేవతలు, మేము, ఇతరులెవ్వరు గాని, యేపరమ పదమును తెలియ జాలకున్నారో, వృద్ధి పొందుట, నశించి పోవుట యను వికారములు లేని ఆ పరమ పదస్థానమును మాకు అనుగ్రహించి రక్షింపుము అని ప్రార్థించుచున్నాము.

* * *

## ౨౧. వేంకటాద్రి స్తుతి :

**(తిరుమల కొండను ఎక్కునప్పుడు చేయవలసిన ప్రార్థన)**

**శ్లో॥ స్వర్ణాచల! మహాపుణ్య! సర్వదేవ నిషేవిత!**
**బ్రహ్మాదయోఽపి యం దేవాః సేవంతే శ్రద్ధయా సహ**
**తం భవంత మహం పద్భ్యాం ఆక్రమేయం నగోత్తమ ॥ 1**

**క్షమస్వ తదఘం మేఽద్య దయయా పాపచేతసః**
**త్వన్మూర్ధని కృతాఽఽవాసం మాధవం దర్శయస్వ మే ॥ 2**

**– స్కాంద 1 భాగం 9-10-12 శ్లో॥**

**(స్కంద పురాణం, 2-1-19-11-13 శ్లో॥)**

* * *

**శ్లో॥ జయ సర్వగుహావాస! లోకరక్షామణే! హరే!**
**భక్తార్త పాలన పర! ప్రణతార్తిహర! ప్రభో!**
**లక్ష్మీనాథ! జయానంత! రక్షితాశేషభూసుర**
**పునీహి సకలాన్ లోకాన్ పాలయ త్వం కృపాలయ ॥**

**– బ్రహ్మోత్తర ఖండం, 51-36,37 శ్లో॥**

* * *

**సందర్భము :–** విష్ణ్వంశ సంభూతుడు, విష్ణువుకు అపర దేహమైన ఆదిశేషుదు వేంకటాద్రి పర్వతముగా అవతరించుటచే వేంకటాద్రి మహా పవిత్రమైన పర్వతము. వేంకటాద్రి పర్వతమందు శ్రీనివాసుడు అవతరించి, అర్చారూపమున వెలసి యుండుటచే వేంకటాద్రి పర్వత మహిమ వర్ణనా తీతము. అట్టి దివ్య మహిమోపేతమైన వేంకటాద్రిని పాదములతో అధిరోహించునపుడు ఆ పర్వతమును ఇట్లు ప్రార్థించ వలెను :–

నీవు బంగారు పర్వతమవు. గొప్ప పుణ్యము కల్గించు పవిత్రమైన పర్వతమవు. సకల దేవతలచే సేవింపబడుదానవు. బ్రహ్మ మొదలగు దేవతలందరు నిన్ను శ్రద్ధతో పూజించుచుందురు. అట్టి నీపై కాలిడ బోవుచున్నాను. ఆ పాపమును క్షమింపుము. పుణ్యపర్వతమా! పాపాత్ముడనగు నాకు నీ శిఖరమున నివసించియున్న శ్రీనివాసుని దర్శింపజేయుము.

అని భక్తులు, యాత్రికులు వేంకటాద్రి పర్వతమును ప్రార్థించి మెల్లగా నడుచుచు పవిత్రమైన తిరుమల కొండను ఎక్కవలెను.

* * *

సర్వ హృదయ గుహలయందు నివసించు స్వామీ! జయము. లోకములను రక్షించువాడా! జయమగుగాక! శ్రీహరీ! భక్తులను, దుఃఖితులను రక్షించుటలో ఆసక్తి గలవాడా! నమస్కరించినవారి ఆపదలను పోగొట్టు స్వామీ జయము.

శ్రియఃపతీ! అనంతా! బ్రాహ్మణులనందరిని రక్షించినవాడా! లోకములన్నింటిని పవిత్ర మొనరచ్చుము. కరుణానిధీ! మమ్ము పరిపాలింపుము.

* * *

## ౩౦. భద్రమతి కృత శ్రీనివాస స్తుతి ః

శ్లో॥ నమో నమస్తేఽఖిల కారణాయ
నమో నమస్తేఽఖిల పాలకాయ ।
నమో నమస్తేఽమర నాయకాయ
నమో నమో దైత్య విమర్దనాయ ॥ 1

నమో నమో భక్త జన ప్రియాయ
నమోనమః పాపవిదారణాయ ।
నమో నమో దుర్జన నాశకాయ
నమోఽస్తు తస్మై జగదీశ్వరాయ ॥ 2

నమోనమః కారణ వామనాయ
నారాయణాయా మిత విక్రమాయ ।
శ్రీశార్ఙ్గ చక్రాసి గదా ధరాయ
నమోస్తు తస్మై పురుషోత్తమాయ ॥ 3

నమః పయోరాశి నివాసకాయ
నమోఽస్తు లక్ష్మీపతయేఽవ్యయాయ ।
నమోస్తు సూర్యాద్యమిత ప్రభాయ
నమో నమః పుణ్యగతాగతాయ ॥ 4

నమో నమోఽర్కేందు విలోచనాయ
నమోస్తుతే యజ్ఞ ఫల ప్రదాయ ।
నమోఽస్తు యజ్ఞాంగ విరాజితాయ
నమోఽస్తు తే సజ్జన వల్లభాయ ॥ 5

శ్లో॥ నమో నమః కారణ కారణాయ
నమోఽస్తు శబ్దాది వివర్జితాయ ।

**నమోఽస్తు తేఽభీష్ట సుఖప్రదాయ**
**నమో నమో భక్త మనోరమాయ ॥ 6**
**నమో నమస్తేఽఖిల కారణాయ**
**నమోఽస్తుతే మంథర ధారకాయ ।**
**నమోఽస్తుతే యజ్ఞ వరాహ నామ్నే**
**నమో హిరణ్యాక్ష విదార కాయ ॥ 7**
**నమోఽస్తుతే వామన రూప భాజే**
**నమోఽస్తుతే క్షత్ర కులాంత కాయ ।**
**నమోఽస్తు తే రావణ మర్దనాయ**
**నమోఽస్తు తే నంద సుతాగ్రజాయ ॥ 8**

**నమస్తే కమలా కాంత నమస్తే సుఖదాయినే ।**
**శ్రితార్తి నాశినే తుభ్యం భూయో భూయో నమోనమః ॥ 9**

**- స్కాంద 1 భాగం, 10-71-79 శ్లో॥**
**(స్కంద పురాణం, 2-1-20-75-83 శ్లో॥)**

* * *

**శ్లో॥ జయ విష్ణో కృపాసింధో జయ తామరసేక్షణ!**
**జయలోకైక వరద! జయ భక్తార్తి భంజన ॥**

**శ్లో॥ అనంత మక్షరం శాంతం అవాఙ్మానస గోచరం**
**కో వా భవంతం జానాతి చిదానందమయాత్మకమ్ ।**

**- స్కాంద 3-10-25,26 శ్లో॥**
**(స్కంద పురాణం, 2-1-38-26,27 శ్లో॥)**

* * *

**సందర్భము :-** భద్రమతి యను బ్రాహ్మణుడు ఇహ పర సుఖములను కోరి, వేంకటాద్రికి వచ్చి, పాప నాశన తీర్థ తీరమున భూదానము చేసెను.



భూదాన ప్రభావముచే భద్రమతి ఎదుట భగవంతుడు ప్రత్యక్షమయ్యెను. అప్పుడు భద్రమతి శంకచక్రగదాదారి, గరుడ వాహనారూఢుడు, వనమాలాలంకృతుడు అయిన శ్రీనివాసుని దర్శించి, ఇట్లు స్తుతించెను :-

ఈ సమస్త జగత్తు ఏర్పడుటకు కారణమైనవాడా! సకల లోకములను పరిపాలించువాడా! నమస్కారము. దేవాది దేవా! రాక్షస సంహారకా! నమస్కారము.

భక్త జనులకు ఇష్టుడైనవాడా! పాపములను నశింపజేయువాడా! నమస్కారము. దుష్టజన శిక్షకా! జగత్తునకు ప్రభువైనవాడా! నీకు నమస్కారము.

దేవేంద్రుని కోరిక తీర్చుట అను కారణముచే వామన రూపమును ధరించినవాడా! నమస్కారము. నారాయణా! బహుపరాక్రమశాలీ! నమస్కారము. లక్ష్మీదేవిని, శార్‌ఙ్గమను ధనుస్సును, సుదర్శనం అను చక్రమును, నందకం అను ఖడ్గమును, కౌమోదకీ అను గదను ధరించినవాడా! పురుషోత్తమా నీకు నమస్కారము.

పాలసముద్రమున నివసించు వాడా! లక్ష్మీనాథుడా! నాశనము లేని వాడా! నమస్కారము. సూర్యుడు మొదలైన వారి కంటె మిక్కిలి కాంతి గల్గినవాడా! పుణ్యకర్మలను చేసిన వారికి దిక్కు (గతి) అయిన వాడా! నీకు నమస్కారము.

సూర్యచంద్రులు నేత్రములుగా గలవాడా! యజ్ఞ ఫలమును ఇచ్చువాడా! యజ్ఞరూపమున విలసిల్లువాడా! సాధు జనుల యందు ప్రీతి గలిగినవాడా! నీకు నమస్కారము.

సృష్టికి కారణభూతమైన వాటికి కారణమైనవాడా! శబ్దము మొదలైన వాటిచే వర్ణించుటకు శక్యము కానివాడా! కోరిన సుఖములను ఇచ్చు వాడా! భక్తుల మనస్సులకు ఆహ్లాదమును కలిగించువాడా! నీకు నమస్కారము.

జగత్ సృష్టికి, స్థితికి కారణమైనవాడా! మంథర పర్వతమును మోసినవాడా! యజ్ఞవరాహమను పేరు గలవాడా! హిరణ్యాక్షుని చీల్చి చంపినవాడా! నమస్కారము.

వామన రూపమున కనిపించిన వాడా! క్షత్రియ కులమును నాశనము చేసిన పరశురాముడా! రావణాసురుని సంహరించిన శ్రీరామావతారా! బలరాముడు అగ్రజునిగా గల శ్రీకృష్ణుడా! నీకు నమస్కారము.

లక్ష్మీపతీ! భక్తులకు సుఖముల నొసంగువాడా! ఆశ్రయించిన వారి దుఃఖమును తొలగించువాడా! నీకు అనేక నమస్కారములు.

* * *

అంతటా వ్యాపించి యుండు విష్ణు దేవా! దయా సముద్రుడా! పద్మముల వంటి నేత్రములు గలవాడా! జయము. భక్త సమూహమునకు వరముల నిచ్చువాడా! భక్తుల బాధలను తొలగించువాడా! జయము. అనంతుడా! నాశరహితుడా! శాంతస్వరూపుడా! వాక్కుచే, మనస్సుచే తెలియని వాడా! చిదానంద స్వరూపుడవగు నిన్ను ఎవరు తెలిసికొనగలరు?

* * *

## 31. రామానుజ కృత శ్రీనివాస స్తుతిః

శ్లో॥ నమో దేవాధి దేవాయ శంఖ చక్ర గదా భృతే
నమో నిత్యాయ శుద్ధాయ వేంకటేశాయ తే నమః ॥ 1

నమో భక్తార్తి హంత్రే తే హవ్యకవ్య స్వరూపిణే
నమ స్త్రిమూర్తయే తుభ్యం సృష్టి స్థిత్యంత కారిణే ॥ 2

నమః పరేశాయ నమోఽతి భూమ్నే
నమోఽస్తు లక్ష్మీ పతయే విధాత్రే
నమోఽస్తు సూర్యేందు విలోచనాయ
నమో విరించ్యాద్యభి వందితాయ ॥ 3

యోనామ జాత్యాది వికల్పహీనః
సమస్త దోషై రపి వర్జితో యః ।
సమస్త సంసార భయాప హారిణే
తస్మై నమో దైత్య వినాశకాయ ॥ 4

వేదాంత వేద్యాయ రమేశ్వరాయ
వృషాద్రి వాసాయ విధాతృ పిత్రే ।
నమోనమః సర్వ జనార్తి హారిణే
నారాయణాయామిత విక్రమాయ ॥ 5

నమస్తుభ్యం భగవతే వాసుదేవాయ శార్‌ఙ్గిణే
భూయో భూయో నమస్తుభ్యం వేంకటాద్రి నివాసినే ॥ 6

- స్కాంద 1, 11-14-19 శ్లో॥
(స్కందపురాణం -2-1-21-16-21 శ్లో॥)

* * *

**సందర్భము :-** రామానుజుడను బ్రాహ్మణుడు వేంకటాద్రికి వచ్చి, ఆకాశ గంగా తీరమున శ్రీమన్నారాయణుని ధ్యానించుచు కొన్ని సంవత్సరములు తీవ్రమైన తపస్సుచేసెను. రామానుజుని తపస్సుకు మెచ్చి భక్త వత్సలుడైన శ్రీనివాసుడు శంఖ చక్రధారియై గరుడారూఢుడై వివిధాభరణములచే అలంకృతుడై ప్రత్యక్షమయ్యెను. అంత రామానుజుడు మిక్కిలి సంతోషముతో భక్తితో శ్రీనివాసుని ఇట్లు స్తుతించెను :-

బ్రహ్మాది దేవతలకు ప్రభువా! శంక చక్రగదాధరా! నమస్కారము. నిత్యమైనవాడా! పవిత్రుడైనవాడా! వేంకటేశా! నమస్కారము.

భక్తుల దుఃఖమును హరించువాడా! దేవతలకు, పితృదేవతలకు సమర్పించు పదార్థ స్వరూపుడా! త్రిమూర్తుల స్వరూపుడా! జగత్తు సృష్టి, స్థితి, లయముల నొనర్చు వాడా! నమస్కారము.

పరమేశా! భూమిని అతిక్రమించిన వాడా! లక్ష్మీపతీ! సృష్టికర్తా! సూర్యచంద్రులు నేత్రములుగా గలవాడా! బ్రహ్మాది దేవతలచే స్తుతింప బడువాడా నమస్కారము.

పేరు, జాతి, వర్ణము మున్నగునవి లేనివాడా! ఏ దోషములు అంటని వాడా! సమస్త సంసారము యొక్క భయములను నాశనము చేయువాడా! రాక్షసులను సంహరించినవాడా! నీకు నమస్కారము.

ఉపనిషత్తులచే తెలియబడువాడా! లక్ష్మీనాథుడా! వృషాద్రిపై నివసించువాడా! బ్రహ్మకు తండ్రియైనవాడా! సమస్త జనుల బాధలను పరిహరించువాడా! నారాయణా! అమితమైన పరాక్రమము గలవాడా! నమస్కారము.

భగవంతుడగు వాసుదేవా! శార్ఙ్గమును ధరించినవాడా! వేంకటాద్రిపై నివసించువాడా! నీకు అనేక నమస్కారములు.

* * *

## ౩౨. పద్మనాభ కృత శ్రీనివాస స్తుతి ః

శ్లో॥ నమో దేవాధి దేవాయ వేంకటేశాయ శార్ఙ్గిణే
నారాయణాద్రి వాసాయ శ్రీనివాసాయ తే నమః ॥ 1

నమః కల్మష నాశాయ వాసుదేవాయ విష్ణవే
శేషాచల నివాసాయ శ్రీనివాసాయ తే నమః ॥ 2

నమః త్రైలోక్య నాథాయ విశ్వరూపాయ సాక్షిణే
శివబ్రహ్మాది వంద్యాయ శ్రీనివాసాయ తే నమః ॥ 3

నమః కమల నేత్రాయ క్షీరాబ్ధి శయనాయ తే
దుష్టరాక్షస సంహర్త్రే శ్రీనివాసాయ తే నమః ॥ 4

భక్త ప్రియాయ దేవాయ దేవానాం పతయే నమః
ప్రణతార్తి వినాశాయ శ్రీనివాసాయ తే నమః ॥ 5

యోగినాం పతయే నిత్యం వేదవేద్యాయ విష్ణవే
భక్తానాం పాప సంహర్త్రే శ్రీనివాసాయ తే నమః ॥ 6

- స్కాంద 1 13-11-16 శ్లో॥

స్కంధ పురాణం, 2-1-23-12-18 శ్లో॥

* * *

**సందర్భము :-** పద్మనాభుడను బ్రాహ్మణుడు వేంకటాద్రిపై నున్న చక్ర తీర్థ తీరమున శ్రీమన్నారాయణుని గూర్చి తీవ్రమైన తపస్సు చేసెను. శ్రీమన్నారాయణుడు పద్మనాభుని తపమునకు మెచ్చి శంఖ చక్రధారియై, కోటి సూర్య సమమైన కాంతియుతుడై ప్రత్యక్షమయ్యెను. పద్మనాభుడు శ్రీనివాసుని దర్శించి, ఇట్లు స్తుతించెను.

ఓ దేవతలకు ప్రభువైనవాడా! వేంకటాచలపతీ! శార్ఙ్గమును ధరించిన వాడా నమస్కారము. నారాయణాద్రిపై నివసించువాడా! శ్రీనివాసా! నీకు నమస్కారము.

పాపములను నశింప జేయువాడా! జగత్సర్వమున అంతర్యామిగా, సర్వమునకు ఆశ్రయభూతుడుగా నుండు వాసుదేవా! సర్వవ్యాపియైన విష్ణుదేవా! శేషాద్రిపై నివసించు వాడా! శ్రీనివాసా! నీకు నమస్కారము.

ముల్లోకములకు అధిపతీ! విశ్వమే రూపముగా గలవాడా! అన్ని కర్మలకు సాక్షియైనవాడా! శివుడు, బ్రహ్మ మొదలగు దేవతలచే నమస్కరింపబడు వాడా! శ్రీనివాసా! నీకు నమస్కారము.

పద్మముల వంటి నేత్రములు గలవాడా! పాలసముద్రమున పవ్వళించి యుండువాడా! దుష్టులైన రాక్షసులను సంహరించిన వాడా! శ్రీనివాసా! నీకు నమస్కారము.

భక్తులకు ప్రియమైన వాడా! దేవతలకు అధిపతీ! నమస్కరించిన వారి బాధలను పోగొట్టువాడా! శ్రీనివాసా! నీకు నమస్కారము.

యోగులకు దిక్కు అయినవాడా! వేదములచే తెలియ దగిన వాడా! సర్వ వ్యాపి యగు విష్ణుదేవా! భక్తుల పాపములను పరిహరించువాడా! శ్రీనివాసా! నీకు నమస్కారము.

* * *

## 33. పద్మనాభ కృత విష్ణు చక్ర స్తుతిః

**శ్లో॥ విష్ణు చక్ర! నమస్తేఽస్తు విశ్వరక్షణ దీక్షిత!**
**నారాయణ కరాంభోజ భూషణాయ నమోస్తుతే ॥ 1**

**యుద్ధే ష్వసుర సంహార కుశలాయ మహారవ ।**
**సుదర్శన నమస్తుభ్యం భక్తానా మార్తినాశన ॥ 2**

**రక్షమాం భయ సంవిగ్నం సర్వస్మాదపి కల్మషాత్**
**స్వామిన్! సుదర్శన! విభో! చక్ర తీర్థే సదా భవాన్ ॥ 3**

**- స్కాంద 1,13-34-36 శ్లో॥**
**(స్కంద పురాణం,2-1-23-37-39 శ్లో)**

**సుదర్శన! నమస్తేఽస్తు విష్ణు హస్తైక భూషణ ।**
**నమస్తేఽసుర సంహర్త్రే సహ స్రాదిత్య తేజసే ॥ 4**

**-స్కాంద 1-14-34 శ్లో॥**
**(స్కంద పురాణం 2-1-24-36 శ్లో)**

### విమాన దర్శనమ్

**శ్లో॥ విమానం సర్వపాపఘ్నం విష్ణవేఽధిష్ఠితం సదా**
**పశ్యతాం సర్వభూతానాం ఆహ్లాద జనకం శుభమ్ ॥**

**- వామన పురాణం, 40-23 శ్లో॥**

* * *

**సందర్భము :-** పద్మనాభుడు వేంకటాద్రిపై గల చక్రతీర్థ తీరమున నివసించుచుండగా ఒకనాడు రాక్షసుడొకడు పద్మనాభుని చంపి, ఆహారముగా స్వీకరించుటకు సిద్ధపడగా పద్మనాభుడు శ్రీమన్నారాయణుని రక్షింపుమని ప్రార్థించెను. ఆ దుష్టరాక్షసుని సంహరించి, పద్మనాభుని

రక్షించుటకై శ్రీమన్నారాయణుడు సుదర్శన చక్రమును పంపెను. సుదర్శన చక్రము రాక్షసుని సంహరించి పద్మనాభుని రక్షించెను. ఆ సమయమున పద్మనాభుడు సుదర్శన చక్రమును ఇట్లు స్తుతించెను :-

ఓ విష్ణుదేవుని చేతియందలి చక్రాయుధమా! ప్రపంచ రక్షణయందు దీక్ష గలవాడా! నారాయణుని హస్త పద్మము నందు అలంకారముగా నుండువాడా! నీకు నమస్కారము.

యుద్ధములందు రాక్షసులను సంహరించుటలో నేర్పుగలవాడా! భయంకరమగు ధ్వని చేయువాడా! భక్తుల బాధలను హరించువాడా! సుదర్శన చక్రమా! నీకు నమస్కారము.

స్వామీ! సుదర్శన చక్ర రాజమా! భయమునందు మునిగియున్న నన్ను సర్వ పాపముల నుండి రక్షింపుము. ముక్తిని గోరు ప్రజల హితమును గోరి నీవు ఎల్లప్పుడు ఈ చక్రతీర్థమున ఉండుము.

* * *

ఓ సుదర్శన చక్రమా! నీకు నమస్కారము. విష్ణు దేవుని హస్తము నందు అలంకారమైన వాడా! నమస్కారము. రాక్షసులను సంహరించువాడా! వేయి సూర్యులకాంతి వంటి తేజస్సు గల సుదర్శన చక్రమా! నీకు నమస్కారము.

**విమాన దర్శనము**

విష్ణుదేవుడు నివాసమున్న విమానము (గర్భగుడి పైనున్న గోపురము) సమస్త పాపములను హరించును. అట్టి దివ్య విమానమును చూచు వారలకు ఆనందమును, శుభమును గలిగించును.

* విమాన వేంకటేశ్వరుని దర్శనము సమస్త కలి దోషములను నశింప జేయును. ఇహ పర సుఖమును అనుగ్రహించును.

* * *

## 34. దేవశర్మ కృత శ్రీనివాస స్తుతి ః

శ్లో॥ దయానిధే దయానిధే దయానిధే దయానిధే
నమో నమో నమో నమో నమో నమో నమో నమః ॥ 1

శ్రీపద్మనాభ పద్మేశ పద్మజేశేంద్ర వందిత ।
పద్మ మాలిన్ పద్మ నేత్ర పద్మాభయదరారి భృత్ ॥ 2

పద్మపాణే పద్మపాద సర్వ హృత్పద్మ సంస్థిత ।
త్వత్పాద పద్మయుగలం ప్రణమామ్యతి సుందరమ్ ॥ 3

త్వత్పాద పద్మ మాహాత్మ్య మప్యనంతం త్రివిక్రమమ్ ।
యత్కనిష్ఠాంగులి నఖమణ్యగ్ర గుణ సంగతాన్ ॥ 4

అనంతాన్ సువిశేషాంశ్చ పశ్యంతీ శ్రీర్నిరంతరం ।
స్తోతు కామాఽక్షీణ దీక్షా హర్షాదాశ్చర్య సాగరే ॥ 5

గహనే గాహమానాఽభూదనంత శ్రుత్య గోచరే ।
త్వయోపదిష్టో యః పుత్ర వాత్సల్యా చ్చతురాననః ॥ 6

శ్లో॥ త్వద్గుణా నాంచ గణనాత్ ఆనందమతులం భజన్
నాద్యాపి విరరామాసౌ గణనాద్దేవ రాడపి ॥ 7

సహస్రవదనః శేషోఽశేష వేదార్థ కోవిదః
నాహం జానే ఇతి బ్రూతే యన్నఖాగ్ర్యాగ్ర వైభవమ్ ॥
అనంత వేదాః భాషంతే హ్యన్యోఽన్యం ప్రవిచార్య చ ॥ 8

ఏకైక స్మిన్నధికారే నియుక్తాః
ఏకైకశో బ్రహ్మ పూర్వాశ్చ విష్ణోః ।
సర్వే దేవాః స్వాధికారే నియుక్తాః
సత్యాది లోకేషు యథాక్రమేణ ॥ 9

భుంజంతి చేష్టాని మహాదరేణ
భజంతి శేషాచలగం రమేశం ।
వయం త్వనంతా హరిణా నియుక్తా
వేదాః స్తుతే స్వస్య గుణానుభావమ్ ॥ 10

గుణాస్త్వనంతాః పరమాత్మనో యత్
పదో నఖాగ్రస్థ గుణైక దేశం ।
స్తుతే మిలిత్వా వయమప్య శక్తాః
వేదాః అనంతా జనితా స్తదర్థమ్ ॥ 11
ఏవం సునిశ్చిత్య గుణైక దేశ
మాహాత్మ్య మేతే త్వవిజాన మానాః ।
ఉప క్రాంతాః స్తోతు మథో గుణైక
దేశోఽప్య నంతాత్మ తయాఽభివృద్ధః ॥ 12

శ్లో॥ తం వీక్ష్య తేఽన్యోఽన్య మథోచు రేకం
గుణం వదామో విసృజామ శేషాన్ ।
ఆరేభిరే పూర్వవదేవ తేఽపి
గుణాః అనంతాః ఫలదాస్త్వా వృతాశ్చ ॥ 13

గుణైః సమంతాత్ శుభదై రనంతైః
ప్రత్యేకశః కిరణానీవ పూష్ణః ।
విదిక్షు దిక్షూర్ధ్వ మధశ్చ దేవా!
దృష్ట్వా గుణా నద్భుతా నిత్యవోచన్ ॥ 14

దృష్టుం శ్రోతుం కీర్తి తుం వాఽపి బోద్ధుం
అశక్యం నః కిముత స్తోతు మేతాన్ ।
అస్మానతీతాన్ వయ మల్ప సారాః
కిం వర్ణయామోఽలమలం ప్రశంసయా ॥ 15



ఇత్యుక్తవంతః స్వ మనోఽనుసారాత్
గుణా నేతాన్ వర్ణయా మాసు రంజసా ।
తథాపి తే పాదనఖాగ్రగేషు
గుణేష్వనంతేషు విభాజితస్య ॥ 16

గుణైక దేశస్య గుణైక దేశః
ప్రవర్ణితోంశా బహవో న వర్ణితాః ।
ఏవం రమాఽజాహిప వేద ముఖ్యాః
శక్తా నాసన్ వర్ణనే త్వద్గుణానామ్ ॥ 17

యత్సమస్త గుణాన్ విష్ణోః వర్ణనే శక్తి వర్జితాః
అనంత వేదాః తద్భ్రమన్ గుణమాహాత్మ్య మీదృశమ్ ॥ 18

– ఆదిత్య పురాణం 1-44-62

**సందర్భము :–** వాయుదేవుని శిష్యుడగు దేవ శర్మ గుర్వాజ్ఞచే వేంకటాద్రికి తీర్థయాత్రగా వెళ్ళి వేంకటాచలపతిని దర్శించి ఇట్లు స్తుతించినాడు :–

వేంకటేశా! దయా పూర్ణుడవగు నీకు అనేక నమస్కారములు.

నాభియందు పద్మముగలవాడా! లక్ష్మీపతీ! బ్రహ్మ, శివ, ఇంద్రాది దేవతలచే కీర్తింపబడువాడా! పద్మమాలను ధరించినవాడా! పద్మముల వంటి నేత్రములు గలవాడా! నాలుగు చేతులందు పద్మ, అభయ ముద్ర, శంఖ, చక్రములను ధరించినవాడా!

పద్మముల వంటి హస్తములు, పాదములు గలవాడా! సకల జనుల హృదయ పద్మములందు నివసించువాడా! ఓ శ్రీనివాసా! నీపాద పద్మములకు భక్తితో నమస్కరించుచున్నాను.

శ్రీనివాసా! పద్మముల వంటి నీ పాదముల మహిమ అపరిమితము. త్రివిక్రమావతారమున నీవు ఒక్క పాదము చేతనే బ్రహ్మాండమంతయు ఆక్రమించితివి. నీ పాద మహిమ అనంతము.

నీపాదమందు మణివలె ప్రకాశించుచున్న చిటికెన వ్రేలి గోటికొన యొక్క అనంతములగు కల్యాణ గుణముల మహిమను చూచి లక్ష్మీదేవి ఆ మహిమను సంపూర్ణముగా కీర్తించ వలయునని ఆశించినది. కాని అనంతములైన వేదములకు కూడ గోచరము కానట్టి నీపాదాంగుళి నఖాగ్రమహిమను కీర్తింప జాలనిదై నిరంతరము ఆశ్చర్య సాగరములో మునిగిపోయి యున్నది.

పుత్ర వాత్సల్యముతో నీచే ఉపదేశము చేయబడిన చతుర్ముఖ బ్రహ్మ నీ గుణగణములను అనుసంధించుకొనుచు మహదానందమును పొందుచున్నాడు.

దేవా! నీ కల్యాణ గుణములను లెక్కించుటకు మొదలిడిన దేవేంద్రుడు తన గణనకార్యమందే ఇప్పటికీ నిమగ్నుడైయున్నాడు.

సకల వేదార్థముల నెరింగి, వేయి ముఖములు గల వాడైన ఆదిశేషుడు నీపాద నఖాగ్ర వైభవమును తెలియనను సత్యమును పలుకుచున్నాడు. అనంతములగు వేదములు కూడ తమలో తాము పరామర్శించుకొనుటయే కాక కంఠముతో ఇట్లు ప్రతిపాదించు చున్నవి.

"బ్రహ్మాది దేవతలు వారికి తగిన అధికార బలముతో ఒక్కొక్కరు ఒక్కొక్క పదవి యందు శ్రీహరి దివ్యాజ్ఞచే నియమింపబడి యున్నారు. బ్రహ్మాది దేవతలు సత్యలోకమాదిగా గల ఆయా లోకములందు తమ నియమిత కార్యములను చేయుచు, ఆధిపత్యాను సారము ప్రాప్తమైన సకల భోగములను, ఇష్టార్థములను అనుభవించుచున్నారు.

శేషగిరి యందున్న లక్ష్మీనాథుని భక్తితో సర్వదా సేవించుచున్నారు. వేదములమైన మేము అనంతములుగా నున్నాము. శ్రీనివాసుని గుణములను స్తుతించుటకై శ్రీవిష్ణువు చేతనే నియమితులమై యున్నాము. కాని మేమందరము కలిసి సమష్టిగ కూడ శ్రీనివాసుని యొక్క పాదాంగుళి నఖాగ్రము యొక్క కల్యాణ గుణములలో ఏక దేశమును అయినా తెలిసికొని సమగ్రముగా ఆపాదాంగుళి నఖాగ్రమహిమను కీర్తింప జాలకున్నాము."



ఈ నిర్ణయమునకు వచ్చిన అనంత వేదములు, శ్రీనివాసుని అనంత కల్యాణ గుణములలో కొంచెము నైనను కీర్తించెదమని ఆశపడి, అట్లు స్తుతింప నారంభించగా ఒక్కొక్క గుణము సైతము అనంతమై కనబడ సాగెను.

అంతట వేదములు అనంతమగుచున్న గుణైక దేశమును చూచి భయము చెంది అనంతగుణములలో ఒక గుణమునైనను కీర్తించెదమని ఆరంభించగా, ఆ ఒక్క గుణము కూడ అనంత మయ్యెను.

సూర్యుని కిరణము లెట్లు సర్వ దిక్కులందు వ్యాపించుచున్నవో అట్లే పది దిక్కులా నిరంతరముగా వ్యాపించియుండి, ఆశ్చర్యకరముగ నున్న భగవంతుని ఏక గుణము కూడ అనంతమగుటను చూచి వేదములు తమలో తాము ఇట్లు చెప్పుకొనుచున్నవి.

"భగవంతుని కల్యాణ గుణములను చూచుటకు, వినుటకు, చెప్పుటకు, తెలిసికొనుటకు మనకు సాధ్యము గాలేదు. ఇక వాటిని స్తోత్రము చేయుట అసంభావ్యము. ఆ గుణములు మన జ్ఞానమునకు అందనట్టివి. మనము అల్పజ్ఞులము."

ఇట్లు నిర్ణయము చేసికొని వేదములు తమకు గోచరమైనంత మాత్రమే ప్రశంసించినవి. అనంతములగు భగవంతుని పాదనఖాగ్ర గుణములలో ఒక దానిని వేరు చేసినను, దాని ఏకదేశము నందలి ఏక దేశమును మాత్రమే వేదములు ప్రశంసింప గల్గినవి. అదియు సాకల్యము గాదు. అనేక మహిమాంశములు వర్ణింపబడనే లేదు. స్తోత్రమునకై ఏర్పడిన

అనంతములగు వేదములు అసమర్థములై నట్లే, నీ వక్షఃస్థలవాసిని యగు లక్ష్మీదేవి, పుత్రుడగు చతుర్ముఖ బ్రహ్మ, ఆది శేషుడు కూడ నీ కల్యాణ గుణముల మహిమను సంపూర్ణముగా తెలియ జాలకున్నారు. ఇక ఇతరు లెంత మాత్రము?

శ్రీనివాసా! అనంతములగు వేదముల చేత సమష్టిగ కూడ తెలియ జాలని నీ కల్యాణ గుణములు అద్భుతములు. నీవు సమస్త కల్యాణ గుణ పరిపూర్ణుడవు. నీకు నమస్కారము.

* * *

## 35. దేవ శర్మ కృత శ్రీనివాస స్తుతిః

శ్లో॥ సత్యేశం సత్యసంకల్పం సత్యం సత్య వ్రతం హరిం
సత్య చర్యం సత్యయోనిం సత్య శీర్ష మహం భజే ॥ 1

శ్రవణాత్ సర్వపాపఘ్నం మననాత్ పుణ్య వర్ధనం
స్వధ్యానాత్ సిద్ధిదం విష్ణుం ప్రేక్షణాత్ మోక్షదం భజే ॥ 2

**శ్రీనివాస తారావళిః**

శ్రీవేంకటేశం లక్ష్మీశం అనిష్టఘ్న మభీష్టదం
చతుర్ముఖాఖ్యతనయం శ్రీనివాసం భజేఽనిశమ్[1] ॥ 3

యదపాంగలవేనైవ బ్రహ్మాద్యాః స్వపదం యయుః
మహారాజాధిరాజానం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 4

అనంత వేద సంవేద్యం నిర్దోషం గుణసాగరం
అతీంద్రియం నిత్యముక్తం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 5

స్మరణాత్ సర్వపాపఘ్నం స్తవనాత్ ఇష్ట వర్షిణమ్
దర్శనాత్ ముక్తిదం చేశం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 6

శ్లో॥ అశేష శయనం శేష శయనం శేషశాయినం
శేషాద్రీశ మశేషం చ శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 7

భక్తాను గ్రాహకం విష్ణుం సుశాంతం గరుడ ధ్వజం
ప్రసన్న వక్త్ర నయనం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 8

భక్త భక్తి సుపాశేన బద్ధ సత్పాద పంకజం
సనకాది ధ్యాన గమ్యం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 9

---

[1] తెల్లవారు జామున నిద్రనుండి మేల్కొనునపుడు, నిద్రించబోవు నపుడు, పారాయణాదులందు, ప్రయాణ కాలమందు, ఇతరములగు ఆపద సమయము లందు ఈ శ్లోకమును రెండు మార్లు పఠించినచో సర్వాభీష్ట సిద్ధి యగునని పెద్దల అనుభవము, విశ్వాసము.

గంగాది తీర్థ జనక పాదపద్మం సుతారకం
శంఖచక్రాభయ వరం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 10

సువర్ణముఖి తీరస్థం సువర్ణేడ్యం సువర్ణదం
సువర్ణాభం సువర్ణాంగం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 11

శ్రీవత్స వక్షసం శ్రీశం శ్రీలోలం శ్రీకరగ్రహం
శ్రీమంతం శ్రీనిధిం శ్రీద్యం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 12

శ్లో॥ వైకుంఠ వాసం వైకుంఠ త్యాగం వైకుంఠ సోదరం
వైకుంఠదం వికుంఠాజం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 13

**దశావతార స్తుతిః**

వేదోద్ధారం మత్స్యరూపం స్వచ్ఛాకారం యదృచ్ఛయా
సత్యవ్రతోద్ధరం సత్యం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 14

మహాగాధ జలాధారం కచ్ఛపం మందరోద్ధరం
సుందరాంగం చ గోవిందం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 15

వరం శ్వేత వరాహాఖ్యం సంహారం ధరణీ ధరం
స్వ దంష్ట్రాభ్యాం ధరోద్ధారం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 16

ప్రహ్లాదాహ్లాదకం లక్ష్మీనృసింహం భక్తవత్సలం
దైత్య మత్తేభ దమనం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 17

వామనం వామనం పూర్ణకామం భామనమాణవం
మాయినం బలి సంమోహం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 18

శ్లో॥ చంద్రాననం కుందదంతం కురాజఘ్నం కుఠారిణం
సుకుమారం భృగు ఋషేః శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 19

శ్రీరామం దశ దిగ్వ్యాప్తం దశేంద్రియ నియామకం
దశాస్యఘ్నం దాశరథిం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 20



గోవర్ధనోద్ధరం బాలం వాసుదేవం యదూత్తమం
దేవకీతనయం కృష్ణం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 21

నందనందన మానందం ఇంద్రనీలం నిరంజనం
శ్రీయశోదాయశోదం చ శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 22

గోవృందావనగం బృందావనగం గోకులాధిపం
ఉరుగాయం జగన్మోహం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 23

పారిజాత హరం పాపహరం గోపీ మనోహరం
గోపీవస్త్రహరం గోపం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 24

శ్లో॥ కంసాంతకం శంసనీయం సశాంతం సంసృతి చ్ఛిదం
సంశయ చ్ఛేది సంవేద్యం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 25

కృష్ణాపతిం కృష్ణ గురుం కృష్ణా మిత్ర మభీష్టదం
కృష్ణాత్మకం కృష్ణసఖం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 26

కృష్ణాఽహి మర్దనం గోపైః కృష్ణో పవన లోలుపం
కృష్ణ తాతం మహోత్కృష్టం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 27

బుద్ధం సుబోధం దుర్బోధం బోధాత్మనం బుధప్రియం
విబుధేశం బుద్ధై ర్బోధ్యం శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 28

కల్కినం తురగారూఢం కలికల్మష నాశనం
కల్యాణదం కలిఘ్నుంచ శ్రీనివాసం భజేఽ నిశమ్ ॥ 29

శ్రీవేంకటేశం మత్స్వామిన్ జ్ఞానానంద దయానిధే
భక్త వత్సల భో విశ్వకుటుంబి న్నధునాఽవమామ్ ॥ 30

– ఆదిత్య పురాణం-3-4-33 శ్లో॥

* * *

**శ్లో॥ అనంత వేద సంవేద్య! లక్ష్మీ నాథాండ కారణ!**
**జ్ఞానానందైశ్వర్య పూర్ణ! నమస్తే కరుణాకర ॥ 31**

**– ఆదిత్య 3–1.**

* * *

**సందర్భము :–** దేవశర్మ వేంకటాద్రిపై ఆనందనిలయ దివ్య విమాన మధ్యమున నున్న శ్రీనివాసుని దర్శించి ఇట్లు స్తుతించినాడు.

శ్రీనివాసా! నీవు సత్యమునకు అధిపతివి. సత్యమైన సంకల్పములు గలవాడవు. సత్య స్వరూపుడవు. సత్యవ్రతుడవు. భక్తుల సర్వదుఃఖములను హరించుటచే హరివి. సత్యమైన చర్యలు గలవాడవు. సత్యమునకు కారణ భూతుడవు. సత్యమును శిరముపై ధరించినవాడవు అట్టి నిన్ను సేవించెదను.

దేవా! నీ కథాశ్రవణము పాపములను పోగొట్టును. నీ చరిత్రను మరల మరల తలంచుచుండుటచే పుణ్యము అభివృద్ధి చెందును. నిన్ను ధ్యానించుట సకల సిద్ధులను గలిగించును. నిన్ను దర్శించుట మోక్షము నిచ్చును. ఓ విష్ణుదేవా! నిన్ను సేవించెదను.

**శ్రీనివాస తారావళి**

ఓ వేంకటాచలపతీ! లక్ష్మీనాథా! నీవు భక్తుల అనిష్టములను పరిహరించి, అభీష్టములను ఇచ్చువాడవు. నాలుగు ముఖములు గల బ్రహ్మ నీ కుమారుడు. ఓ శ్రీనివాసా! నిన్ను సేవింతును.

ఎవరి కృపాకటాక్ష లేశము చేత బ్రహ్మాది దేవతలు ఉత్తమ స్థానము లైన సత్యలోకాదులకు ఆధిపత్యములను పొంది యున్నారో ఆ బ్రహ్మాదులనెడి మహారాజులకు చక్రవర్తి అయిన శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవించెదను.

అనంతములైన వేదముల చేతనే తెలియదగినవాడు దోషగుణములు లేనివాడు, జ్ఞానానందాది దివ్య గుణములచే పరిపూర్ణుడు, నేత్రాది



ఇంద్రియములకు కనిపించనివాడు నిత్యముక్తుడు అగు శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవించెదను.

నామ స్మరణముచే సమస్త పాపములను హరించువాడు, స్తోత్రము చేయుటచే భక్తులకు అభీష్టములను కురిపించువాడు. దర్శనము వలన ముక్తి నిచ్చువాడు, సర్వస్వామియునగు శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవింతును.

ప్రపంచములోని అన్ని వస్తువుల యందు శయనించి యున్నవాడు, సకల చేతనుల హృదయాలలో శయనించి యున్నవాడు, ఆదిశేషునిపై శయనించియున్నవాడు శేషాద్రికి అధిపతి, సర్వము తానే అయినవాడు అగు శ్రీనివాసుని నిత్యము సేవింతును.

తనభక్తులను అనుగ్రహించువాడు సర్వత్ర వ్యాపకుడు, సజ్జనులకు సుఖమును గల్గించువాడు. గరుత్మంతుడు ధ్వజముగా గలవాడు. భక్తులను అనుగ్రహించునపుడు ప్రసన్నములైన ముఖము, నేత్రములు గలవాడు అగు శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవించెదను.

తనభక్తుల యొక్క భక్తియను త్రాటిచే బంధింపబడిన పాద పద్మములు గలవాడు, సనక సనందనాది యోగులకు ధ్యానముచే కనిపించువాడు అగు శ్రీనివాసుని సదా సేవింతును.

గంగాది పుణ్య తీర్థములకు జన్మస్థానమైన పాద పద్మములు గలవాడు, భక్తులను సంసార సాగరము నుండి తరింప జేయువాడు, శంఖ చక్రములను, అభయముద్ర, వరద ముద్రలను నాలుగు చేతులందు ధరించిన వాడు అగు శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవించెదను.

సువర్ణముఖి నదీ తీరము నందు నివసించువాడు, సువర్ణములు గల వేదములచే స్తుతింపబడినవాడు, భక్తులకు సంపదల నొసగువాడు,

బంగారుఛాయ వంటి ప్రకాశము గలవాడు. సువర్ణ కిరీట, కుండలాది ఆభరణములచే అలంకరింపబడిన శరీరము గలవాడు అగు శ్రీనివాసుని సదా సేవింతును.

శ్రీవత్సమనెడు మచ్చ వక్షః స్థలమున గలవాడు, లక్ష్మీదేవికి భర్త, లక్ష్మీదేవితో కలిసి విలాసములందు ఆసక్తి గలవాడు, లక్ష్మీదేవిని వివాహమాడినవాడు, శ్రీమంతుడు, శ్రీనిధి, లక్ష్మీదేవిచే స్తుతింపబడిన వాడు అగు శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవించెదను.

వైకుంఠవాసుడు, భక్తుల కొరకు వైకుంఠమును విడిచి, వేంకటాద్రికి వచ్చినవాడు, వైకుంఠుడను పేరుగల సోదరుడు గలవాడు, ఎల్లప్పుడు భక్తులకు మోక్షమును ఇచ్చువాడు, రైవత మన్వంతరమున శుభ్రుని భార్యయగు వికుంఠా అను తల్లి గర్భము నుండి జన్మించినవాడు అగు శ్రీనివాసుని సదా సేవింతును.

## దశావతార స్తుతి

తన ఇష్ట ప్రకారము స్వచ్ఛమగు మత్స్యరూపమును ధరించి, వేదములను అపహరించిన సోమకాసురుని సంహరించి వేదములను ఉద్ధరించిన వాడు, జలప్రళయ కాలములో సత్యవ్రతుడను రాజర్షిని ఉద్ధరించి, సత్యుడని అనిపించుకొన్నవాడు అగు శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవించెదను.

మిక్కిలి లోతైన సముద్రమునకు ఆధారమైనవాడు, సురాసురులు అమృతము కొరకు సముద్రమును మథించునపుడు మందర పర్వతమును కూర్మరూపియై ఉద్ధరించిన వాడు, ఏ అవతార మందైనను సుందరమైన దేహము గల్గినవాడు, గోవిందుడనెడు శ్రీనివాసుని సదా సేవింతును.

శ్రేష్ఠమైన శ్వేతవరాహ రూపమును ధరించి, భూమిని పాతాళమునకు కొనిపోయిన హిరణ్యాక్షుని సంహరించినవాడు, తన కోరతో



భూమండలమును పాతాళము నుండి ఉద్ధరించిన శ్వేత వరాహ వరాహవదనము, మానవ శరీరము రూపియగు శ్రీనివాసుని సదా సేవింతును.

రాక్షసులు అనే ఏనుగులకు సింహము వంటి వాడు హిరణ్యకశిపుని సంహరించి, ప్రహ్లాదుని సంతోష పరచినవాడు, భక్తులందు వాత్సల్యముగలవాడు, లక్ష్మీ నరసింహ స్వరూపుడు అగు శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవించెదను.

శోభనములైన కల్యాణ గుణములచే భక్తుల నాకర్షించువాడు, సంపూర్ణముగా తీరిన మనోరథములు గలవాడు, సుందరమైన బాల బ్రహ్మచారియై బలిచక్రవర్తిని మోహింప జేసినవాడు, వామన రూపి యగు శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవింతును.

చంద్రునితో సమానమైన ముఖము గలవాడు, మల్లె మొగ్గల వంటి దంతములు గలవాడు, దుష్ట క్షత్రియులను గొడ్డలితో సంహరించినవాడు, భృగు వంశములో జన్మించిన పరశురామ రూపుడు అగు శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవించెదను.

పది దిక్కులందు వ్యాపించి యున్నవాడు పది ఇంద్రియములను శాసించిన వాడు దశముఖుడైన రావణుని సంహరించినవాడు దశరథుని కుమారుడైన శ్రీరాముని రూపముగల శ్రీనివాసుని సదా సేవింతును.

బాలుడైనను గోవర్ధన పర్వతమును పైకెత్తి గో,గోప సంఘమును రక్షించినవాడు. వసుదేవుని పుత్రుడు, యాదవులలో ఉత్తముడు, దేవకీ తనయుడు కృష్ణ రూపుడైన శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవించెదను.

నందగోపుని కుమారుడు, ఆనందమును గల్గించువాడు ఇంద్రనీలము వంటి శరీర వర్ణము గలవాడు, దోష రహితుడు, యశోదాదేవికి కీర్తిని గల్గించినవాడు కృష్ణ రూపుడైన శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవించెదను.

గోసంఘమును రక్షించినవాడు, బృందావన క్షేత్రములో సంచరించిన వాడు, గోకులమునకు అధిపతి, వేదములచే స్తుతింపబడినవాడు, జగత్తును మోహింపజేయు వాడు కృష్ణరూపియైన శ్రీనివాసుని నిత్యము సేవింతును.

పారిజాత వృక్షమును అపహరించిన వాడు, భక్తుల పాపములను హరించు వాడు, గోపికల మనస్సును రంజింప జేయువాడు గోపికా స్త్రీల వస్త్రములను అపహరించినవాడు, గోవులను కాచినవాడు అగు శ్రీకృష్ణ రూపియగు శ్రీనివాసుని సదా సేవింతును.

కంసుని వధించిన వాడు, బ్రహ్మాది దేవతలచే స్తుతింపబడువాడు, శాంతి, సౌఖ్యముల నొసంగువాడు, భక్తులకు జరామరణ రూపమగు సంసారమును పోగొట్టి ముక్తినిచ్చువాడు, భక్తుల సంశయములను పోగొట్టి తత్త్వ జ్ఞానమును బోధించువాడు, కృష్ణ రూపి యగు శ్రీనివాసుని నిరంతరం సేవింతును.

సత్యభామకు భర్త, భీమార్జునులకు గురువు, ద్రౌపదికి రక్షకుడు, భక్తులకు అభీష్టముల నొసగువాడు, కృష్ణ నామధేయుడగు వేదవ్యాస రూపుడు, అర్జునునికి మిత్రుడు, కృష్ణ రూపియగు శ్రీనివాసుని సదా సేవింతును.

కాళీయుడను కృష్ణ సర్పమును మర్దించినవాడు గోపబాలురతో, గోపికలతో యమునా తీరమందలి ఉపవనములలో విహరించుట యందు ఆసక్తి గలవాడు, కృష్ణవేణీ నదికి జనకుడు, బ్రహ్మ రుద్రాది దేవతల కంటె అధికుడగు శ్రీకృష్ణ రూపి యగు శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవించెదను.

సజ్జనులకు తత్త్వ జ్ఞానమును బోధించు వాడు దుర్జనులకు తెలియనలవి కానివాడు, జ్ఞాన స్వరూపుడు, పండితులకు ప్రియుడు, జ్ఞానులకు మాత్రమే తెలియువాడు బుద్ధరూపుడగు శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవింతును.



గుర్రము నెక్కిన వాడు భక్తుల కలి దోషములను హరించువాడు, శుభముల నొసగువాడు, దుష్టుడైన కలి పురుషుని నాశమొందించువాడు, కల్కి రూపముతో అవతరించునట్టి శ్రీనివాసుని సదా సేవింతును.

ఓ వేంకటేశా! నా స్వామీ! నీవు జ్ఞానమునకు, ఆనందమునకు, దయకు ఆశ్రయుడవు. భక్తవత్సలా! ఈ ప్రపంచమంతటిని స్వీయ కుటుంబముగా భావించి, భరించువాడవు నీవే నన్ను రక్షించి, అనుగ్రహించ ప్రార్థన.

* * *

ఓ వేంకటేశా! నీవు అనంతములగు వేదములచేతనే తెలియదగిన వాడవు. లక్ష్మీనాథుడవు. బ్రహ్మాండమునకు కారణుడవు. జ్ఞాన, ఆనంద, ఐశ్వర్యములచే పరిపూర్ణుడవు. కరుణా మయుడవగు నీకు నమస్కారములు.

* * *

# 36. తొండమాన్ కృత శ్రీనివాస స్తుతిః

శ్లో॥ స్వామిన్! అచ్యుత! గోవింద! పురాణ పురుషోత్తమ!
అప్రాకృత శరీరోఽసి లీలామానుష విగ్రహః ॥ 1

త్వామేవ సృష్టి కరణే పాలనే హరణే హరే
కారణం ప్రకృతేః యోనిం వదంతి చ మనీషిణః ॥ 2

జగదేకార్ణవం కృత్వా భవానేకత్వ మాప్య చ
జీవకోటి ధనం దేవ! జఠరే పరిపూరయన్ ॥ 3

క్రీడతే రమయా సార్ధం రమణీయాంగ విగ్రమః
సహస్ర శీర్షా పురుషః సహస్రాక్షః సహస్రపాత్ ॥ 4

త్వన్ముఖాద్విప్రనిచయో బాహుభ్యాం క్షత్రమండలం
ఊరుభ్యాం అభవన్ వైశ్యాః పద్భ్యాం శూద్రాః ప్రకీరితతాః ॥ 5

శ్లో॥ ప్రభు స్త్వం సర్వలోకానాం దేవానా మపి యోగినాం
అంతః సృష్టికరః త్వం హి బహిః సృష్టి కరో భవాన్ ॥ 6

నమః శ్రీవేంకటేశాయ నమో బ్రహ్మోదరాయ చ
నమో నాథాయ కాంతాయ రమాయాః పుణ్యమూర్తయే ॥ 7

నమః శాంతాయ కృష్ణాయ నమస్తేఽద్భుత కర్మణే
అప్రాకృత శరీరాయ శ్రీనివాసాయ తే నమః ॥ 8

అనంత మూర్తయే నిత్యం అనంత శిరసే నమః
అనంత బాహవే శ్రీమన్ అనంతాయ నమోనమః ॥ 9

సరీసృప గిరీశాయ పరబ్రహ్మన్ నమోనమః ॥ 10

– భవిష్యోత్తర పురాణం, 13-6-15



**తారక మంత్రః**

శ్లో॥ నమః శ్రీ వేంకటేశాయ శుద్ధ జ్ఞాన స్వరూపిణే
వాసుదేవాయ శాంతాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥

-భవిష్యోత్తర, 80-151 శ్లో॥

* * *

**సందర్భము :-** ఆకాశరాజు అనంతరం తొండమానుడు తొండమనాడు ప్రాంతమునకు రాజయిన తర్వాత అగస్త్యాశ్రమమున నున్న శ్రీనివాసుని దర్శించి ఇట్లు స్తుతించెను.

ఓ స్వామీ! అచ్యుతా! గోవిందా! పురాణపురుషా! పురుషోత్తమా! అప్రాకృతమైన దివ్య శరీరము గలవాడా! విలాసముగా మనుష్య శరీరమును ధరించిన స్వామీ! నమస్కారము.

జగత్తును సృష్టించుటకు, రక్షించుటకు, నశింప జేయుటకు నీవే కారణభూతుడవనియు, ప్రకృతికి మూలకారణుడవనియు పండితులు చెప్పుచున్నారు.

నీవు ఈ ప్రపంచమంతను ఒకే సముద్రముగా చేసి వంటరిగనే యుండి ప్రాణికోటిని నీగర్భమున నుంచుకొని, సుందర రూపుడవై లక్ష్మీదేవితో విహరింతువు. నీవు వేయి తలలు గల పురుషుడవు. వేయి కన్నులు, వేయి పాదములు గలవాడవు.

నీముఖము నుండి బ్రాహ్మణులు, బాహువుల నుండి క్షత్రియులు, తొడల నుండి వైశ్యులు, పాదముల నుండి శూద్రులు జన్మించారని కీర్తింప బడుచున్నారు.

నీవు సకల లోకములకు ప్రభువువు. దేవతలకు యోగులకు ప్రభువువు. కనులకు కనిపించు సృష్టికి, కనులకు కనిపించని సృష్టికి నీవే కర్తవు.

వేంకటాచలపతి వగు నీకు నమస్కారము. బ్రహ్మను నాభి కమలమున గల్గియున్న నీకు నమస్కారము. లక్ష్మీపతివగు, పుణ్య మూర్తివగు నీకు నమస్కారము.

శాంత మూర్తి యగు కృష్ణునకు నమస్కారము. అద్భుత కార్యములు చేయు నీకు నమస్కారము. అప్రాకృతమైన, దివ్యమైన శరీరము గలవానికి శ్రీనివాసునకు నమస్కారము.

అనంతమైన రూపములు గలవానికి, శాశ్వతుడైన వానికి, పెక్కు తలలు గలవానికి పెక్కు బాహువులు గలవానికి, సిరిగలవానికి, అనంతునకు నమస్కారము.

శేషాచల నివాసుడు, పరబ్రహ్మ స్వరూపుడవగు నీకు నమస్కారము. దేవా! అనేక నమస్కారములు.

* * *

**తారక మంత్రము.**

నిర్మల జ్ఞాన స్వరూపుడగు శ్రీ వేంకటాధీశా! నమస్కారము. విభూతి చేత ప్రపంచము నంతయు ఆచ్ఛాదన మొనర్చి, ఆ ప్రపంచము నందంతట నివసించు వాడా! శాంత స్వరూపుడా! శ్రీనివాసా! మంగళమగు గాక! అను మంత్రమును ధ్యానించి, తర్వాత యథాశక్తి **"ఓం నమో వేంకటేశాయ"** అను అష్టాక్షరి మంత్రమును జపించుట శ్రేయోదాయకము. ఈ మంత్రజపమువలన ఇహ లోకమున భుక్తి, పరలోకమున ముక్తి లభించును.

* * *

## 37. భీమాఖ్య కులాల కృత శ్రీనివాస స్తుతిః

శ్లో॥ త్వద్ధామ వైకుంఠ పురం మహాత్మన్
త్వద్వల్లభా సాగర నందినీ చ ।
త్వన్నాభిజాతో హి పితామహోఽపి
కింత్వాం స్మరామీశ! కులాల జన్మా ॥ 1

తత్పాద సంభవా దేవీ సాక్షా ద్భాగీరథీ శుభా ।
తవ పుత్రీం వదతి తాం చతుర్వేద మయో విధిః ॥ 2

తవాసనం సదా దేవాః వదంతి ఫణినం విభో!
సహస్రవదనం శేషం సుపర్ణం వాహనం విదుః ॥ 3

నక్షత్రమాలా తవ దంత పంక్తిః
విద్యుత్ప్రకాశ స్తవ దేహ కాంతిః ।
మహీధరా మేరు హిమాద్రి ముఖ్యాః
త్వదస్థి భూతాః పురుషోత్తమాద్య
తవాక్షిణీ భానువిధూచ విష్ణో!
విరాట్పదం త్వాం శరణం ప్రపద్యే ॥ 4

– భవిష్యోత్తర పురాణం, 14-216-219 శ్లో॥

* * *

శ్లో॥ వేంకటేశ! రమాకాంత! వరాహ వదనాచ్యుత!
నారాయణ! రమాధీశ! కృపాం కురు కృపానిధే ॥

-భవిష్యోత్తర. 6-54 శ్లో॥

* * *

**సందర్భము :–** భీముడను పేరుగల కుమ్మరి శ్రీనివాసుని భక్తుడు. అతడు నిత్యము మట్టితో చేసిన తులసిపూవులతో స్వామిని పూజించేవాడు. వేంకటేశ్వరుని నిత్య నైవేద్యమునకై మట్టి పాత్రలను తయారు చేసి ఇచ్చేవాడు. భక్త వత్సలుడైన శ్రీనివాసుడు భీముని అనుగ్రహింప దలచి, అతని ఎదుట ప్రత్యక్ష మయ్యెను. అట్లు సాక్షాత్కరించిన శ్రీనివాసుని దర్శించి, భక్తితో, సంతోషముతో ఇట్లు స్తుతించెను.

ఓ స్వామీ! మహాత్మా! నీ నివాసము వైకుంఠ నగరము. సముద్రుని తనయ లక్ష్మీదేవి నీ భార్య. నీ నాభికమలము నుండి జన్మించినవాడు బ్రహ్మ. కుమ్మరి కులమున పుట్టిన నేనేమని కీర్తించగలను.

గంగానది నీ పాద పద్మముల నుండి పుట్టిన దగుటచే భాగీరథి నీపుత్రిక యని నాలుగు వేదముల నెరిగిన బ్రహ్మ తెలుపుచున్నాడు.

దేవతలు వేయి పడగలు గల ఆదిశేషుడు నీ శయ్య అని చెప్పచున్నారు. సుపర్ణుడైన గరుడుడు నీవాహనమని చెప్పుచున్నారు.

నక్షత్ర సమూహమే నీ పలువరుసలు. మెరపుల కాంతియే నీ శరీర కాంతి. మేరు పర్వతము, హిమాలయ పర్వతము మున్నగు పర్వతరాజములే జగత్స్వరూపుడవగు నీ అస్తికలు. చంద్ర, సూర్యులే నీ నేత్రములు. ఇట్టి విశ్వరూపుడవగు నిన్ను శరణు వేడుచున్నాను.

* * *

ఓ వేంకటాచలపతీ! శ్రియఃపతీ! వరాహ ముఖము గల విష్ణు దేవుడా! నారాయణా! లక్ష్మీనాథా! దయా సముద్రుడా! దయజూపుము.

* * *

# 38. దేవ శర్మ కృత వేంకటేశ స్తుతిః

శ్లో॥ భజే భజక సౌఖ్య కృన్నిజ కటాక్ష సంప్రేక్షణం
పరాత్పరతరం దరం దధత మబ్జ చక్రే గదాం ।
చతుర్భుజ మధోక్షజం కమలజేశ పూర్వార్చితం
వరోద్ధత ఖలాన్ బహూన్ ఝటితి సంహరంతం రిపూన్॥ 1

అజ్ఞాన సాగర సముత్తరణే ప్రశస్తం
సుజ్ఞాన సేతురచనే నిపుణం బుధేద్యం ।
లక్ష్మీపతిం సురవరార్చిత వేంకటేశం
దారిద్ర్య దుఃఖ దురితౌఘ నిశాచరఘ్నమ్ ॥ 2

లక్ష్మీనాథం కమలనయనం హార కేయూర భూషం
సర్వ వ్యాప్తం బహుగుణ భరం దోషదూరం దయాబ్ధిం ।
స్వానాం తాపత్రయ హరమజం నిర్విశేషం విశేషం
లోకాతీతం పురుషమతులం భావయామీష్టదేవమ్ ॥ 3

శ్రీమద్వేంకట నాథ పాద జనితా గంగా జగత్పావనీ
యస్యాపాంగ నిరీక్షణం విధి భవేంద్రార్కాది సర్వేష్టదం ।
యన్నామస్మరణం మహౌఘ హరణం స్వర్గ్యంచ మోక్ష ప్రదం
యత్పాదాంబుజ యుగ్మ సేవనరతో బ్రహ్మాదిభిః పూజ్యతే॥ 4

దృష్ట్వాద్యత్యంత దూరం నిగమనిచయ వేద్యాత్మ మాహాత్మ్య పూర్ణం
సర్వేషా మాది మిత్రం రవిశశినయనం పూర్ణ కారుణ్య దేహం ।
నిర్వాణం నిష్ప్రపంచం నిరవధిక సమామ్నాయ సంఘై రసంగైః
గీర్వాణాద్యై రజస్రం స్తుతినతి నియమైకాంత భక్తైశ్చ పూజ్యమ్ ॥ 5

– ఆదిత్య పురాణం, 3–42–46 శ్లో॥

**సందర్భము :–** దేవశర్మ వేంకటాద్రిపై వెలసి యున్న వేంకటేశుని దర్శించి, ఇట్లు స్తుతించినాడు:–

తనను సేవించు వారికి సుఖము నిచ్చువాడు, తన భక్తులను దయా దృష్టితో చూచి, రక్షించువాడు, ఉత్తమోత్తముడు, శంఖ, చక్ర, గదా, పద్మములను ధరించిన నాలుగు భుజములు గలవాడు. తరగని ఆనందాది గుణసంపద గలవాడు, బ్రహ్మ, ఈశ్వరులచే పూజింపబడువాడు. వర గర్వము చే విజృంభించిన దుష్ట రాక్షసులను శీఘ్రముగా సంహరించినవాడు అగు వేంకటేశుని సేవింతును.

భక్తులను అజ్ఞానమను సముద్రము నుండి ఉద్ధరించుటలో నేర్పరి, భక్తులకు సుజ్ఞానమను వంతెనను నిర్మించుటలో నేర్పరి, దేవతలచే పూజింప బడినవాడు, దారిద్ర్యము మున్నగు పాపములనెడు రాక్షసులను సంహరించువాడు, లక్ష్మీనాధుడు అగు వేంకటేశుని సేవించెదను.

పద్మనేత్రుడు, హారము, కేయూరము మొదలగు ఆభరణములను ధరించినవాడు, బ్రహ్మాండమంతటా వ్యాపించి యున్నవాడు, కల్యాణ గుణములు గలవాడు, దుఃఖాది దోషములు లేనివాడు, కరుణా సముద్రుడు, తన భక్తులకు సంభవించిన ఆధిదైవిక, ఆధి భౌతిక, ఆధ్యాత్మిక తాపములను పోగొట్టువాడు, పుట్టుక లేని వాడు, తనకంటె అధికులు లేనివాడు, లోకముల నతిక్రమించినవాడు, పురుషోత్తముడు, నాకు ఇష్ట దైవమగు, లక్ష్మీపతి యగు శ్రీనివాసుని సేవింతును.

ఓ వేంకటనాథా! నీ పాదముల నుండి ఉద్భవించిన గంగానది జగత్తును పావనము చేయుచున్నది. నీ కృపా కటాక్షములు బ్రహ్మ, రుద్ర, ఇంద్ర, సూర్యాది దేవతలకు కోరికలను ఇచ్చుచున్నవి. నీ నామస్మరణము మహాపాతకములను హరించి, స్వర్గ మోక్షములను కల్గించుచున్నది. నీ భక్తులను బ్రహ్మాదులు పూజింతురు.



వేంకటేశా! నీ రూపము కంటికి కనబడదు. మనసుకు అందదు. నీ స్వరూపము వేదాదులచే తెలిసికొనదగినది. నీవు అందరికి సహజ మిత్రుడవు. చంద్రసూర్యులు నేత్రములుగా గలవాడవు. దయా స్వరూపుడవు. మోక్షానంద మయుడవు. ప్రకృతి ధర్మములకు అతీతుడవు. అనంతములైన వేదముల సమూహముచే, దేవతలచే, స్తోత్రము చేయుట, నమస్కరించుట మొదలగు నియమములు గల్గిన భక్తులచే పూజింపబడువాడవు అగు వేంకటేశుని సేవింతును.

* * *

## ౩౮. దేవశర్మ కృత వేంకటేశ స్తుతిః

శ్లో॥ ఓం నమో వేంకటేశాయ పురుషాయ మహాత్మనే ।
మహానుభావాయ మహామాయినేఽమేయ కర్మణే ॥ 1

స్థలేషు దుర్గేషు జలేషు ఖేషు గర్భేష్వ రణ్యేషు చ కైత వేషు ।
నామ్నైవ భావ్యం ఖలు సర్వ లక్షణం మాయావినో విశ్వకుటుంబిన స్తే॥ 2

మహావిపత్సు త్వన్నామ స్మరణం తద్వినాశనం ।
బహు సంపత్సు తేనామ విస్మృతిః తద్వినాశికా ॥ 3

తస్మా త్త్వన్నామ సక్తోఽహం సర్వదా త్వదనుగ్రహాత్
త్వత్ప్రేరిత స్త్వదీయ త్వాత్ మత్పుణ్యం త్వద్దయాబలమ్ ॥ 4

నకదాచిద్భయం మేఽస్తి దివ్యనామ రతోయతః
తథాపి తే కృపాలేశ లేశ లేశోఽస్తు మయ్యహొ ॥ 5

శ్రీశ! చిత్రం చరిత్రం తే నజానే బహు దుష్కృతిః
సర్వజ్ఞం సర్వదా కింత్వాం వదామి కృపయాఽవ మామ్ ॥ 6

–ఆదిత్య పురాణం, 4–48–53 శ్లో॥

* * *

శ్లో॥ న తీర్థయాత్రా న చ దాన యజ్ఞా
వ్రతం తపో నార్చన మన్య దైవం
యత్ శ్రీనివాసస్యచ నామకీర్తనం
తదేవ సర్వార్థ సువృష్టి కారణమ్ ॥ 7

– ఆదిత్య పురాణం, 4–38 శ్లో॥

* * *

**సందర్భము :–** దేవశర్మ వేంకటాద్రిపై వెలసియున్న శ్రీవేంకటేశుని దర్శించి, ఇట్లు స్తుతించినాడు:–



ఓ వేంకటేశా! నీకు నమస్కారము. పురుషోత్తమా! మహాత్ముడా! గొప్ప ప్రభావము గలవాడా! అద్భుతమైన మాయా శక్తి గలవాడా! ఎవరికిని తెలిసికొన వీలుకాని చేష్టలు చేయువాడా! నీకు నమస్కారము.

స్థలములందు, దుర్గములందు, జలములందు, ఆకాశమందు, గర్భములందు, అరణ్యములందు, కపట విషయములందు సంభవించు ఆపదలలో నీ నామస్మరణము చే నీభక్తులందరు దుఃఖరహితులై నీచే సంరక్షింపబడుచున్నారు. మాయావి, విశ్వమే కుటుంబముగా గల నీకు నమస్కారము.

వేంకటేశా! గొప్ప ఆపదలు గల్గినపుడు నీ నామ స్మరణము ఆపదలన్నింటిని నశింపజేయును. సకల సంపదలు అనుభవించునపుడు నీ నామమును మరచిన, ఆ సంపదలన్నియు నశించును.

నీ అనుగ్రహము వలన ఎల్లప్పుడు నీ నామ సంకీర్తనమందు ఆసక్తి గలవాడవై యుందును గాక! నా పుణ్యము నీ దయపై ఆధారపడి యున్నది.

నీ నామ సంకీర్తనమందే లగ్న చిత్తుడనగుటచే నాకెట్టి భయము లేదు. అయినను నాపై నీకృపాకటాక్షము అణువులో అణుమాత్రమైన ఉండనిమ్ము. అదియే నాభాగ్యము.

లక్ష్మీనాథా! అనేక దుష్కర్మలను చేసిన నేను చిత్ర విచిత్రములైన నీచరిత్రము తెలిసికొనలేకున్నాను. సర్వజ్ఞుడవగు నిన్ను ఏమని వర్ణింపగలను. వేంకటేశా! దయతో నన్ను రక్షింపుము.

**హెచ్చరిక**

శ్రీనివాసుని నామ సంకీర్తనము వలన కలిగెడి పరిపూర్ణ సుఖలాభము తీర్థయాత్రలు, దానములు, యజ్ఞము, వ్రతము, తపస్సు, అన్య దేవతారాధనము మున్నగు ఏ ఇతర కార్యముల చేతను కలుగదు. ఎక్కడ శ్రీనివాసుని నామ సంకీర్తనము జరుగునో అక్కడ సకల పురుషార్థములు సిద్ధించును.

* * *

# 40. దేవ శర్మ కృత వేంకటేశ స్తుతిః

శ్లో॥ శ్రీవేంకటేశ మత్స్వామిన్ జ్ఞానానంద దయానిధే!
దుఃఖసాగర మగ్నం మాం స్వీయం నోద్ధరసే కుతః? 1

శ్రీనివాస! కృపాపూర్ణ! భక్త పోషణ దీక్షిత ।
సంసారారణ్య పతితం దయయా నేక్షసే కుతః? 2

భక్త బంధో! దయాసింధో! త్వత్పాదాబ్జే నమామ్యహం
సూక్తాసూక్తమిదం సర్వం అపరాధం క్షమస్వ మే ॥ 3

వరం వరం చ వరయే భక్తిం త్వత్పాదయోః స్మృతిం
సదా నానార్థ విజ్ఞానం దేహీ హాముత్ర సౌఖ్యదమ్ ॥ 4

శ్రీస్వామి తీర్థ దుగ్ధాబ్ధౌ శ్వేత ద్వీపే సుమండపే
శ్రీభూభ్యాం విహరన్ విష్ణో ముక్తిం భక్తాయ దేహి మే ॥ 5

శ్రీవేంకటేశస్య కథామృతం త్విదం
మాహాత్మ్యసారం సుతపస్వి మృగ్యమ్ ॥
సమస్త పాపౌఘ వినాశ కారణం
సమస్త పుణ్యేషు సమృద్ధి కారణం
శ్రీవేంకటేశస్య పదారవిందయోః
సద్భక్తి వృద్ధే రసమాన కారణమ్ ॥ 6

వక్తుః శ్రోతుః పాఠకస్య పారాయణపరస్య చ
పరాత్పరో వేంకటేశః ప్రసన్నో భవతి క్షణాత్ ॥ 7

– ఆదిత్య పురాణం, 5-50-54,5-63-65 శ్లో॥

– సంపూర్ణమ్ –

* * *



**సందర్భము :-** దేవశర్మ వేంకటాద్రిపై వెలసి యున్న శ్రీ వేంకటేశుని దర్శించి, ఇట్లు స్తుతించినాడు:-

ఓ వేంకటేశా! నా స్వామీ! జ్ఞాన, ఆనంద, దయలకు ఆశ్రయుడవు. దుఃఖ సముద్రములో మునిగియున్న నన్ను ఎందుకు ఉద్ధరించవు?

శ్రీనివాసా! దయానిధీ! భక్తులను పోషించుటలో దీక్ష గలవాడా! సంసార మనెడు అరణ్యమున పడియున్న నన్నెందులకు దయతో చూడకున్నావు?

భక్తులకు బంధువైనవాడా! కరుణా సముద్రుడా! నీ పాదపద్మములకు నమస్కరించుచున్నాను. నీతో చెప్పుకున్న, చెప్పుకోనలేని అపరాధములను అన్నింటిని క్షమింపుము.

భక్త వరదా! వేంకటేశా! నీ పాదములందు భక్తిని, స్మృతిని, ఇహపరలోక సౌఖ్యదాయకమగు పలువిధ వస్తు జ్ఞానమును అనుగ్రహించుము.

వేంకటాద్రిపై నున్న స్వామి పుష్కరిణి యను పాలసముద్రమున, శ్వేత ద్వీపము వంటి శోభన మండపమున శ్రీదేవీ,భూదేవీ సమేతుడవై విహరించు చున్నావు. ఓ విష్ణు దేవా! భక్తుడనగు నాకు ముక్తిని ప్రసాదించుము.

**ఫలశ్రుతి**

శ్రీవేంకటేశుని యొక్క ఈ కథామృతము, స్తోత్ర సమూహము పురాణములందలి భగవన్మాహాత్మ్యముల సారము. గొప్ప మాహాత్మ్యము గలవి. మహర్షులచే వెదుక తగినవి. ఈ స్తోత్రములు పాప సమూహమును నశింపజేయును. పుణ్యసమూహమును అభివృద్ధిచేయును. శ్రీవేంకటేశుని పాదపద్మముల యందు సుస్థిరమగు భక్తిని అభివృద్ధి జేయుటకు సాటిలేనివి.

ఈ వేంకటాచల మాహాత్మ్యమును చెప్పు వారికి, వినువారికి, చదివించు వారికి, పారాయణము చేయు వారికి పరమపురుషుడగు వేంకటేశుడు క్షణములో ప్రసన్నుడగును. అభీష్ట సిద్ధిని గలిగించును.

**– సంపూర్ణము –**

* * *